


అండగా ఉంటాం..

సివిల్స్ అభ్యర్థులకు అన్ని రకాల ప్రోత్సాహం : సీఎం రేవంత్ రెడ్డి

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులు పంపిణీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం నుంచి సివిల్స్‌కు సిద్ధపడుతున్న అభ్యర్థులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెయిన్స్‌కు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు రూ.ఒక లక్ష చొప్పున చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్‌కు ప్రస్తుతం బీహార్ నుంచి ఎక్కువ మంది ఎంపికవుతున్నారని చెప్పారు. మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారని చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకే వారికి రూ.ఒక లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామనీ, దీన్ని సాయంగా కాకుండా ప్రోత్సాహంగా భావించాలని కోరారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ ఎంపిక కావాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టంతో పాటు అంకితభావం ఉంటే విజయం వరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ఈ ఏడాది మార్చి 31లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లు ఉద్యోగాల భర్తీలేక నిరుద్యోగులు నష్టపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశానికే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచేలా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్టు ఆయన గుర్తుచేశారు. 14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించకుంటే, అన్ని అడ్డంకులను, కుట్రలను అధిగమించి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ సివిల్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులు తుది పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతను సివిల్స్ వైపు మళ్లించేందుకే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సింగరేణి పక్షాన ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నట్టు తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని భట్టి తెలిపారు. సింగరేణి ప్రాంతంలో గనులు తవ్వి వదిలివేసిన ప్రాంతాలు, ఖాళీగా ఉన్న స్థలాల్లో సోలార్, పంప్డ్ స్టోరేజ్ వంటి పద్ధతుల్లో గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్ వైపు మళ్లుతూ బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గుతున్న నేపథ్యంలో గనులు మూతపడే అవకాశముందని భట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగంలో దేశంలో విస్తరించే ఆలోచనలో ప్రభుత్వముందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్టు చెప్పారు. లిథియం, గ్రానైట్ తదితర గనుల తవ్వకాల వైపు సింగరేణిని తీర్చదిద్దబోతున్నట్టు వివరించారు. గత పాలకులు వారి వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకుంటే తాము సింగరేణిని ప్రసిద్ధ సంస్థగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

కార్మికుల పిల్లల విద్య కోసం రూ.200 కోట్లకు తగ్గకుండా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.ఒక కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. సింగరేణిని కార్మికులు తమ సంస్థ అనుకుంటే మంచి ఫలితాలు సాధిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ...13లో

పరభాషను నేర్చుకోండి

మన భాషను గౌరవించండి :

ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి

జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన

వివరాలు 5లో

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 06-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 07 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

ఆగని హైడ్రా కూల్చివేతలు



అయ్యప్ప సొసైటీలో ఐదు అంతస్తుల భవనం నేలమట్టం

షోకాజ్ నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

వివరాలు 13లో

ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా



అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్


నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి

వివరాలు 13లో

ఎందుకీ గోప్యత..?

క్లీన్ అండ్ గ్రీన్ సరే...ట్రాన్స్‌పరెన్సీ ఏది? జెన్‌కో ఎక్కడ?

- మంత్రివర్గంలో ఆమోదం పొందినట్టు ఒకరోజు ఆలస్యంగా మీడియాకు సమాచారం
- అనుకూల అంశాలు వెల్లడించిన సీఎంఓ
- జెన్‌కో భాగస్వామ్యంపై స్పష్టత కరువు
- రూ.1.98 లక్షల కోట్ల ప్రయివేటు పెట్టుబడుల వైపే సర్కారు మొగ్గు



శనివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025కి ఆమోదం గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. ఆదివారం ఈ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఒకరోజు ఆలస్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఆ ప్రకటనలో సర్కారుకు అనుకూలమైన అంశాలను మాత్రమే ప్రస్తావించారు. 70 పేజీల పాలసీ కాపీని మాత్రం బహిర్గతం చేయలేదు. ఈ పాలసీలో ఎక్కడా జెన్‌కో ద్వారా పునరుత్పాదక ఇంధనోత్పత్తి ప్రస్తావనే లేదు. పూర్తిగా ప్రయివేటు పెట్టుబడుల కోసమే ఈ పాలసీని తయారు చేసినట్టు సమాచారం. 'పునరుత్పాదక ఇంధనం' పేరుతో విద్యుత్‌రంగ ప్రయివేటీకరణలో మరో ఘట్టం ప్రారంభమైనట్టు తెలుస్తుంది.

ఎస్ఎస్ఆర్ శాస్త్రి

తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025ను ఈనెల 4వ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదం పొందినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం ఆదివారం కొన్ని పత్రికలకు తెలిపింది. ఈ పాలసీ ద్వారా 2030 నాటికి 20వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనోత్పత్తి కోసం రూ.1.98 లక్షల కోట్ల ప్రయివేటు పెట్టుబడులు పెట్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీ ఇదే పాలసీపై హెచ్ఐసీసీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క దేశవ్యాప్తంగా స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఏ మాటలైతే చెప్పారో, ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయ ం ఇచ్చిన సమాచారంలో కూడా అవే ఉన్నాయి. పాలసీని మంత్రివర్గం ఆమోదించాక, దానిలోని అంశాలను దాచి ఉంచాల్సిన అవసరం ఏముందనేదానిపై విద్యుత్‌రంగంలో చర్చ జరుగుతున్నది.

వ్యవసాయేతర భూములుగా...

తెలంగాణలో పునరుత్పాదక ఇంధనం కోసం ఇచ్చే భూముల్ని వ్యవసాయేతర భూములుగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర రైతాంగం అనేక సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ పాలసీ అమల్లోకి వస్తే 1.14 లక్షల కొత్త ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

డిమాండ్ ఇలా...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫార్మాసిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, పారిశ్రామిక కారిడార్ తదితర అభివృద్ధి పనులతో భవిష్యత్తులో విద్యుత్తు ...13లో

ప్రయివేటుకే అందలం

ఆ పాలసీలో ఎక్కడా జెన్‌కోకు ప్రాధాన్యత లేకపోవడం, పూర్తిగా ప్రయివేటుకే అవకాశాలు కల్పిస్తూ, భారీ ఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించడమే ఈ గోప్యతకు ప్రధాన కారణమని తెలిసింది. పునరుత్పాదక ఇంధనంలో జెన్‌కోలో ఇప్పటి వరకు కేవలం రెండు మెగావాట్లు మాత్రమే ఉండటం గమనార్హం. ఈనెల 3వ తేదీ జరిగిన విలేకరుల సమావేశంలో జెన్‌కో ప్రాధాన్యత గురించి విద్యుత్‌శాఖ మంత్రిని అడిగినప్పుడు ఆయన అస్పష్టంగా సమాధానాలు చెప్పారు. రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రయివేటు వ్యక్తులు, సంస్థలతో జాయింట్ వెంచర్లకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలు ఏంటో తెలీదు.

పోరాటాలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు



మహాసభలను పురస్కరించుకొని పటాన్‌చెరులో 2కే రన్

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మిక, కర్షక, ప్రజాసమస్యలు.. ఉద్యమాలు, పోరాటాలతోనే పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన 2కే రన్‌లో మహాసభల వర్కింగ్ ప్రెసిడెంట్ జె. మల్లికార్జున్‌తో కలిసి చుక్క రాములు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రన్ ప్రారంభించారు. రామచంద్రపురంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ఈ రన్ కొనసాగింది. అనంతరం ...3లో



రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే..

ఏడాదిలో రూ.1.30 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్

గ్రామాల్లో కాంగ్రెస్ నేతల్ని నిలదీయండి

నేడు మండల, జిల్లా స్థాయిల్లో ఆందోళనలు :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి, ఇప్పుడు సవాలక్ష షరతులతో దాన్ని రూ.12వేలకే పరిమితం చేశారని విమర్శించారు. దీనికి నిరసనగా సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల చరిత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించారనీ, రైతు భరోసా అబద్ధాలపై ఆపార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీపై కూడా ఇలాగే అబద్ధాలు చెప్పారనీ, జనవరి 26 నుంచి రైతుభరోసా అబద్ధానికి చట్టబద్ధత కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని క్షమించదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన మాట తప్పడమేనా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను ...13లో

నేడు కేటీఆర్ విచారణ

ఏసీబీ అస్త్రాలు సిద్ధం 13లో

మోడీ కాళ్లు కడిగినా..వీడని కులవివక్ష

మారని పారిశుధ్య కార్మికుల బతుకులు

అది 2019వ సంవత్సరం ఫిబ్రవరి నెల. అంటే సుమారు ఐదు సంవత్సరాల నాటి మాట. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఆ దృశ్యాన్ని చూసి అందరూ తన్మయత్వంతో పులకించిపోయారు. ఇప్పుడు మరోసారి కుంభమేళా వస్తోంది. సాధువులు, సంతులు, ఆధ్యాత్మిక గురువులు, భక్తజనులు లక్షలాదిగా తరలి వచ్చే సమయం ఆసన్నమవుతోంది. ఈ ఐదు సంవత్సరాల కాలం ఎందరి జీవితాల్లోనో మార్పులు చూసింది. సంపన్నులు మరింత సంపన్నులయ్యారు. నాటి కుంభమేళాలో నరేంద్ర మోడీ చేత కాళ్లు కడిగించుకొని పట్టరాని ఆనందంతో ఉబ్బితబ్బిబైన పారిశుధ్య కార్మికుల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. అదే కుల వివక్ష...చాలీచాలని జీతాలు... తుమ్మితే ఊడే ఉద్యోగాలు. వేతనాలు పెంచాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని అరచి గీపెడుతున్నా వారి మొర ఆలకించే నాథుడే కరువయ్యాడు.

ప్రయాగ్‌రాజ్ : 2019 కుంభమేళాలో మోడీ ఐదుగురు పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఇప్పుడు వారిలో ముగ్గురు మళ్లీ కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. ఆ నాటి నుండి తమ జీవితాల్లో వచ్చిన గొప్ప మార్పులేవీ లేవని కర్వాకు చెందిన జ్యోతి మెహతార్ వాపోయారు. 'దేశంలో అత్యంత శక్తివంతుడైన నాయకుడు మా కాళ్లు కడిగారు. అయినా మా పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతి అభిప్రాయంతో మరో ముగ్గురు కార్మికులు కూడా ఏకీభవించారు. కుంభమేళా సమయంలో ఒకే గదిలో తలదాచుకున్న వీరందరి పాదాలనూ నాడు మోడీ కడిగారు. వీరంతా దళితులే. అప్పటికి సార్వత్రిక ఎన్నికలకు మూడు నెలల మాత్రమే సమయం ఉండడంతో కాళ్లు కడిగే కార్యక్రమానికి బాగానే రాజకీయ ప్రచారం లభించింది. మోడీతో కాళ్లు కడిగించుకున్న కార్మికుల్లో ఉత్తరప్రదేశ్‌లోని బందాకు చెందిన ప్యారేలాల్, నరేష్ కుమార్, చౌబీ, సంభాల్‌కు చెందిన హోరీ లాల్, ఛత్తీస్‌గఢ్‌లోని కర్వాకు చెందిన జ్యోతి మెహతార్ ఉన్నారు.

ఇప్పటికీ అంటరానివారమే

వీరిలో ముగ్గురు ఇప్పుడు కూడా కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. హోరీ లాల్ తిరిగి తన స్వగ్రామానికి వెళ్లిపోగా చౌబీ చనిపోయారు.

పెరగని వేతనాలు..పర్మినెంట్ కాని ఉద్యోగాలు

కనీస సౌకర్యాలకూ కటకటే



ఆమె ఉద్యోగం భర్తకు లభించింది. కుంభమేళా ఫిబ్రవరిలో ముగుస్తుందని, ఆ తర్వాత తమ భవిష్యత్తు ఏమిటని కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న ప్యారేలాల్, నరేష్ కుమార్, జ్యోతి మెహతార్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము నివసిస్తున్న శిబిరాల్లో ఎలాంటి మార్పులు లేవని 56 ఏండ్ల ప్యారేలాల్ చెప్పారు. కరెంట్, తాగునీటి సౌకర్యాలు సరిగా లేవని, భారీ వర్షం పడితే ఇక్కడ నివసించడం కూడా కష్టమేనని, తమను నేటికీ అంటరానివారిగానే చూస్తున్నారని వాపోయారు. భారీ హోర్డింగులు సంపన్నుల కోసమే కానీ తమకు కాదని పెదవి విరిచారు. తాను వాల్మీకి తెగకు చెందిన వాడినని, తన కంటే ఎక్కువ కులానికి చెందిన వారు తనతో కలిసి భోజనం కూడా చేయరని నరేష్ కుమార్ తెలిపారు. తమను అఖారాల లోపలికి వెళ్లనివ్వడం లేదని, కుంభ్‌కు సంబంధించిన ఏ మత కార్యక్రమానికీ తమకు ప్రవేశం లేదని చెప్పారు.

నెరవేరని సొంతింటి కల

మంచి జీవన స్థితిగతుల కోసం 2019లో ప్రయాగ్‌రాజ్ వచ్చామని, పీఎంఏవై కింద ఇంటి కోసం దరఖాస్తు చేశామని, అయితే ఇప్పటి వరకూ అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని జ్యోతి తెలిపారు. ప్రస్తుతం ఓ మురికివాడలో నివసిస్తున్నామని, పారిశుధ్య కార్మికులం కావడంతో వేరే చోట ఇల్లు దొరకదని చెప్పారు.

ప్యారేలాల్ కూడా పీఎం ఆవాస్ యోజన కింద ఇంటి కోసం దరఖాస్తు చేశారు. అయితే ఇప్పటికీ దానికి అతీగతీలేదు. 1990వ దశకం చివరి నుండీ కుంభమేళాలో పనిచేస్తున్నానని అంటూ కనీసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అయినా వేతనం పెంచాలని అధికారులకు మొర పెట్టుకున్నారు. ఆయనకు ఎనిమిది మంది పిల్లలు. ఐదుగురు కుమార్తెలకు వివాహం అయింది. ముగ్గురు కొడుకులు దినసరి వేతన కార్మికులుగా ...13లో



11 నుంచి స్కూళ్లు, కాలేజీలకు

సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. అయితే ఈనెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెవలుంటాయి. ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి.

నవోదయలో కీచకులు

విద్యార్థినులపై లైంగిక వేధింపులు

నలుగురు ఉపాధ్యాయులపై పోక్సో కింద కేసు, రిమాండ్

సెటిల్‌మెంట్ కోసం చక్రం తిప్పిన వైస్ ప్రిన్సిపల్.. కేసు నమోదులో ఆలస్యం

13లో



జనం గొంతుకగా నిలవండి

- మీకు అండగా మేముంటాం :డిజిటల్ మీడియా జర్నలిస్టులతో నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాన్య ప్రజల గొంతుకగా డిజిటల్ మీడియా నిలవాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం - ప్రజాస్వామ్యం - డిజిటల్ మీడియా పాత్ర, హక్కుల సాధనకై ఏం చేద్దాం? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర సమాచార కమిషన్ మాజీ చైర్మెన్ మాడభూషి శ్రీధర్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌లతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు హన్మేష్, ఐఫ్టియూ నాయకురాలు సునీత తదితరులు పాల్గొని మాట్లాడారు. నోరు లేని అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తెస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

పాశం యాదగిరి మాట్లాడుతూ లగచర్లలో రైతుల ఆందోళన, నిర్మల్ ఇథనాల్ ఫ్యాక్టరీపై ప్రజల వ్యతిరేకత తదితర ఘటనలను డిజిటల్ మీడియానే మొదట వెలుగులోకి తెచ్చిందని కొనియాడారు. దేశం నాశనమైపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక డైరెక్షన్, శిక్షణతో డిజిటల్ మీడియా ప్రభావవంతమైన వార్తలతో, పామరుల భాషతో సామాన్యుల చుట్టూ తిరగాలని ఆకాంక్షించారు. అందరం కలిసి సహకార ఉద్యమంలా ముందుకెళ్దామని సూచించారు.

మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ డిజిటల్ మీడియా ప్రాధాన్యత కలిగిన మీడియా అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధాన మీడియా సహకరించకున్నా డిజిటల్ మీడియానే జనం గొంతుకు వేదికగా మొదట నిలిచిందని ఉదహరించారు. సోషల్ మీడియా అంటే సివిల్ మీడియా (పౌరశక్తి) అని అభివర్ణించారు. డిజిటల్ మీడియా కట్టడికి ప్రభుత్వాలు చట్టాలను దుర్వినియోగం చేయకుండా అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని సూచించారు.

గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ మీడియాలో పెట్టుబడి పెట్టిన ఒక సామాజిక వర్గం దాని ప్రయోజనాలను పొందిందని తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కావడానికి సోషల్ మీడియా సహకారమే కారణమని చెప్పారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలతో కలిసి పని చేయాలని సూచించారు. ధరణి పేరుతో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందనీ, జీహెచ్ఎంసీ పరిధిలో 25 వేల ఎకరాల దళితులు, పేదల భూములను తీసుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ హవాలా పేరుతో రూ.లక్షల కోట్ల అవినీతి జరుగుతుందన్నారు. ఇలాంటి వాటిని వెలుగులోకి తేవాలని సూచించారు. అదే సమయంలో పాలకవర్గాల నుంచి వచ్చే వ్యతిరేకత, ఒత్తిడిని తట్టుకునేలా డిజిటల్ మీడియాకు చట్టపరంగా అండగా నిలిచే సైన్యం అవసరమని తెలిపారు.

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (డీఎంజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో 30 మంది డిజిటల్ జర్నలిస్టులు హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలనీ, ఈ మీడియా నుంచి రిపోర్టింగ్ చేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ డిజిటల్ మీడియాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేని రైతు భరోసా ఇస్తామనడం హర్షణీయం

- సర్కారుకు ధన్యవాదాలు : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలు ఇస్తామంటూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషకరమనీ, హర్షణీయమనీ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకునేందుకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ. 12 వేలకు పెంచడం పట్ల సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రులకు ఒక ప్రకటనలో ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక నిర్బంధం, తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ సర్కారు నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి, ఆర్థిక విధ్వంసం చేసిందని గుర్తు చేశారు. అనాలోచిత నిర్ణయాలు, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, అడ్డగోలు వ్యవహారాలు, కమీషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడంతో రాష్ట్రం ఆర్థికంగా దివాళాతీసిందని విమర్శించారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తమకు అప్పగించిందని తెలిపారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడా వెనుకాడబోమని పేర్కొన్నారు. రూ.22వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలుకు క్వింటాలుకు రూ. 500ల బోనస్ ఇచ్చామని పేర్కొన్నారు. గతేడాది రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఈ ఏడాది జనవరి 26 నుంచి రూ.12 వేలు ఎకరాకు భరోసా పెంచి ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తున్నామని వివరించారు. ఇలాంటి గొప్ప పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి చేస్తున్నా బీజేపీ, బీఆర్ఎస్ భరించలేకపోతున్నాయని విమర్శించారు. రైతు భరోసా కార్యక్రమాలపై ఈనెల 26 నుంచి ప్రజలు, రైతులు, పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

గాంధీ భవన్ లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేస్తుండటం పట్ల టీపీసీసీ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న హామీని నెరవేర్చుతుందని హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి హర్షం ప్రకటించారు. కార్యకర్తలు, నాయకులు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేశారు.

ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్‌కు గురువు కేసీఆరే
- ఫాంహౌస్‌లో పడుకునే కేసీఆర్‌కు ప్రతిపక్ష పదవెందుకు? : కేంద్ర మంత్రి బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇంకెన్నాళ్లు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్‌కు గురువు కేసీఆరే అని విమర్శించారు. కేసీఆర్ మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసినవ్ కదా ఆయన చనిపోతే కూడా వెళ్లకపోతివి..అసెంబ్లీలో సంతాప తీర్మానం పెడుతున్నం..రమ్మని పిలిచినా వెళ్లకపోతివి..ప్రజా సమస్యలపై ఒక్కసారైనా మాట్లాడకపోతివి..నీకు ప్రతిపక్ష నేత పదవి ఎందుకు అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. చేతనైతే ఆ పదవిని హరీశ్‌రావు, గంగుల, తలసాని, జగదీష్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఒక్కో రైతుకు ఏడాది బకాయితో కలిసి ఎకరాకు రూ.18 వేల బకాయి చెల్లిస్తారా?లేదా? 70 లక్షల మంది రైతులకు రూ.12, 600 కోట్లు జనవరి 26న చెల్లిస్తరా? లేదా? అని నిలదీశారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పోరాడాలి

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో ఏపీ పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్ లక్ష్మణరావు పిలుపు





కాకినాడ : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయాలనీ, ప్రభుత్వ విద్యా రంగంలో సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ ఏర్పడి 50 ఏండ్లు పూర్తయిన నేపథ్యంలో స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభ కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు జరగనున్న ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుంచి 20 వేల మంది తరలివచ్చారు. తొలుత యూటీఎఫ్ సీనియర్ నాయకులు కె.సత్తిరాజు జాతీయ పతాకాన్ని, ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు ఆవిష్కరించారు. అనంతరం యూటీఎఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి యూటీఎఫ్ చేసిన పోరాటాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యారంగంలో సగం కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగంలో సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు ఈ మహాసభలో దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. దేశంలోని వేయి యూనివర్సిటీల్లో 500 యూనివర్సిటీలు ప్రయివేటు పరమయ్యాయని తెలిపారు. ప్రయివేటీకరణ, ఆర్థిక సంస్కరణలను కొనసాగించడానికి జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీలు, యూటీఎఫ్ దీన్ని వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో పాఠశాల విద్య వ్యవస్థ నాశమైందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యారంగంలో సమగ్ర మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన సాగట్లేదని విమర్శించారు. ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాడుతోందన్నారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీ గోపీమూర్తి మాట్లాడుతూ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. పోరాటాల ద్వారా ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించుకోగలిగామని వివరించారు. ఆహ్వాన సంఘం చైర్మెన్, ఎన్టీఆర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఐవి.రావు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి తరగతి గదిలోనే మేధో మదనం జరగాలన్నారు.

ఆ గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి యూటీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఏపీ మాజీ ఎంఎల్‌సీ వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తోన్న, విద్యా రంగాన్ని కాపాడుతున్న ప్రజాస్వామ్యయుత సంఘం యూటీఎఫ్ అని కొనియాడారు. బదిలీల్లో కౌన్సిలింగ్ యూటీఎఫ్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. రాజోలు ఎంఎల్ఏ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే చాలా బలమైన సంఘంగా యూటీఎఫ్ ఉందన్నారు. సర్ణోత్సవాలను జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సిఎన్.భారతి మాట్లాడుతూ ఎన్ఈపీకి, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావా రవి,ఎ వెంకట్ ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు, ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు పుస్తకాల ఆవిష్కరణ

ఎంఎల్‌సీ కెఎస్.లక్ష్మణరావు రాసిన 'భారత రాజ్యాంగం సంక్షిప్తంగా' పుస్తకాన్ని ఏపీటీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిఎన్.భారతి, రాజ్యాంగ పీఠికను ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు, రాజ్యాంగం ముఖ్యాంశాల పుస్తకాన్ని తెలంగాణ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, 'ఫొటోల్లో అంబేద్కర్ జీవితం' పుస్తకాన్ని మాజీ ఎంఎల్‌సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. యూటీఎఫ్ కార్యకర్తలు విప్లవ గీతాలను ఆలపించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఎల్‌సీ ఐవి పాడిన విప్లవ గీతాలు ఉత్తేజ పరిచాయి.

ప్రజల కోసం పని చేస్తాం



- అదే మాకు తెలిసిన రాజకీయం : ప్రధాని మోడీకి కేజ్రీవాల్ కౌంటర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజల కోసం పని చేయడమే తమకు తెలిసిన రాజకీయమని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ ప్రారంభం సందర్భంగా ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో తీవ్రమైన చలిలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయం వేడెక్కింది. అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్నది. ఆప్ సర్కార్‌పై

కేజ్రీవాల్ నివాసంపై ప్రధాని విమర్శలు

కేజ్రీవాల్ మాత్రం శీష్‌మహల్‌ను నిర్మించుకున్నారనీ, అయితే ఢిల్లీ ప్రజలకు ఇండ్లు నిర్మించేందుకే తమ తొలి ప్రాధాన్యమని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల సంక్షేమం కంటే ఆయనకు విలాసాలే కావాల్సి వచ్చిందంటూ విమర్శలు గుప్పించారు. యూపీలోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలో మీటర్ల అదనపు సెక్షన్‌ను ఆదివారం ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. "ఆప్ ప్రభుత్వం పదేండ్లను వథా చేసింది. భారత ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం. దేశం బీజేపీపై నమ్మకాన్ని చూపుతున్నది. ఈశాన్యంలో, ఒడిశాలో కమలం వికసించింది. హర్యానాలో మూడోసారి బీజేపీ గెలుపొందింది. మహారాష్ట్రలో ఘనవిజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో కూడా కమలం వికసిస్తుంది. అందుకే ఢిల్లీ ఉజ్వల భవిష్యత్తు చేసే బీజేపీకి అవకాశం ఇవ్వాలి" అని కోరారు.

ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. అదే సమయంలో ఆప్ కూడా మోడీ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మోడీకి ఎప్పుడూ ఆప్ సర్కార్‌ను తిట్టడమే పని అని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని తిడుతున్నారంటే, ఢిల్లీ ప్రజలను తిట్టడమేనని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలనీ, తామెప్పుడూ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను వ్యతిరేకించలేదని తెలిపారు. ఢిల్లీ ప్రజల కోసం ఏ మంచి పనినైనా స్వాగతిస్తామనీ, ప్రధాని ప్రారంభించిన ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ ప్రాజెక్టులో తమ సహకారం కూడా ఉందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు తమ ప్రభుత్వం సహకారంతోనే ఆ ప్రాజెక్టును ప్రారంభించగలిగారని ఆయన స్పష్టం చేశారు. తాము ప్రజలకు కోసం పని చేస్తున్నామనేది ఆ ప్రాజెక్టే ఉదాహరణ అని అన్నారు. కానీ మీరు మా నాయకులను వేధింపులకు గురి చేస్తున్నా మీరు చేపట్టే ఏ ప్రాజెక్టుకూ అడ్డు చెప్పలేదని తెలిపారు. తాము సహకారం అందించకపోతే ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను ప్రారంభించేవారా? అని ప్రశ్నించారు. అది తమకు ఢిల్లీ ప్రజల పట్ల ఉన్న నిబద్ధత అని స్పష్టం చేశారు. తాము దేన్నీ సమస్యగా మార్చలేదనీ, ప్రజల కోసం పని చేయడమే తమకు తెలిసిన రాజకీయమని కేజ్రీవాల్ అన్నారు. కానీ మీరు మాత్రం మా ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మోడీని విమర్శించారు. ప్రధాని చేసిన 38 నిమిషాల ప్రసంగంలో 29 నిమిషాలు ఢిల్లీ ప్రజలు ఎన్నుకున్న మా ప్రభుత్వాన్ని తిట్టారని అన్నారు. మోడీ వ్యాఖ్యలను చూసి తాను చింతిస్తున్నాననీ, ఈరోజు ప్రారంభించిన ప్రాజెక్టు 2020లో ఇచ్చిన హామీ అని, ఇచ్చిన హామీ మేరకు అమలు చేశారని గుర్తు చేశారు.

గడ్డ కట్టించే చలి-మంచును లెక్క చేయక....

- దక్షిణ కొరియా అధ్యక్షుడిని పదవీచ్యుతుడిని చేయాలని డిమాండ్



సియోల్ : దేశంలో మార్షల్ లా విధించడంపై అభిశంసనకు గురైన దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పదవీచ్యుతుడిని చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది ఆందోళనకారులు యోల్ నివాసానికి సమీపంలో ప్రదర్శన నిర్వహించారు. గట్ట కట్టించే చలిగాలులు, మంచును కూడా లెక్కచేయకుండా వారు రాత్రంతా ర్యాలీలో పాల్గొన్నారు. యూన్‌ను నిర్బంధంలోకి తీసుకునే వారంటును అమలు చేసేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులుల, పోలీసులు ప్రయత్నించారు కాన అధ్యక్ష భవన భద్రతా సిబ్బంది తీవ్రంగా అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఐదు గంటలకు పైగా ఈ ఉద్రిక్త పరిస్థితులు సాగాయి. వారం రోజుల పాటు అమల్లో వుంటే వారంటు ఉత్వర్వులు సోమవారం వరకే చెల్లుబాటు అవుతాయి.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

- భార్యాభర్తలు, కుమార్తె మృతి
- కుమారుడికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మేడ్చల్

చిన్ననాటి స్నేహితుడి ఇంటికి వెళ్తుండగా లారీ ఢీకొని భార్య, భర్త, కుమార్తె మృతిచెందారు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లాకు చెందిన భార్యాభర్తలు సాగి బుల్లబ్బాయి, లావణ్య, వారి కుమార్తె హర్షితా దేవి, కుమారుడు సిద్దేశ్వర్ నగరంలోని ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బుల్లబ్బాయి ఉదయం తన ద్విచక్ర వాహనంపై టిఫిన్స్ అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతని చిన్ననాటి స్నేహితుడైన ఓ వ్యక్తి మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఇటీవల స్నేహితుడి భార్య చెయ్యి విరగడంతో వారిని పరామర్శించేందుకు ఉప్పల్ నుంచి ఎల్లంపేటకు ద్విచక్ర వాహనంపై భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో బయలుదేరారు. మేడ్చల్ చెక్‌పోస్ట్ పారిశ్రామికవాడ వద్దకు రాగానే సాయంత్రం 4గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ బలంగా ఢీకొట్టి వారిపై నుంచి వెళ్లింది. దాంతో బుల్లబ్బాయి(37), లావణ్య(32), హర్షిత దేవి(8) ఘటన స్థలంలోనే మృతిచెందారు. కుమారుడు సాగి సిద్దేశ్వర్(6)కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, సీఐ అద్దాని సత్యనారాయణ అంబులెన్స్‌లో మేడ్చల్ పట్టణంలోని సంప్రద ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలునికి చికిత్స కొనసాగుతోంది. మృతదేహాలను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ORIX

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి బహిరంగ వేలం నిర్వహించే ప్రకటన ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)లకు మరియు హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టుపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా తమ స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల వద్ద నుంచి బకాయిని తిరిగి రాబట్టుకునే క్రమంలో ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారు "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే " ప్రాతిపదికన **27-01-2025 తేదీన** వేలం నిర్వహించి విక్రయించనున్నారు. రిజర్వ్ ధర మరియు ధరావత్తు (ఇఎండి) దిగువ చూపబడినవి.

రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీత(లు) పేరు / బకాయి ఉన్న మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు:	రిజర్వ్ ధర (రూ.ల్లో) / ఇఎండి / బిడ్ పెంపు మొత్తం
• ఆరీఫ్ మొహియుద్దీన్ • రుక్సానా బేగం • అస్గారి మొహియుద్దీన్ • మెసర్స్ ఆర్బిట్ టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండిక్రాఫ్ట్స్	**ఆస్తి నెం.1:** ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, విస్తీర్ణం 1234చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 66.8చ.గ. స్పేస్ నెం.7, "జమునా ప్లాజా" భవనం, మున్సిపల్ ప్రెమిసెస్ నెం.3-6-431, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 మరియు హద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.104, **పడమర:** ఫ్లాట్ నెం.102, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** దారి.	రూ.94,00,000/- (రూపాయలు తొంభై నాలుగు లక్షలు మాత్రమే)
రూ.90,34,086.98/-/- తేది:16-12-2024 నాటికి		ధరావత్తు డిపాజిట్ 10శాతం రూ.9,40,000/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 22-06-2023	**ఆస్తి నెం.2:** ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.204, రెండో అంతస్తు, విస్తీర్ణం 684చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 33.4చ.గ. స్పేస్ నెం.9, "జమునా ప్లాజా" భవనం, మున్సిపల్ ప్రెమిసెస్ నెం.3-6-431, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 మరియు హద్దులు: **తూర్పు:** దారి, **పడమర:** ఫ్లాట్ నెం.203, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** దారి.	బిడ్ పెంపు మొత్తం రూ.50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)

విక్రయానికి సంబంధించిన షరతులు, నిబంధనల కోసం దయచేసి ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ వద్ద ఉన్న లింక్‌ను సందర్శించగలరు. వెబ్‌సైట్: https://www.orixindia.com/leasing.php

తేది:04-01-2025

సం/- అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : డోర్ నెం.54-15/4బి/1, 5వ అంతస్తు, అరెట గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడినది. అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది ఎక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 23-01-2025న విక్రయించబడుతుంది. రిజర్వ్ ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏదేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏదేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 23-01-2025న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4బి/1, 5వ అంతస్తు, అరెట గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 22-01-2025న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/ స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	30.12.2024 నాటికి బాకీపడిన మొత్తం
2.	TCHHF085 0000100137 961	శ్రీ దేశెట్టి ఎల్లయ్య, శ్రీమతి దేశెట్టి కనక లక్ష్మి	రూ.11,83,484/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఎనభై నాలుగు మాత్రమే) 20-10-2023	రూ.26,70,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై వేలు మాత్రమే)	రూ. 2,67,000/- (రూపాయలు రెండు లక్షల అరవై ఏడు వేలు మాత్రమే)	భౌతికంగా	రూ.15,62,806/- (రూపాయలు పదిహేను లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఆరు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.1884/2011 ఆధారంగా దేశెట్టి ఎల్లయ్య వారిపేరున గాంధీనగర్ (మారుతీ నగర్)" ఓల్డ్‌జీపీ ప్రశాంత్ నగర్, జిల్లా: సిద్దిపేట మునిసిపల్ కౌన్సిల్ పరిధిలో సిద్దిపేట, సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిద్దిపేట (అర్బన్) పరిధిలోని (ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 550.00 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 400.00చ.అ.ల)తో 78 చ.గ.లు లేదా 65.21 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు స్థలంలోని ఇ.నెం.14-185 కలిగిన మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** లేన్ 6 అడుగులు, **పడమర:** 18'-0" వెడల్పాటి రోడ్డు, **ఉత్తరం:** సాయన్నగారి పర్వరాముల ఇల్లు, **దక్షిణం:** 30'-0" వెడల్పాటి రోడ్డు.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారిబిడ్(లు) దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నవి. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏదేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక: ఆస్తుల ఇ-వేలం అనునది 23-01-2025న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య 5 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో పోర్టల్: http://bankauctions.in/ ద్వారా చేపట్టబడును.

నియమ& నిబంధనలు: 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు నాంది, కాని ఈ ప్రకటనలో ఏదేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. [illegible] ... Manish.Bansal@tatacapital.com ... info@bankauctions.in ... https://surl.li/lcgbrb ... www.tatacapital.com/property-disposal.html ...

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
తేది : 06-01-2025

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్

సంక్షోభంలో పెట్టుబడిదారీవిధానం

సోషలిజం అజేయం

రాష్ట్రాల హక్కులను హరించేందుకే జమిలి ఎన్నికలు



- మతతత్వ వ్యతిరేక పోరాటాలను చేపడతాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో నవతెలంగాణ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి తమ్మినేని సహా ఇతర నాయకులు, సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. నవతెలంగాణ జనరల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ సోవియట్ యూనియన్ దెబ్బతిన్న తర్వాత సోషలిజానికి భవిష్యత్తు ఉందా?అనే చర్చ జరిగిందన్నారు. కానీ సోషలిజం అజేయమని ఉద్ఘాటించారు. పెట్టుబడిదారీ దేశాలు, అమెరికా సామ్రాజ్యవాదం సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నాయని వివరించారు. చైనా ఉత్పత్తి లేకుండా అమెరికా సహా ప్రపంచదేశాలు ముందుకు సాగలేని పరిస్థితి ఉందన్నారు. సోషలిస్టు పంథాను అనుసరించడం వల్లే చైనాకు ఇది సాధ్యమైందని చెప్పారు.

సీట్లు తగ్గినా విధానాల అమల్లో బీజేపీ దూకుడు

పార్లమెంటు ఎన్నికల్లో 302 నుంచి 240 సీట్లకు బీజేపీ పడిపోయిందని తమ్మినేని వివరించారు. చంద్రబాబు, నితీశ్ మద్దతు లేకుంటే బీజేపీ అధికారం నుంచి దూరమయ్యేదని అన్నారు. సీట్లు తగ్గినా మతోన్మాదం, నియంతృత్వ, ఆర్థిక విధానాలను అంతే దూకుడుగా అమలు చేస్తున్నదని విమర్శించారు. జమిలి ఎన్నికల బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి వెళ్లిందన్నారు. దాని అమలు కోసం బీజేపీ శతవిధాలుగా ప్రయత్నం చేస్తుందని చెప్పారు. జమిలి ఎన్నికలు వస్తే దేశం తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.

ఖర్చు తగ్గుతుందనీ, ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు ఆగిపోతాయనీ, సమయం మిగులుతుందనేది సాకు మాత్రమేనని అన్నారు. జమిలి ఎన్నికలు వస్తే ఏక పార్టీ, ఏక వ్యక్తి నియంతృత్వం పెరుగుతుందన్నారు. దేశంలో ఫెడరల్ వ్యవస్థ దెబ్బతింటుందని విమర్శించారు. ఎన్నికలు జరిగేప్పుడు అభివృద్ధి పనులు ఆగకుండా నిబంధనలను మారిస్తే సరిపోతుందని చెప్పారు. రాష్ట్రాల అధికారాలను హరించడం కోసమే జమిలి ఎన్నికలను జరపాలని బీజేపీ చూస్తున్నదని విమర్శించారు. గవర్నర్ల ద్వారా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చాలని చూస్తున్నదని అన్నారు. బీజేపీ దాని అనుకూల ప్రభుత్వాలకు ఎక్కువ నిధులు, బీజేపీయేతర ప్రభుత్వాలకు తక్కువ నిధులను ఇస్తున్నదని చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు.

లౌకికవాదాన్ని దెబ్బకొడుతున్నదని విమర్శించారు. మతతత్వాన్ని పెంచిపోషిస్తున్నదని చెప్పారు. బీజేపీ పాలన ఇలాగే కొనసాగితే దేశం విచ్ఛిన్నం అవుతుందన్నారు. మతతత్వ వ్యతిరేక పోరాటం చేయాలనీ, అందుకోసం ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఆర్థిక విధానాల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని చెప్పారు. మతోన్మాదం విషయంలోనే ఆ రెండు పార్టీలకూ తేడా ఉందన్నారు. అందుకే సీపీఐ(ఎం) పోటీ చేయని చోట కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప కాంగ్రెస్ ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదని తమ్మినేని విమర్శించారు. రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినా పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రైతుభరోసా, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు, నిరుద్యోగ భృతి వంటివి అమలు కాలేదని వివరించారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలివ్వలేదని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ డిక్లరేషన్లు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదన్నారు. నాలాలు, చెరువులు, కుంటలను పరిరక్షించడం మంచిదేనని చెప్పారు. కానీ డబ్బులు పెట్టి కొనుక్కున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చివేయడం సరైంది కాదన్నారు. దీంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందన్న అభిప్రాయం వస్తోందని చెప్పారు. ఫార్మాసంస్థల విషాన్ని మూసీలోకి వదలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం వద్ద ఫార్మాసిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమిని తిరిగి రైతులకు ఇస్తామంటూ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారనని గుర్తు చేశారు. ఫార్మాసిటీని రద్దు చేశారు కానీ ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వలేదన్నారు. ఫోర్త్ సిటీ కోసం 30 వేల ఎకరాలను సేకరించారనీ, ఇది పెద్ద కుంభకోణమని విమర్శించారు. ఫార్మాసిటీని లగచర్లకు తీసుకెళ్తే అక్కడి రైతులు, ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందన్నారు. వామపక్షాల పోరాటంతో ఫార్మాసిటీని ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. ఇండస్ట్రియల్ కారిడార్ పెడతామంటున్నదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నదనీ, అది ఆగ్రహంగా మారే ప్రమాదముందని చెప్పారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాజకీయ విధానాన్ని ప్రకటిస్తామన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అన్ని శక్తులనూ కలుపుకుని పోతామని అన్నారు. నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, టి జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, బండారు రవికుమార్, ఎడిటర్ సుధాభాస్కర్, కె ఆనందాచారి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కోణంలో వార్తలు రాసే పత్రిక 'నవ తెలంగాణ'

- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-రామగిరి

ప్రజా కోణంలో.. అణగారిన వర్గాల సమస్యలను తెలియచేసే పత్రిక 'నవ తెలంగాణ' అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని ఐఎన్టీయూసీ, శ్రీపాద భవన్‌లో ఆదివారం నవతెలంగాణ దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిజాయితీగా పనిచేసే పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ప్రజాకోణంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడూ ప్రభుత్వానికి తెలియజేస్తూ పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలను పత్రికలో ప్రచురిస్తూ, నిరంతరం ప్రజల అభిమానాన్ని చురగొంటున్న పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు తోట చంద్రయ్య, ఆరెల్లి కొమురయ్య గౌడ్, చొప్పరి సదానందం బర్ల శ్రీనివాస్, కోట రవీందర్ రెడ్డి, తీగల సమ్మయ్య, ముస్త్యాల శ్రీనివాస్, మడ్డిరాజ్ కుమార్, కొలిపాక సారయ్య, చిందం మహేష్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం

- కొత్తగా నార్కొటిక్ టీం ఏర్పాటు : ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యువత పాలిట శాపంగా మారుతున్న డ్రగ్స్ కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ తనిఖీలతో పాటు వీటి నిర్మూలనకు నాలుగు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ కోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) పేరిట వీటిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పోలీసులు, న్యాబ్, ఎస్‌ఓటీ టీమ్ రీతిలో పని చేసే సిబ్బందిని నార్కోటిక్ టీమ్‌లో ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. డీఎస్పీ అధికారి పర్యవేక్షణలో ఏర్పాటయ్యే విభాగాల్లో ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో కలిసి మొత్తంగా 20 మంది సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు.

ఒడిశాలో దళితులపై దారుణం

మేక దొంగతనం ఆరోపణలతో ఇద్దరికి గుండు కొట్టించిన స్థానికులు

- భౌతిక దాడి చేసి.. కులం పేరుతో దూషించి..చెప్పులతో ఊరేగించి
- సోషల్ మీడియా ద్వారా ఆలస్యంగా వెలుగులోకి
- నిందితులను కఠినంగా శిక్షించాలని సర్వత్రా డిమాండ్



భువనేశ్వర్ : బీజేపీ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ దళితులకు, మైనారిటీలకు రక్షణ ఉండదని మరొకసారి రుజువైంది. మేకలను దొంగిలించారన్న నెపంతో ఒడిశాలో ఇద్దరు దళితులపై అమానుష ఘటన చోటు చేసుకున్నది. కొందరు స్థానికులు ఆ ఇద్దరికి గుండు కొట్టించారు. దాడి చేశారు. కులం పేరుతో దూషించి, చెప్పులతో ఊరేగించారు. ఈ ఘటన జగత్‌సింఘ్‌పూర్‌లో నమోదైంది. గతేడాది డిసెంబర్ 27న చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్‌కు చెందిన ఒక నాయకుడు ఎక్స్ ద్వారా ఈ ఘటనకు సంబంధించిన వీడియోను బయట పెట్టాడు. అయితే, దళితులపై జరిగిన ఈ అమానుష చర్య దళిత సంఘాల నుంచే కాకుండా సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు, బాధితులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులిద్దరు ఒక ఆటో రిక్షా ద్వారా రెండు మేకలను తరలిస్తున్నారు. అది చూసిన స్థానికులు.. ఆ ఇద్దరు మేకలను దొంగతనం చేసి తీసుకెళ్తున్నారని భావించారు. బాధితులు ఇద్దరినీ వెంబడించారు. వారితో అమానుషంగా ప్రవర్తించారు. ఇష్టం వచ్చినట్టుగా దాడికి దిగారు. అంతటితో ఆగకుండా వారిని కులం పేరుతో దూషించారు. వారిద్దరికీ గుండు కొట్టించి, చెప్పుల దండ వేసి ఊరేగించారు. ఈ అమానవీయ ఘటన గత డిసెంబర్ 27న బిరిడి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు అమియా పాండవ్ ఎక్స్‌లో పోస్ట్ చేయటం ద్వారా ఇది బహిర్గతమైంది. ఇద్దరు దళితులపై దాడికి పాల్పడిన ఏడుగురిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసులు నమోదు చేశారు. బాధితుల్లో ఒకరి తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసుల ఈ చర్యకు ఉపక్రమించారు. ఆటోరిక్షాలో స్నేహితుడితో కలిసి వస్తున్న తన కొడుకును కొందరు స్థానికులు అడ్డగించి పేరు, స్థానికత గురించి అడిగారని ఈనెల 1న ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడి తండ్రి పేర్కొన్నాడు. దాడి సమయంలో స్థానికుల తన కొడుకు వెండి నెక్లెస్‌ను దొంగిలించారని వివరించాడు. ఈ ఘటనలో పాల్గొన్న వారందరినీ గుర్తించటానికి అధికారులు దర్యాప్తు జరుపుతున్నారనీ, వారిపై న్యాయపరమైన చర్యలను తప్పకుండా తీసుకుంటామని పోలీసు అధికారి భవాని శంకర్ ఉద్గత తెలిపారు. "బీజేపీ పాలిత ఒడిశాలో అన్యాయమే ప్రధాన లక్షణం. జగత్‌సింగ్‌పూర్‌లో దళితుల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో చూడండి. మానవ గౌరవం ప్రమాదంలో ఉన్నది. డబుల్ ఇంజిన్ సర్కారుకు ఇది అవమానకరం" అని ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ నేత పాండవ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.



పోరాటాలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య అధ్యక్షతన జరిగిన సభలో చుక్క రాములు మాట్లాడారు. కార్మిక వర్గ సమస్యలు పోరాటాలతోనే పరిష్కారమవుతాయే తప్పా పాలకుల దయాదాక్షిణ్యాల పైన కాదని ఇప్పటికే అనుభవంలో రుజువైందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనను తిరస్కరించి.. కష్టాలు తీరుస్తారని కాంగ్రెస్‌కు పట్టం కడితే ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు ఉన్నాయని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) నాయకత్వం సీఎంను కలిస్తే.. వెంటనే పరిష్కరిస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఏడాది దాటిపోతున్నా పరిష్కరించలేదని విమర్శించారు. ఒక్క రూపాయి కూడా పెంచకుండా పాత బేసిక్‌లోకే పాత డీఏను కలిపి కొత్త బేసిక్‌ను తయారు చేశారని, ఒకరకంగా ఇది కార్మికుల శ్రమను అపహాస్యం చేయడమేనని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకంగా కార్మిక వర్గం పైనే దాడి చేస్తున్నదన్నారు. 49 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, వాటికి గెజిట్ చేసే విధంగా ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇదే జరిగితే కార్మిక హక్కులు పోయి, సంఘం పెట్టుకునే హక్కు కూడా ఉండబోదన్నారు. ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగాలు పోయాయని, కొంతకాలం కాంట్రాక్ట్ వ్యవస్థను నడిపారని, ఇప్పుడు అప్రెంటిస్ విధానం తీసుకొస్తున్నారని, దీనికి స్కిల్ డెవలప్‌మెంట్ పేరు పెడుతున్నారని తెలిపారు. కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కొల్లగొట్టమని అదానీ, అంబానీలకు మోడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. కార్మిక వర్గ ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతున్నదన్నారు. శ్రామికుడే పాలకుడు కావాలని, శ్రామికుల రాజ్యం రావాలని.. ఇది ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి, కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు వాజీద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, ఎం శ్రీనివాస్, బంగారు రాజు, వెంకటేశ్వరరావు, సదాశివరెడ్డి, శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, రాజు, మణిరాజ్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, చక్రధర్ సింగ్, రామకష్ణ, నర్సింలు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇమ్మిగ్రేషన్‌పై రాజుకుంటున్న వివాదం



అంతుచిక్కని ట్రంప్ ఆంతర్యం

- హెచ్-1బీ వీసాల జారీపై ఆంక్షలు ఉండొచ్చని అనుమానాలు
- పొంచివున్న 'మాగా' మూవ్‌మెంట్ ముప్పు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు కొనసాగుతున్న తరుణంలో ఇమ్మిగ్రేషన్‌పై వివాదం రాజుకుంటోంది. హెచ్-1బీ వీసాలపై వాడిగా, వేడిగా రాజకీయ చర్చ నడుస్తోంది. విదేశీ నిపుణులను తాత్కాలిక ప్రాతిపదికపై నియమించుకునేందుకు యాజమాన్యాలను అనుమతించేదే ఈ హెచ్-1బీ వీసా కేటగిరీ. 'ది న్యూయార్క్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో ట్రంప్ హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని సమర్థించారు. తాను ఎప్పుడూ వీసాలను ఇష్టపడతానని, వాటిపై తనకు నమ్మకం ఉన్నదని ఆయన చెప్పుకొచ్చారు. అయినప్పటికీ గందరగోళ సంకేతాలు వస్తూనే ఉన్నాయి.

భారతీయులే అధికం

గత నాలుగు సంవత్సరాల కాలంలో అమెరికాలో అత్యధిక వేతనాలు అందుకుంటున్న హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 78 శాతానికి పైగా భారతీయులే. వారి ప్రతిపాదిత వార్షిక వేతనం పది లక్షల డాలర్లు దాటుతోంది. ఈ విధంగా అత్యధిక వేతనాలు పొందుతున్న భారతీయుల్లో 25 శాతం మంది మహిళలు ఉన్నారు. మన దేశానికి చెందిన హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 65 శాతం మందిని అమెరికాలోని చిన్న కంపెనీలు స్పాన్సర్ చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు స్పాన్సర్ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు మన దేశంలోని కంపెనీలు స్పాన్సర్ చేస్తున్న విదేశీయుల కంటే అధిక వేతనాలు వస్తున్నాయి. అందుకే అమెరికాలో ఉద్యోగాల కోసం యువత పరుగులు పెడుతోంది.

హెచ్-1బీ వీసా అంటే ?

అసలు హెచ్-1బీ వీసా అంటే ఏమిటి? వృత్తిపరమైన నైపుణ్యం కలిగిన విదేశీయులను ఆ నిపుణత అవసరమైన ఉద్యోగాల్లో తాత్కాలికంగా నియమించుకునేందుకు హెచ్-1బీ నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు అనుమతిస్తాయి. నిర్దిష్ట విభాగంలో బ్యాచ్‌లర్ లేదా హయ్యర్ డిగ్రీ ఉన్న వారు ఈ వీసాలు పొందేందుకు అర్హులు. హెచ్-1బీ కార్యక్రమాన్ని అమెరికా ప్రతినిధి సభ 1990లో ప్రారంభించింది. ప్రారంభంలో దీని కింద ఆర్థిక సంవత్సరంలో 65,000 మందికి అవకాశం లభించేది. 2004 నుండి దానిని 85,000కు పెంచారు. ఇందులో 20,000 వీసాలు అమెరికా యూనివర్సిటీల నుండి మాస్టర్ డిగ్రీలు చేసిన లేదా అధిక విద్యార్హతలు పొందిన వారికి రిజర్వ్ చేశారు. ఈ వీసాలను మూడు సంవత్సరాల కాలపరిమితికి మాత్రమే మంజూరు చేస్తున్నప్పటికీ ఆరు సంవత్సరాల వరకూ పొడిగించవచ్చు. హెచ్-1బీ వీసా కోసం వ్యక్తిగతంగా దరఖాస్తు చేయాలంటే అమెరికాలోని కంపెనీ లేదా సంస్థ ఉద్యోగాన్ని స్పాన్సర్ చేయాల్సి ఉంటుంది. తమ దేశంలో అప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారికి అమెరికా ప్రభుత్వం వీసా పొడిగింపులు కూడా ఇస్తోంది.

లాటరీ ద్వారా ఎంపిక

అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 2023లో (2022 అక్టోబర్ నుండి 2023 సెప్టెంబర్ వరకూ) 3,86,000 హెచ్-1బీ దరఖాస్తులను ఆమోదించారు. వీటిలో 1,19,000 కొత్త వీసాలు కాగా సుమారు 2,67,000 వీసాలు పొడిగింపులకు సంబంధించినవి. 2022లో 4,74,000 వీసాలకు అనుమతి ఇవ్వగా 2023లో ఆ సంఖ్య తగ్గింది. తాజా సమాచారం ప్రకారం వీసాల్లో 72 శాతం భారతీయులకు మంజూరు చేసినవే. 12 శాతం వీసాలతో చైనా రెండో స్థానంలో ఉంది. హెచ్-1బీ వీసాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. యూఎస్‌సీఐఎస్ ప్రచురించిన అర్హత పొందిన రిజిస్ట్రేషన్ల సంఖ్యను పరిశీలిస్తే...2023లో 4,74,421 దరఖాస్తులు రాగా 2024లో 7,58,994 దరఖాస్తులు వచ్చాయి. అందుబాటులో ఉన్న వీసాల కంటే ఈ సంఖ్య అధికంగా ఉండడంతో లాటరీ తీసి దరఖాస్తుదారులను ఎంపిక చేస్తున్నారు. అయితే దీనిపై పలువురు నిపుణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

పనిచేస్తున్న రంగాలు ఇవే

అనుమతి లభించిన దరఖాస్తుదారుల్లో ఎక్కువ మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత రంగాల్లో పని చేస్తున్నారు. వీరిలోనూ కంప్యూటర్ ఆధారిత ఉద్యోగాల్లో పని చేస్తున్న వారు ఎక్కువ. 2023 ఆర్థిక సంవత్సరంలో వీసా అనుమతులు పొందిన వారిలో 65 శాతం మంది ఈ తరహా ఉద్యోగాలు చేస్తున్న వారే. పది శాతం మంది ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, సర్వేయింగ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇక యాజమాన్యాల విషయానికి వస్తే 2024లో హెచ్-1బీ వీసా దరఖాస్తుదారుల్లో ఎక్కువ మందిని అమెజాన్ తీసుకుంది. ఈ కంపెనీ 13,000 మంది విదేశీయులను నియమించుకుంది.

అవరోధంగా మారిన 'మాగా'

పనిచేస్తున్న రంగాలు ఇవే

అనుమతి లభించిన దరఖాస్తుదారుల్లో ఎక్కువ మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత రంగాల్లో పని చేస్తున్నారు. వీరిలోనూ కంప్యూటర్ ఆధారిత ఉద్యోగాల్లో పని చేస్తున్న వారు ఎక్కువ. 2023 ఆర్థిక సంవత్సరంలో వీసా అనుమతులు పొందిన వారిలో 65 శాతం మంది ఈ తరహా ఉద్యోగాలు చేస్తున్న వారే. పది శాతం మంది ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, సర్వేయింగ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇక యాజమాన్యాల విషయానికి వస్తే 2024లో హెచ్-1బీ వీసా దరఖాస్తుదారుల్లో ఎక్కువ మందిని అమెజాన్ తీసుకుంది. ఈ కంపెనీ 13,000 మంది విదేశీయులను నియమించుకుంది.

ట్రంప్ 2.0 హయాంలో వీసా కార్యక్రమంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇమ్మిగ్రేషన్‌ను పరిమితం చేయడం ట్రంప్ ప్రభుత్వ అజెండాగా ఉంది. 2017లో ట్రంప్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల కారణంగా తిరస్కరణకు గురైన హెచ్-1బీ వీసాల రేటు నాలుగు రెట్లు పెరిగి 24 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో హెచ్-1బీ వీసాల చుట్టూ సాగుతున్న చర్చలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ట్రంప్ 1.0 హయాంలో ఎన్ని హెచ్-1బీ దరఖాస్తులకు అనుమతి లభించిందో బైడెన్ పాలనలోనూ అన్ని దరఖాస్తులనే ఆమోదించారు. అయినప్పటికీ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) పేరిట మొదలైన ఉద్యమం దరఖాస్తుదారుల్లో ఆందోళనలను పెంచుతోంది. ట్రంప్‌కు సన్నిహితులుగా ఉండే వ్యాపారవేత్తలు ఎలన్ మస్క్, వివేక్ రామస్వామి విదేశీ ఉద్యోగుల వీసా కార్యక్రమాన్ని సమర్థించడం ఊరట కలిగించే విషయం. వీరిద్దరూ ట్రంప్ ప్రభుత్వంలో కీలక భూమిక పోషించబోతున్నారు. కానీ 'మాగా' మద్దతుదారులు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇమ్మిగ్రేషన్‌ను పరిమితం చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. ట్రంప్ మాజీ సలహాదారు స్టీవ్ బానన్ హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని ఓ కుంభకోణంగా అభివర్ణించారు. ఆయన తాజాగా మస్క్‌కు హెచ్చరికలు జారీ చేస్తూ విదేశీ నిపుణులు అమెరికాలో అత్యధిక వేతనాలు లభించే ఉద్యోగాలను ఎలా చేపడతారని ప్రశ్నించారు. ప్రతినిధి సభ మాజీ సభ్యుడు, ట్రంప్ సహచరుడు మాట్ గెట్జ్ కూడా మాగాకు మద్దతుదారుడే. ట్రంప్ ప్రభుత్వ ఏఐ విధాన సలహాదారుగా సిలికాన్ వ్యాలీ వెంచర్ పెట్టుబడిదారుడు శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించడంపై ట్రంప్ మద్దతుదారులు మండిపడుతున్నారు. అమెరికాలో గ్రీన్‌కార్డ్ పరిమితులపై ఉన్న ఆంక్షలన్నింటినీ తొలగించాలని కోరుతున్న వ్యక్తిని నియమిస్తే దేశంలో ఇమ్మిగ్రేషన్‌ను ఎలా నియంత్రించగలమని వారు నిలదీశారు. అమెరికాలో ఇలాంటి నిరసన గళాలు రాజకీయ నిర్ణయాలను మార్చగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మస్క్ కూడా హెచ్-1బీ వీసాపై అంతర్జాతీయ విద్యార్థిగా అమెరికా వెళ్లి అక్కడే పని చేస్తున్నారు.

సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా పి.షణ్ముగం ఎన్నిక

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా పి.షణ్ముగం ఎన్నికయ్యారు. 80 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికైంది. అందులో 15 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికైంది. విల్లుపురంలో మూడ్రోజుల పాటు జరిగిన సీపీఐ(ఎం) తమిళనాడు 24వ రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. ఈ మహాసభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, సమన్వయకర్త ప్రకాష్ కరత్, పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, ఎం.ఎ బేబి, కె.రామకష్ణన్ హాజరయ్యారు. సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణన్ రాజకీయ, నిర్మాణ నివేదికను మహాసభ ముందుంచారు. ఈ నివేదికపై ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. 80 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక అయింది. నూతన కార్యదర్శిగా పి.షణ్ముగం ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా యు.వాసుకీ, ఎస్.గుణశేఖరన్, కనగరాజన్, ఎ.రామలింగం, ఎస్.వెంకటేశన్, బాలభారతి, జి.సుకుమారన్, శామ్యంగల్ రాజు, ఎస్.కన్నన్, ఎస్.పాండీ, బి.రవీంద్రన్, ముత్తు కన్నన్ ఎన్నికయ్యారు. జాతీయ నేతలు మోడీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను తప్పుబట్టారు. దేశంలోని వనరులను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతను, సంక్షోభంలోని రైతులను, సమస్యలో ఉన్న కార్మికులను మోడీ సర్కారు పట్టించుకోవడం లేదని ఆగ్రహించారు. ఎంతసేపు అదానీ, అంబానీల చుట్టే ప్రభుత్వం పని చేస్తున్నదని విమర్శించారు. మోడీ హయంలో అవినీతి దేశ సరిహద్దులను దాటిపోయిందన్నారు. అందుకు అదానీ ముడుపుల వ్యవహారాన్ని ఉదాహరించారు. సీపీఎస్ రద్దు తదితర అంశాలపై తీర్మానాలు చేశారు.

రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి

- వానాకాలానికి కూడా చెల్లించాలి : తెలంగాణ రైతు సంఘం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాకుండా ఎకరాకు రూ.12 వేలే చెల్లిస్తామనడం అన్యాయమని తెలిపింది.ఈ మేరకు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సదర్శన్‌రావు, టి.సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్‌కు భరోసా ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు.అసలు వానాకాలానికి ఇస్తారో, లేదో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలు అని చెప్పి...రూ.12వేలు ప్రకటించడం అన్యాయమని తెలిపారు. వానాకాలానికి రైతు భరోసా వారి ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే, జరగనున్న పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.



క్షుర కార్మికుడు

ఎందుకో ఇవాళ
నా బాల్యం నాటి
పల్లెలోని క్షుర కార్మికుడు
అంజయ్య గుర్తుకొస్తున్నాడు.

ఆ సందులోంచి వెళ్తుంటే
అతని ఇంటి అరుగు మీద
క్యూ ప్రకారం కూర్చున్న జ్ఞాపకం.
ఆ రోజుల్లో పైసలెక్కడివి!
మా నాయన యేడాదికోసారి
గింజలిచ్చేవాడు.

ఇప్పుడు పరిస్థితి మారింది
అతని మనుమల తరం వచ్చేసింది
పెద్ద మనుమడు నా మిత్రుడే
షోలాపూర్ వెళ్లి
పని నేర్చుకొని వచ్చాడు
క్షవరం డబ్బుల్తో
అప్పుడప్పుడు నాకు సినిమాలు
చూపించేవాడు
ఈ వృత్తిలోనే
ఇద్దరు తమ్ముళ్లను చదివించాడు.

కొత్త కుర్చీ మీద కూర్చుంటే
సింహాసనం మీద
కొలువుదీరినట్టుంటుంది.
నాకు ఆ గుడ్డే కావాలంటాను
వొంటి నిండా గులాబీలు
కప్పినట్టుంటుంది.

తల మీద మెషిన్ ను
కసకసలాడిస్తుంటే
వాడి చేతి నరాలు
లయాత్మకంగా నాట్యం చేస్తాయి
వెంట్రుకలు గుత్తులు గుత్తులుగా
రాలి పడతాయి.

చెవి పక్కన కత్తెర వేస్తుంటే
పిట్టలు కిచకిచలాడినట్టుంటుంది.
గడ్డానికి పూసే క్రీంను
కాగితానికి పూస్తుంటే
మీగడ తరకలు తయారైనట్టుంటుంది.

క్షవరం ముగిసిన ఒక సాయంత్రం
వాడు నాతో అన్నాడు
పొద్దటి నుంచి చేసి చేసి
చేతులు గుంజుతున్నాయిరా అని
నిలబడి నిలబడి
వాడి కాళ్లలో వెరికోస్ తేలాయి
నా ఉత్సాహమంతా ఉడిగిపోయింది.

ఇంటికి చేరి
అద్దంలో చూసుకుంటే
దానిలో వాడి ముఖమే
కనిపిస్తుంది నాకు.

- డా. ఎన్.గోపి

ఆవగింజలో అనంత విశ్వం



ఎలనాగ

గ్వెండోలిన్ బ్రూక్స్ అనే అమెరికన్ నల్లజాతి కవయిత్రి తన కవితా సంపుటి, The Bean Eaters లో We Real Cool అన్న కవితను ప్రచురించారు, (1960లో). అది 20వ శతాబ్దంలో విస్తృతంగా చర్చించబడి ప్రసిద్ధిని పొందిన కవితల్లో ఒకటి. అమెరికాలోని చాలా రాష్ట్రాలు దాన్ని స్కూలు సిలబస్‌ల్లో చేర్చాయి. వేస్ట్ లాండ్ (టి.ఎస్. ఎలియట్), రోడ్ నాట్ టేకెన్ (రాబర్ట్ ఫ్రాస్ట్), డాడీ (సిల్వియా ప్లాత్)లు కూడా ఆ రోజుల్లో అందరి దృష్టిని ఆకర్షించాయి. బ్రూక్స్ కవితను కింద ఇస్తున్నాను.

We Real Cool
The Pool Players.
Seven at the Golden Shovel.

We real cool. We
Left school. We

Lurk late. We
Strike straight. We

Sing sin. We
Thin gin. We

Jazz June. We
Die soon.

ఉపశీర్షికను మినహాయిస్తే కేవలం ఎనిమిది పంక్తులు, 24 పదాలు ఉన్న ఈ చిన్న కవిత గురించి కొన్ని వెబ్ సైట్లలో ఉన్న వాచకం (text) దాదాపు ఓ పుస్తకమంత ఔతుంది! దానికి కారణం, ఈ కవితలో అనేక రకాల విశేషాలుండటం.

"బంగారు పార" బిలియర్డ్స్ క్లబ్ దగ్గర ఏడుగురు ఆటగాళ్లు, అన్నది ఉపశీర్షిక. నిజానికి అది పూల్ క్లబ్. పూల్ ఆట చాలావరకు బిలియర్డ్స్ లాగానే ఉంటుంది. మన భారతదేశ సందర్భంలో ఈ క్లబ్ పేరును బంగారు గునపం అనాలేమో. కొన్ని దేశాలలో భూమిని తవ్వడానికి పార (shovel) ను మాత్రమే వాడుతారు. మన దగ్గర గునపం (crow bar) ప్రధాన పరికరం. దానికి అదనంగా పారను కూడా ఉపయోగిస్తారు. షికాగో నగరంలోని దక్షిణ ప్రాంతంలో గ్వెండోలిన్ బ్రూక్స్ చాలా కాలం నివసించారు. అక్కడ తన యింటి పక్కన ఉన్న ఇటువంటి ఒక క్లబ్ బయట నల్లజాతీయులైన ఏడుగురు అబ్బాయిలు/ యువకులు అతిగా తుళ్లిపడుతూ, కొట్లాడుతూ, మద్యం తాగుతూ, నానా హంగామా చేస్తూ కనిపించారు ఆమెకు. వారిలో నేరప్రవృత్తి కూడా ఉంది. అది మధ్యాహ్న సమయం కనుక, వాళ్లు బహుశా బడి ఎగ్గొట్టి అక్కడికి వచ్చి వుంటారు అనుకున్నదామె. వాళ్లలో ప్రపంచాన్ని ధిక్కరించే, సామాజిక నియమాలను బేఖాతరు చేస్తూ ఎదురు తిరిగే స్వభావం ఉంది. తమ గురించి చెప్పమని అడిగితే వాళ్లేం చెప్తారో ఊహించి, ఈ కవితను రాశారు బ్రూక్స్. అది అమెరికన్ పౌర హక్కుల ఉద్యమం జరుగుతున్న కాలం కనుక, అటువంటి యువకులు అక్కడక్కడ కనిపించేవారు. బ్రూక్స్ కూడా అమెరికాకు వలస వచ్చి స్థిరపడిన నల్ల జాతీయురాలు.

కవితలోని భావం ఇది : మేం హాయిగా, నింపాదిగా ఉన్నాం. మేం బడి ఎగ్గొట్టాం. మేం రాత్రుళ్లు చాలా ఆలస్యమయ్యేదాకా బయటనే గడుపుతాం. మేం భీకరంగా పోట్లాడుతాం. మేం పాపకృత్యాలను కీర్తిస్తాం. మేం బాగా మద్యపానం చేస్తాం. జాజ్ సంగీతానికి అనుగుణంగా ఆడుతాం, పాడుతాం, నాట్యం చేస్తాం. మేం చనిపోతాం. ఆ యువకుల ప్రవర్తన ప్రమాదకర మైనదని చెప్తున్నారు కవయిత్రి. కానీ అది కొంతవరకు సమంజసమైనదే అనే భావన కూడా దాగి వుంది అందులో. ఆ రోజుల్లో (ఈ రోజుల్లో కూడా) అమెరికాలో నల్లజాతీయుల పట్ల వివక్ష, హింస పెచ్చు మీరడం మనకు తెలిసిందే. కాబట్టి ఆ యువకుల స్వభావం, ప్రవర్తన ఆ విధంగా ఉన్నాయని ఆమె భావన. తాము చనిపోబోతున్న విషయం కూడా వారికి తెలుసు. అంటే చావును సైతం లక్ష్యపెట్టనంత విశృంఖలత్వం ఉంది వారిలో.

ఈ కవితలో పదికి పైగా కవిత్వ ఉపకరణాలు లేదా సాధనాలు (poetic devices) ఉన్నట్టు గుర్తించారు విమర్శకులు. వాటిని కింద ఇస్తున్నాను. 'ఈ కవితలో' అంటే గ్వెండోలిన్ బ్రూక్స్ రాసిన ఈ ఆంగ్లకవితలో అని అర్థం.

Assonance: పదాలలో ఒకే రకమైన అచ్చుధ్వనులు (అక్షరాలు కాదు) వస్తే, దాన్ని assonance అంటారు. కానీ అవి వరుసగా ప్రతి పదంలో రావాలనే నియమం లేదు.

ఆంగ్ల ఉదాహరణ : Who gave Newt and Scooter the blue tuna? It was too soon. ఇక్కడ Newt, Scooter మనుషుల పేర్లు. ఈ వాక్యాలలో ఊ అనే అచ్చు ధ్వని మళ్లీ మళ్లీ వచ్చింది.

తెలుగు ఉదాహరణ : వొక మౌనంలోంచి యింకో మౌనం లోకి/ వొక నిద్రలోంచి యింకో నిద్రలోకి (అఫ్సర్). ఇక్కడ 'ఓ'కారం మళ్లీ మళ్లీ వచ్చింది.

ఈ కవితలో: pool, cool, , school (ఊకారం); late, straight (ఏకారం); sing, sin, thin, gin (ఇకారం)

Consonance: పదాల్లో ఒకే రకమైన హల్లుధ్వనులు వస్తే, దాన్ని consonance అంటారు.

ఆంగ్ల ఉదాహరణ : A duck that clucked drove a truck into an aqueduct.

తెలుగు ఉదాహరణ : ఎటు నే చూచిన చటులాలంకారపు/ మటుమాయల నటనలలో (శ్రీశ్రీ)

ఈ కవితలో : cool, pool, school, golden, late, left, lurk (ల్- లకారం)

Alliteration: ఇందులో పంక్తిలోని దాదాపు అన్ని పదాల ప్రారంభాల్లో ఒకటే ధ్వని ఉంటుంది. అది అచ్చుధ్వని కావచ్చు, లేదా హల్లుధ్వని కావచ్చు.

ఆంగ్ల ఉదాహరణ : Aunt Agnes! Ack! Another accounting error! ఈ వాక్యం assonance కు కూడా ఉదాహరణ అనే విషయాన్ని గమనించాలి.

తెలుగు ఉదాహరణ : గజానికొక గాంధారి కొడుకు గాంధీగారి దేశంలో (తిలక్)

ఈ కవితలో : lurk, late; strike, straight, sing, sin.

Enjambment : భావాన్ని పంక్తిలో ముగించకుండా పొడగించి, తర్వాతి పంక్తులకు విస్తరింపజేయడాన్ని enjambment అంటారు.

ఆంగ్ల ఉదాహరణ : Let us go then, you and I,/ When the evening is spread out against the sky/ Like a patient etherized upon a table; (T.S. Eliot కవిత, The Love Song of J. Alfred Prufrock)

తెలుగు ఉదాహరణ :

చీకటి సాయంకాలాలతో జీవితాన్ని కొలుచుకుంటున్నాను. వృత్తాలతో కొలిచి పోశానొకప్పుడు నా ద్రవ్యాన్ని, దోసిళ్ళతో వెదజల్లుతున్నానిప్పుడు నా భవితవ్యాన్ని దశ దిశలకు ఎగిరిపోనిమ్మని దాన్ని
(గుంటూరు శేషేంద్ర శర్మ).

ఇందులోని చివరి పంక్తిని ఒకవిధమైన పొడగింపుగా పరిగణించవచ్చు. ఈ కవితలో: చివరి పంక్తిలో తప్ప తక్కిన ఏడింటిలో ఫుల్ స్టాప్ తర్వాత ఔవ వచ్చి, కింది పంక్తికి పాకింది.

Caesura: ఒక కవితా పంక్తిలోపల విరామాన్ని గాని, నిలుపుదలను గాని ఏర్పరచడం. అంటే పంక్తి మధ్య బిందువులాంటిది వచ్చి, తర్వాత ఒకటో రెండో పదాలు ఆ పంక్తిలో ఉండటం. ఇది ఒకవిధంగా enjambment ను పోలివుంటుందని చెప్పవచ్చు.

ఆంగ్ల ఉదాహరణ : Even then would be/ some stooping; and I/ choose// Never to stoop. (Robert Browning కవిత, My Last Dutchess) ఇక్కడ choose తర్వాత ఉన్న ఆపుదలను (stop-page ను) మనం గమనించాలి.

తెలుగు ఉదాహరణ : ఈ కవితలో : మళ్లీ అవే ఏడు పంక్తులను ఉదాహరణలుగా చూపవచ్చు. వాటిలో చివరి పదానికి ముందు ఫుల్ స్టాప్ విరామం రూపంలో వచ్చింది.

Metaphor : ఇక్కడ మెటఫర్ అంటే రూపకం అని కాదు, figurative గా (ఆలంకారికంగా) చెప్పడం అని.

ఆంగ్ల ఉదాహరణ : His words were a double-edged sword.

తెలుగు ఉదాహరణ : 'అతని తలమీద నిప్పులు కుప్పగా పోయడం' అనేది బైబిలు కాలంలో లోహాన్ని కరిగించడానికి ఉపయోగించిన పద్ధతినుండి వచ్చిన అలంకారార్థ పదజాలం.

ఈ కవితలో : శీర్షిక (Golden Shovel) లోని మొదటి పదం ఉల్లాసమయ విలాసమయ జీవితాన్నీ, రెండవది భవిష్యత్తులో సొంత సమాధి తవ్వడాన్నీ సూచిస్తున్నాయి. ఇది ఆలంకారికత.



బ్రూక్స్ కేవలం భావం మీదనే కాక ప్రక్రియ మీద కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు, ఈ కవితలో. అందుకే పంక్తినిర్మాణంలో అసాధారణత్వం కనిపిస్తుంది. పంక్తులలో వేగం, ఉద్రేకం, ఫోర్స్, విరుపు... వెరసి జాజ్ సంగీత లక్షణం అబ్బింది ఈ కవితకు. జాజ్ సంగీత లయ ఈ కవితలోని లయను పోలివుంటుందట. గ్వెండోలిన్ బ్రూక్స్ ఈ కవిత గురించి ఇచ్చిన అసంఖ్యాకమైన ఇంటర్వ్యూలలో, సంగీతానికి సంబంధించిన వివరాలను వెల్లడించడమే కాక, ఈ కవితను పాట రూపంలో స్వయంగా పాడారు. కేవలం కవితా వస్తువు మీద ధ్యాస పెట్టి ప్రక్రియను, శిల్పాన్ని నిర్లక్ష్యం చేయడం కనిపిస్తుంది మామూలు కవులలో. గ్వెండోలిన్ బ్రూక్స్ లాంటివాళ్లు సాహిత్య చరిత్రలో దీనికి అరుదైన మినహాయింపులుగా నిలుస్తారు.

Parataxis: అంటే సరిగ్గా పంక్తులన్నీ ఒకదానికింద ఒకటి కాకుండా కింది పంక్తిలో ఉండాల్సిన భాగంలో కొంత పైపంక్తిలోనే ఉండటం. స్థూలంగా, పారాగ్రాఫ్ కవితలను పారాటాక్సిస్ ఉన్న కవితలుగా చెప్పుకోవచ్చు.

ఈ కవితలో : మళ్లీ మొదటి ఏడు పంక్తులు. ఫుల్ స్టాప్ తర్వాత because, so/there-fore లాంటి conjunctions లేకుండా పక్కపక్కన రాయడం పారాటాక్సిస్ కిందికి వస్తుంది.

Symbols:

ఈ కవితలో : school అధికారానికీ, నియంత్రణకూ, అనుగుణ్యతకూ (con-formity కి), కట్టుబాటుకూ; జీబఅవ నెల సంతృప్తికీ, సంతోషానికీ, ఉత్సాహానికీ, ఉల్లాసానికీ; shovel (పార) సమాధి నిర్మాణానికి వచ్చే పరికరానికీ ప్రతీకలు. కవితలో మాట్లాడే అబ్బాయిల దృష్టిలో జూన్ నెల status quo కు సంకేతం కనుక, పరిస్థితి/సమాజం మారాలనే ఉద్దేశం సూచించబడుతున్నది.

Repetition: ఈ కవితలో we చాలాసార్లు వచ్చింది.

Internal Rhyme: cool, cool, sin, gin లు అంత్యప్రాసలుగా కాక అంతర్గత ప్రాసలుగా వచ్చాయి.

Brevity and Economy of Words: ప్రతి వాక్యంలో మూడు మాత్రమే పదాలు వచ్చాయి. ఈ లక్షణం వలన మాటల పొదుపు, సంక్షిప్తి సిద్ధించాయి. వడ్లగింజలో బియ్యపు గింజ అన్నట్టు ఈ కవిత్వ సాధనాలలో కొన్ని ఏమంత ప్రత్యేకమైనవి, విశిష్టమైనవి కావు. పైగా కొన్ని వేరేవాటితో overlap ఔతాయి. కానీ వీటిలో శాస్త్రీయత ఉంది. ఆంగ్ల సాహిత్యంలో ఇటువంటి కవిత్వ, సాహిత్య ఉపకరణాలు వందకు పైనే ఉన్నాయి! వాటిలోని చాలా సాధనాలను మనం తెలుగులో వాడుతున్నాం కానీ, వాటికి పేర్లు పెట్టుకోలేదు. ఎవరైనా ఆ పని చేస్తే బాగుంటుంది.

మూసధోరణులను బద్దలు కొట్టిన ఎంటీ వాసుదేవన్ నాయర్

ఎంటీ- ఈ రెండు సులభమైన అక్షరాలు ఆధునిక మలయాళీల సాంస్కృతిక చైతన్యంలో లోతుగా ప్రతిధ్వనిస్తాయి. ఈ ఆరంభ అక్షరాలు జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత మడత్ తక్కేపట్టు వాసుదేవన్ నాయర్‌కు చెందినవి.

ఎంటీ మొదట ముఖ్యంగా, చిన్న కథలు, నవలల మాస్టర్. అయిన ప్పటికీ, అతని ప్రభావం సాహిత్యానికి చాలా దూరంగా విస్తరించింది, కేరళ సాంస్కృతిక దృశ్యాన్ని చిత్రకథా రచయిత, దర్శకుడు, సాహిత్య సంపాదకుడు, స్మృతికర్త, సంభాషణ కర్త, నాటక రచయితగా చెరగని ముద్ర వేశాడు.

యువ వయసులో ప్రారంభమైన దీర్ఘకాల, ప్రసిద్ధ సాహిత్య వృత్తిలో, మలయాళీలు ఎంటీ మహోన్నత రచన, రండమూలం కోసం దశాబ్దాల పాటు వేచి ఉండాల్సి వచ్చింది - విస్తృతంగా రెండవ మలుపు అని అనువదించారు.

ఈ మహత్తరమైన రచన, మొదట ఒక ప్రముఖ వారపత్రికలో సీరియలైజ్ చేశారు. తరువాత 1980లలో పుస్తకంగా ప్రచురిత మైంది. పాండవ సోదరుల్లో రెండవ వాడయిన భీముని గాయపడిన మానసిక స్థితిని ఇది పరిశీలిస్తుంది.

సాంప్రదాయ కథన సాంకేతికత లకు మూస ధోరణులకు కట్టుబడి ఉండకుండా, ఎంటీ భీముని ప్రయాణాన్ని పునఃకల్పన చేయడానికి, పునరావృతం చేయడానికి తాజా, శుద్ధి చేసిన దృక్కోణాన్ని తీసుకువచ్చాడు. మహాభారతం నాటకీయ, హృదయ విదారక క్షణాలను విశదపరచాడు.

భారతీయ భాషల్లోని నవలా కారులు స్ఫూర్తి కోసం మహాభారతం నుంచి తరచుగా తీసు కున్నారు. ఇందులో మరాఠీ రచయిత వి ఎస్ ఖండేకర్ ప్రసిద్ధ యయాతి కూడా ఉంది. అయితే, ఎంటీ రండమూలం భీముని అంతర్గత ప్రపంచాన్ని అన్వే షించే మొదటి రచనగా చెప్పొచ్చు. అతని సమస్యలను ఏదైనా ఆత్మ గౌరవం కలిగిన మనిషి పోరాటాలను ప్రతిబింబించే ఆకర్షణీయమైన కథనంగా నిలుస్తుంది.

రండమూలం ముందు, ఎంటీ అప్పటికే మలయాళం ఉత్తమ కథకు లలో ఒకరిగా స్థిరపడ్డాడు. అతని నవలలు అత్యంత గౌరవ నీయమైనవి అయినప్పటికీ, పాఠకులు తరచుగా చిన్న కథను అతని నిజమైన ప్రావీణ్యం గా పరిగణిస్తారు. అతని కథలు తరచుగా మరచిపోయిన మూలల్లో సాంత్వన కోసం తహతహ లాడే పురుషులు, మహిళలు, పిల్లల దుఃఖాన్ని చిత్రిస్తాయి.

అతని కథలను ఉన్నతంగా నిలబెట్టేది అతను జాగ్రత్తగా మెరుగు పరచిన సాహిత్య నైపుణ్యం- ప్రతి పదం ఖచ్చితంగా ఎంచుకోబడేది. ప్రతి పంక్తి భావోద్వేగంతో నిండి ఉంటుంది. అతని రచన వాగ్వాదాన్ని నిరాకరిస్తుంది. వ్యక్తిగత విషాదాలను సున్నితంగా చిత్రీకరిస్తూ, అతిశ యోక్తిని నైపుణ్యంగా నివారిస్తుంది.


ఎంటీ ప్రారంభ రచనలు అతని బాల్య మూలల నుంచి బాగా తీసుకు న్నాయి. భరతపుళా నది వెంట ఉన్న గ్రామంలో, ప్రస్తుత మలప్పురం, పాలక్కాడ్, త్రిస్సూర్ జిల్లాలను కలిపే ప్రాంతం- వలువనాడ్ అని పిలిచే సామాజిక-సాంస్కృతిక ప్రాంతం. అతని పాత్రలు తరచుగా మార్పు గాలిలో చిక్కుకున్న మాతృస్వామ్య నాయర్ కుటుంబాల క్షీణతను ప్రతిబింబిస్తూ, మార్పులో ఉన్న సమాజం నుంచి ఉద్భవించాయి.

ఎంటీ సాహిత్య కాన్వాస్ కూడా కేరళనుండి సుదూరం దాకా విస్తరించింది - అతని నవలలు నైనిటాల్, వారణాసి వంటి దూర ప్రాంతాలకు ప్రయాణించాయి. దీనికి విరుద్ధంగా, ఎంటీ తరచుగా తన హృదయం నదీ తీరంలో ఉన్న తన చిన్న గ్రామం కూటల్లూర్‌కు చెందిన దని ప్రకటించాడు. దీనిని ప్రేమగా నిలా అని పిలుస్తారు.

మలయాళ సినిమాకు ఎంటీ చేసిన కృషి కూడా అంతే ముఖ్య మైంది. తరచుగా అతని స్వంత కథల ఆధారంగా, అతని స్క్రిప్ట్‌లు చెరగని ముద్ర వేశాయి. అతని పాత్రలు దీర్ఘమైన సంభాషణలను నివారించి, వేదిక, తెర మధ్య గీతను మసకబార్చే దీర్ఘమైన సంభాషణలను నివారించి, సంక్షిప్త, పదునైన, హృదయ విదారక మైన పదజాలంలో మాట్లాడతాయి.

ఎంటీ దర్శకత్వ అరంగేట్రం, నిర్మల్యం, అతనికి జాతీయ ప్రశంసలు అందించింది. అయితే, అతను చలన చిత్ర నిర్మాణాన్ని చురుకుగా కొన సాగించకూడదని ఎంచుకున్నాడు. అతను అన్నింటికంటే ముందు రచయిత అని గుర్తించి ఉండవచ్చు.

మాతృభూమి వార పత్రిక



ఎంటీ స్వరం ఎల్లప్పుడూ ధైర్యం గా, ఆత్మవిశ్వాసంతో నిండి ఉంటుంది. రచయితలు తమ పనుల ద్వారా తమను తాము వ్యక్తీకరించు కోవాలని అతను నమ్మాడు.

సంపాదకుడిగా, ఎంటీ మలయాళ రచయితల ఒక తరం మొత్తాన్ని ప్రభావితం చేశాడు. ఈ ప్రచురణ అతని పర్యవేక్షణలో దశాబ్దాల పాటు నాణ్యమైన సాహిత్యానికి ప్రమాణాన్ని నెలకొల్పింది.

ఎంటీ యూరప్, యునైటెడ్ స్టేట్స్ గురించి ట్రావెలాగ్‌ల ద్వారా కూడా తనను ప్రత్యేకంగా నిలబెటు కున్నాడు, సాధారణ రిపోర్టేజీకి మించి ఈ శైలిని పెంచాడు. అతని ఆరోగ్యం సహకరించే వరకు, ఎంటీ కేరళ సాహిత్య దృశ్యంలో ఒక ముఖ్యమైన ఉనికిగా మిగిలిపోయాడు, ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలు, సంభాష ణల్లో తరచుగా పాల్గొంటూ.

ఎంటీ స్వరం ఎల్లప్పుడూ ధైర్యం గా, ఆత్మవిశ్వాసంతో నిండి ఉంటుంది. రచయితలు తమ పనుల ద్వారా తమను తాము వ్యక్తీకరించు కోవాలని అతను నమ్మాడు.

(ముంబై నుండి నడిచే న్యూస్21 పోర్టల్ లో ఎన్ మురళీధరన్, తిరువనంత పురం వారి రచనకు అనుమతితో అనువాదం)

- డాక్టర్ పెరుగు రామకృష్ణ
9849230443

సాహితీ వార్తలు

12న యాదయ్యకు అలిశెట్టి పురస్కారం

తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారం 2024ను ప్రముఖ కవి బెల్లి యాదయ్యకు ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ నెల 12న ఆదివారం ఉదయం కరీంనగర్ ఫిలిం భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో నారదాసు లక్ష్మణరావు, నలమెల భాస్కర్, కొండి మల్లారెడ్డి, బూర్ల వెంకటేశ్వర్లు, అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, నగునూరి శేఖర్ తదితరుల ఆధ్వర్యంలో అందించనున్నారు.

'నిర్వాణ' నవలపై వ్యాస రచన పోటీ

సద్ధమ్మ సాహితి ఆధ్వర్యంలో డా. బండి సత్యనారాయణ బౌద్ధ చారిత్రక నవల 'నిర్వాణ'పై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.3000/-, రూ.2000/-, రూ.1000/-లతో పాటు ప్రోత్సాహక బహుమతులు రూ.500/- చొప్పున ఇవ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు nirvaana2024@gmail.com కు ప్రియాంక ఫాంట్ 16 లో పీడీఎఫ్, పిఎండి ఫార్మాట్‌లో ఈ నెల 31లోగా పంపాల్సి ఉంటుంది. 'నిర్వాణ' నవల కాపీలకు 9989035136, 9246586254 నంబర్లందు సంప్రదించవచ్చు. 'సద్ధమ్మ సాహితి' - వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమంలో పుస్తకావిష్కరణతో పాటు వ్యాస రచనా పోటీ విజేతలకు బహుమతులు అందిస్తారు. వివరాలకు 9618598847 నంబర్ నందు సంప్రదించవచ్చు.

11న 'గుల్‌మొహర్' ఆవిష్కరణ

గుల్జార్ కవితలకు వెన్నెల సత్యం తెలుగు స్వేచ్ఛానువాదం 'గుల్‌మొహర్' పుస్తకావిష్కరణ కార్యక్రమం తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 11న శనివారం మధ్యాహ్నం 2 గం.లకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబ్ హాలులో నిర్వహించను న్నారు. కె. ఆనందచారి సభాధ్యక్షతన డా. ఏనుగు నర్సింహారెడ్డి పుస్తకాన్ని ఆవిష్క రిస్తారు. గౌరవ అతిథులుగా మౌనశ్రీ మల్లిక్, జెల్ది విద్యాధరరావు, రాపోలు సీతారామరాజు, డా.వి.జయ ప్రకాశ్, అనంతోజు మోహన్ కృష్ణ పాల్గొననున్నారు.

డా.రాణీ పులోమజాదేవి స్మారక కథా పురస్కారం-2025

తెలుగు సాహితీవనం సారథ్యంలో 2021 నుంచి 24 వరకు ప్రచురితమైన కథా సంపుటాలను ఆహ్వానిస్తోంది. ఎంపికైన కథా సంపుటికి రూ.5116/- పురస్కారాన్ని అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు 3 ప్రతుల చొప్పున జనవరి 31లోగా అరుణ నాయుడు తోట, NCL LB గోదావరి, C-బ్లాక్, #-502, పైప్ లైన్ రోడ్, జీడిమెట్ల, హైదరాబాద్-67, మొబైల్ :6301930055 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9502236670 నంబరు నందు సంప్రదించవచ్చు.

ఏ చీకట్లకీ ప్రస్థానం?

చైత్ర వసంత విస్తరి శీలాన్ని
చిత్తకార్తెలు
చిందరవందరగా చించిన దైన్యాలు

తూరుపు వాకిలిలో
ప్రభవించి పడమటిపొద్దై
విశ్రమించే పండుటాకులను
పరాధీనపరిచే
ద్రుత పల్లవ హైన్యాలు

లోకపు ఆకలి తీర్చే
వ్యవసాయ వ్యసనంలో
ప్రవాహానికి ఎదురీదలేక
పుట్టిముంచుకునే
పరోపకార త్యాగాలు

పెట్టుబడి దారుల్లో
ఒక్కోమెట్టే ఎక్కకుండా
శిఖరాగ్రాన్ని అమాంతం
తలదన్నాలని
ప్రాణికోటి పచ్చధనాల్ని
నిలువునా దోచేసే నిరంకుశాలు

పుట్టపగిలి పుట్లు పుట్లుగా
ముసిరిన ఉసిళ్ళు
పర్యావరణ పాముల
పదునుకోరలకు చిక్కి
ఉక్కిరిబిక్కిరయ్యే ఉపద్రవాలు

గుప్తనిధుల కోసం
గుడులను బోర్లేసి
అనాథనాథలను నిర్లక్ష్యంగా
నిరాశ్రయులను చేసే నైచ్యాలు

కూడికత్వంలేని కులాలు
మానవత్వం లోపించిన మతాలు
సమాజంలో అనేకానేక వర్గకుడ్యాలు

వర్తమానంలో
ఒంటరి శోకాలే తప్ప
అనువర్తనంలో
సామూహిక స్పందనలులేని
నాగరికతా!
ఎటువైపు నీ ప్రయాణం?
ఓ సంస్కృతీ!
ఏ చీకట్లకు నీ ప్రస్థానం??

- కరిపె రాజ్‌కుమార్
8125144729

ఎకో


గ్రహాలు ఎందుకో
గతులు తప్పుతున్నాయి
ఒక్కసారిగా మూర్ఛపోయిన సూర్యుణ్ణి
యుద్ధ మేఘపు చీకటి ఆవహిస్తోంది
దేశాల సరిహద్దులు దాటుకుని
ట్యాంకర్లు ముందుకే వెళ్తున్నాయి
ఆయుధ బేహారులకు
ఆయుధాల అమ్మకమే జరగాలి
శాంతి కపోతం ఎగిరేందుకు రెక్కలు కరువు...

దాహమేసిందా స్వప్నాలకి
ఎప్పుడూ కన్నీళ్లనే తాగేస్తుంటాయి
నీరింకిన కన్నుల్లో చూపు పలచనవుతోంది
ఉదయపు కిరణం ఎపుడూ
పనికే వెళ్ళమంటుంది
బద్ధకానికి ఓటేస్తే ఆకలి కదుపులోనే గూడు
కద్దుంది
అనాథలవుతున్న పిల్లలకి
అన్నం మెతుకు జాడేది
సగటుజీవి బతుకుపోరాటం
ఇంకెపుడు గెలిచేది...

వీధి వీధినా తుపాకీశబ్దాలు బాంబు పేలుళ్ళు
తెగల మధ్య ద్వేషాలు కులాల మధ్య మంటలు
ప్రాణం పోసే రసవిద్య
వీనికి ఎవనికైనా ఎరుకేనా?
ఎక్కడి నుండో వచ్చింది తెల్ల పావురం వాలింది
కన్నతల్లి పేగు పురిటి నొప్పులు పడుతోంది
కత్తులు తుపాకులు
పొలంగట్టున ఇక దిష్టిబొమ్మలు
పసిపాపల కేరింతలు నవ్వులు ప్రపంచపు ఎకో....

- అశోక్ గుంటుక, 9908144099

వాళ్ళకు డాకు.. నాకు మహారాజ్



బాలకృష్ణ

బాలకృష్ణ, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'డాకు మహారాజ్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ డల్లాస్‌లో ఘనంగా జరిగింది. 2 నిమిషాల 44 సెకన్ల నిడివితో రూపొందిన ఈ ట్రైలర్ అద్భుతంగా ఉంది. భిన్న కోణాల్లో కనిపిస్తున్న బాలకృష్ణ పాత్రతోపాటు సంగీతం, 'చెడ్డవాళ్ళకు ఆయన డాకు. నాకు మాత్రం మహారాజ్', కింగ్ ఆఫ్ జంగిల్.' వంటి డైలాగ్స్, మేకింగ్.. ఇలా ప్రతీ అంశం ప్రేక్షకులకు థ్రిల్ ఇస్తుందని కచ్చితంగా చెప్పొచ్చు.

ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదల కానుంది. యాక్షన్, వినోదం, భావోద్వేగాల మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తామని చిత్ర బృందం నమ్మకంగా ఉంది.



రామ్‌చరణ్, పవన్‌కళ్యాణ్

హాలీవుడ్‌ని అనుకరించొద్దు : పవర్‌స్టార్

రామ్ చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ ఈనెల 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ నేపథ్యంలో రాజమండ్రిలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఏపీ సీఎం పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల బలరాం, ఎమ్మెల్సీ హరి ప్రసాద్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, కుడా చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

ఈ ఈవెంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, 'సామాజిక సందేశాన్ని అందిస్తూ శంకర్ సినిమాలు తీస్తుంటారు. ఆయన తెలుగులో సినిమా చేస్తే బాగుంటుందని ఎప్పటి నుంచో అనుకున్నాను. రామ్ చరణ్ 'రంగస్థలం' సినిమాకు అవార్డు వస్తుందని అనుకున్నాను. గోదారి తీర ప్రాంతాల్లో జీవించకపోయినా.. అద్భుతంగా నటించాడు. ఈ 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ చూశాను. నాకు చాలా నచ్చింది. సామాజిక సందేశం ఇచ్చేలా ఉందనిపిస్తోంది. సినిమాను సినిమాలా చూడండి. టికెట్ రేట్లు డిమాండ్ అండ్ సప్లై మీద ఆధారపడి ఉంటుంది. తెలుగు సినిమా స్థాయి పెరిగింది. ప్రతీ టికెట్ మీద జీఎస్టీ ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. సినిమా రంగానికి రాజకీయ రంగు పులమడం నాక్కూడా ఇష్టం ఉండదు. హాలీవుడ్‌ని అనుకరించడం కాకుండా మన మూలాల్ని పైకి తెచ్చేలా కథల్ని తీసుకురావాలి. రామ్ చరణ్ మా బంగారం. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండేవాడు.. అద్భుత విజయాలు కలగాలని బాబాయ్‌గానే కాకుండా అన్నగానూ ఆశీర్వదిస్తున్నాను' అని అన్నారు. రామ్ చరణ్ మాట్లాడుతూ, 'సినిమాలో నేను గేమ్ ఛేంజర్‌ని కావొచ్చు. కానీ ఈ రోజు ఇండియన్ పాలిటిక్స్‌లో పవన్ కళ్యాణ్ రియల్ గేమ్ ఛేంజర్' అని తెలిపారు.

భిన్న కాన్సెప్ట్‌తో 'కానిస్టేబుల్'

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'కానిస్టేబుల్'.

ఈ చిత్రంతో మధులిక వారణాసి హీరోయిన్‌గా పరిచయం కానున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను దర్శకుడు త్రినాథరావు నక్కిన రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'కానిస్టేబుల్ టీజర్ ఉత్కంఠభరితంగా ఉంది. వరుణ్ సందేశ్ కానిస్టేబుల్‌గా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారని అర్థం అవుతోంది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. వరుణ్ సందేశ్‌కు మరింత మంచి పేరు రావాలి. దర్శక, నిర్మాతలు ఇలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాలు చేసి సక్సెస్ కొట్టాలి. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు వస్తుంది. తప్పకుండా చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.



వరుణ్ సందేశ్

'మా టీజర్‌ను విడుదల చేసిన త్రినాథరావు నక్కిన గారికి థాంక్స్. నేను ఆయనతో చేసిన 'ప్రియతమా నీవచట కుశలమా' అనే చిత్రం నాకు చాలా ఇష్టం. 'కానిస్టేబుల్' టీజర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాలుగు భాషల్లో ఈ మూవీ టీజర్ రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని వరుణ్ సందేశ్ చెప్పారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన హీరో వరుణ్ సందేశ్, నిర్మాత బలగం జగదీష్‌కి థాంక్స్' అని అన్నారు. 'హీరో వరుణ్ సందేశ్‌కు ఈ చిత్రం మంచి కమ్ బ్యాక్ అవుతుందని నా గట్టి నమ్మకం' అని నిర్మాత బలగం జగదీష్ చెప్పారు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టీమ్ ఇండియా చేజారింది. దశాబ్ద కాలంగా ఆసీస్‌పై తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత్.. కొత్త ఏడాదిని ఓటమితో మొదలెట్టింది. బుమ్రా లేని బౌలింగ్‌కు పస లేకపోవటంతో సవాల్‌తో కూడిన లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఆరు వికెట్ల తేడాతో సిడ్నీ టెస్టులో ఘన విజయం సాధించింది. 3-1తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని సొంతం చేసుకుంది.

సిరీస్ చేజారె..!

- బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆసీస్ సొంతం
- ఆరు వికెట్ల తేడాతో సిడ్నీలో ఘన విజయం

3-1తో భారత్‌పై కంగారూల సూపర్ విక్టరీ

నవతెలంగాణ-సిడ్నీ

ఆస్ట్రేలియా ఎట్టకేలకు సాధించింది. ఐసీసీ వన్డే, టెస్టు చాంపియన్‌గా కొనసాగుతున్న కంగారూలను సుమారు దశాబ్ద కాలంగా ఊరిస్తోన్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకుంది. సిడ్నీ టెస్టులో భారత్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా.. 3-1తో టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. 162 పరుగుల ఛేదనలో ఉస్మాన్ ఖవాజా (41, 45 బంతుల్లో 4 ఫోర్లు), ట్రావిశ్ హెడ్ (34 నాటౌట్, 38 బంతుల్లో 4 ఫోర్లు), బ్యూ వెబ్‌స్టర్ (39 నాటౌట్, 34 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. 27 ఓవర్లలోనే ఆసీస్ లాంఛనం ముగించింది. మ్యాచ్‌లో 10 వికెట్లు పడగొట్టిన ఆసీస్ పేసర్ స్కాట్ బొలాండ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఐదు టెస్టుల్లో 32 వికెట్లు పడగొట్టిన పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

అలవోకగా ఛేదన

162 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), శామ్ కాన్‌స్టాస్ (22, 17 బంతుల్లో 3 ఫోర్లు) దూకుడుగా ఆడారు. కాన్‌స్టాస్ కొత్త బంతిపై విరుచుకుపడ్డాడు. దీంతో ఆరుకు పైగా రన్‌రేట్‌తో ఆసీస్ పరుగులు పిండుకుంది. కాన్‌స్టాస్, మార్నస్ లబుషేన్ (6), స్టీవ్ స్మిత్ (4) వికెట్లతో యువ పేసర్ ప్రసిద్ కృష్ణ భారత శిబిరంలో కాస్త ఉత్సాహం రేపాడు. కానీ ట్రావిశ్ హెడ్ (34 నాటౌట్), బ్యూ వెబ్‌స్టర్ (39 నాటౌట్) భాగస్వామ్యం ఆసీస్‌ను ముందంజలో నిలిపింది. వెన్ను నొప్పితో రెండో రౌండ్ మధ్యాహ్నం నుంచి



మైదానంలో అడుగుపెట్టని కెప్టెన్ జశ్‌ప్రీత్ బుమ్రా.. ఆసీస్ ఛేదనలో బంతి అందుకోలేదు. దీంతో నాయకుడిగా పేస్ దళం ఆసీస్‌ను ఆశించిన స్థాయిలో ఇరకాటంలో పెట్టలేదు. హెడ్, వెబ్‌స్టర్ 53 బంతుల్లోనే 58 పరుగులు జోడించి లాంఛనం ముగించింది.

బొలాండ్ సిక్సర్

ఆసీస్ పేసర్ స్కాట్ బొలాండ్ (6/45) ఆరు వికెట్లు పడగొట్టాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 157 పరుగులకే కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోరు 141/6తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ చివరి నాలుగు వికెట్లను 16 పరుగులకే కోల్పోయింది. రవీంద్ర జడేజా (13, 45 బంతుల్లో 2 ఫోర్లు), వాషింగ్టన్ సుందర్ (12, 43 బంతుల్లో 1 ఫోర్) ప్రతిఘటించలేదు. వేగంగా పరుగులు చేయటంలోనూ విఫలం అయ్యారు. సిరాజ్ (4), బుమ్రా (0), ప్రసిద్ కృష్ణ (1 నాటౌట్) నుంచీ మెరుపులు లేవు. దీంతో 39.5 ఓవర్లలో భారత్ 157 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ నాలుగు పరుగుల ఆధిక్యంతో కలిపి.. ఆసీస్‌కు 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. విరాట్ కోహ్లి (6), జైస్వాల్ (22), రాహుల్ (13), జడేజా, నితీశ్ (4), సుందర్ నిరాశపరచగా.. రిషబ్ పంత్ (61) అర్ధ సెంచరీతో భారత్‌ను మెరుగైన స్థితిలో నిలిపిన సంగతి తెలిసిందే.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : 185/10

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 181/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : 157/10

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ : శామ్ కాన్‌స్టాస్ (సి) వాషింగ్టన్ (బి) ప్రసిద్ కృష్ణ 22, ఉస్మాన్ ఖవాజా (సి) పంత్ (బి) మహ్మద్ సిరాజ్ 41, మార్నస్ లబుషేన్ (సి) జైస్వాల్ (బి) ప్రసిద్ కృష్ణ 6, స్టీవ్ స్మిత్ (సి) జైస్వాల్ (బి) ప్రసిద్ కృష్ణ 4, ట్రావిశ్ హెడ్ నాటౌట్ 34, బ్యూ వెబ్‌స్టర్ నాటౌట్ 39, ఎక్స్‌ట్రాలు : 16, **మొత్తం : (27 ఓవర్లలో 4 వికెట్లకు) 162.**

వికెట్ల పతనం : 1-39, 2-52, 3-58, 4-104.

బౌలింగ్ : మహ్మద్ సిరాజ్ 12-1-69-1, ప్రసిద్ కృష్ణ 12-0-65-3, నితీశ్ కుమార్ రెడ్డి 2-0-10-0, వాషింగ్టన్ సుందర్ 1-0-11-0.

హైదరాబాద్‌కు ఊరట విజయం

అరుణాచల్‌పై 8 వికెట్లతో గెలుపు

అహ్మదాబాద్ : విజయ్ హజారే ట్రోఫీ (50 ఓవర్లు) నుంచి హైదరాబాద్ నిష్క్రమించింది. గ్రూప్-సిలో అగ్ర జట్లతో పోటీపడిన హైదరాబాద్ ఏడు మ్యాచుల్లో నాలుగు విజయాలు సాధించింది. గ్రూప్‌లో నాల్గో స్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించలేదు. గ్రూప్ దశలో ఆదివారం జరిగిన చివరి మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌పై హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ (5/32), అనికెత్ రెడ్డి (4/14) మాయజాలంతో తొలుత అరుణాచల్ 28.3 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని హైదరాబాద్ 12 ఓవర్లలోనే ఊదేసింది. తన్మయ్ (22), నితేశ్ (29 నాటౌట్), హిమతేజ (21 నాటౌట్) రాణించారు. ఇక గ్రూప్-బిలో నాలుగు విజయాలు సాధించిన ఆంధ్ర సైతం నాకౌట్‌కు అర్హత సాధించలేదు.



నేతి బీరకాయలో నెయ్యే !



వృత్తి విద్యలో కానరాని నిపుణత

- స్వల్పకాలిక కోర్సులతోనే సరి
- నిధులు ఉన్నా ఫలితం సున్నా
- శిక్షణ పొందినా లభించని ఉద్యోగాలు

న్యూఢిల్లీ : స్వాతంత్ర్యానంతరం భారత విద్యా విధానం ఎక్కువగా ఉన్నత విద్య పైనే దృష్టి సారించింది. వృత్తి విద్యకు పెద్దగా గుర్తింపు ఇవ్వలేదు. 2007-12కి సంబంధించిన 11వ పంచవర్ష ప్రణాళికతోనూ, ఆ తర్వాత వచ్చిన నేషనల్ స్కిల్స్ పాలసీలోనూ (2009), నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎన్‌ఎస్‌పీ 2015)లోనూ తిరిగి వృత్తి విద్యకు ప్రాధాన్యత లభించింది. 2022 నాటికి 40 కోట్ల మందికి శిక్షణ ఇవ్వాలని ఎన్‌ఎస్‌పీ 2015 లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే ఇటీవలి విధాన పత్రాలలో ఆ ప్రస్తావన కానరాలేదు.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై), దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డీడీయూజీకేవై), నేషనల్ అప్రెంటీస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్‌ఏపీఎస్) పథకాల ద్వారా వృత్తి విద్యా బోధనకు సంబంధించిన లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వం భావించింది. అయితే ఎన్ని లక్ష్యాలు నిర్దేశించుకున్నా, ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు పెట్టినా గత దశాబ్ద కాలంలో దేశంలో నైపుణ్యాభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. వృత్తి విద్యలో శిక్షణ అనేది రెండు రకాలుగా జరుగుతోంది. నిర్మాణపరంగా, సంస్థాగతంగా, ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్న శిక్షణ ఒక రకమైతే పాఠశాల వెలుపల ఇస్తున్న శిక్షణ మరో రకం.

స్వల్పకాలిక కోర్సుల వైపే మొగ్గు

ప్రభుత్వ పథకాల్లో కూడా స్వల్ప కాలిక శిక్షణే ఇచ్చారు. ఉదాహరణకు 2015-2023 మధ్య పీఎంకేవీవైలో 140.81 లక్షల మంది, జన్ శిక్షణ్ సంస్థాన్ (2018-2023)లో 2.96 లక్షల మంది, క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ (2018-2023)లో 5.11 లక్షల మంది స్వల్ప కాలిక శిక్షణే పొందారు. 2017-18లో 29 శాతం మంది ఒకేషనల్ ట్రైనీలు రెండు సంవత్సరాల శిక్షణ కోర్సుల్లో చేరారు. అయితే ఆ తర్వాత ఆరు సంవత్సరాల వ్యవధిలోనే వారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2023-24లో కోర్సుల్లో చేరిన వారి సంఖ్య 14.29 శాతానికి తగ్గింది. అదే సమయంలో ఆరు నెలల కంటే తక్కువ కాలవ్యవధి కలిగిన స్వల్పకాలిక కోర్సుల్లో చేరిన వారి సంఖ్య 22 శాతం నుండి 44 శాతానికి పెరిగింది. దీర్ఘకాలిక కోర్సులు పూర్తి చేసి నైపుణాన్ని పొందే కంటే స్వల్ప కాలిక కోర్సులు అభ్యసించి ఏదో ఒక సర్టిఫికెట్ పొందేందుకే ట్రైనీలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని దీనిని బట్టి అర్థమవుతోంది.

కోట్లు ఖర్చు చేసినా...

దేశంలో నైపుణ్యాభివృద్ధి కోర్సుల కాలవ్యవధి అత్యంత వేగంగా తగ్గిపోతోంది. కొన్ని సందర్భాల్లో ఈ కోర్సుల కాలపరిమితి కేవలం పది రోజులు మాత్రమే ఉంటోంది. 2011-12లో దేశంలో 96.4 శాతం మంది పదిహేను సంవత్సరాల కంటే తక్కువ కాలమే విద్యా సంస్థల్లో చదివారు. స్వల్ప కాలిక శిక్షణ కోర్సుల్లో పెరుగుదలను ఇది న వా చి స్తో ం ది. 2022-23లో వారి సంఖ్య 95.8 శాతానికి తగ్గిపోయింది.

శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ చాలా మందిలో సామర్థ్యం, నైపుణ్యం కన్పించడం లేదు. సరైన శిక్షణ పొందకపోవడం, దానిలో కూడా నాణ్యత లోపించడమే దీనికి కారణం. వృత్తిపరమైన శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో నిరుద్యోగ రేట్లు అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. సంస్థాగతంగా, సరైన పద్ధతిలో శిక్షణ తీసుకున్న వారిలో నిరుద్యోగ రేటు 17 శాతంగా

యువతలో నిరుద్యోగ రేటు

ఉంటే పాఠశాల వెలుపల, స్వయంగా, వంశపారంపర్యంగా శిక్షణ పొందిన వారిలో కేవలం 4 శాతం మాత్రమే ఉండడం గమనార్హం. యువతలో నిరుద్యోగ రేటు 17.5 శాతం గరిష్ట స్థాయి నుండి తగ్గినప్పటికీ అది ఇప్పటికీ రెండంకెల సంఖ్యగానే కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. యువతలో 2004-05లో నిరుద్యోగ రేటు 5.7 శాతం ఉండగా 2011-12లో 6.2 శాతం, 2017-18లో 17.5 శాతం, 2022-23లో 10 శాతం, 2023-24లో 10.2 శాతంగా నమోదైంది.

నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఏటా నాలుగు నుండి ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. అయితే శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగాలు లభించాయన్న దానిపై గణాంకాలేవీ అందుబాటులో లేవు.

సర్కారు కాకి లెక్కలు

పీఎంకేవీవై కార్యక్రమం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అది ఎక్కువగా స్వల్ప కాలిక శిక్షణ కార్యక్రమాలపై ఆధారపడడమే కాకుండా శిక్షణ పొందిన వారిలో ఉద్యోగాలు పొందుతున్న వారి సంఖ్యలో పెరుగుదల కన్పించడం లేదు. ఈ కోర్సుల్లో చేరి ఉద్యోగాలు సంపాదించుకున్న వారి సంఖ్యపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోంది. 54 శాతం మంది ఉపాధి పొందారని పీఎంకేవీవై చెబుతుంటే గణాకాలు మాత్రం 22.16 శాతం మందికే ఉద్యోగాలు వచ్చాయని స్పష్టం చేస్తున్నాయి. ఈ కోర్సుల కాల వ్యవధి 24 గంటలు లేదా మూడు రోజుల మాత్రమే ఉంటోంది. ప్రైవేటు సంస్థలు లేదా ఎన్‌ఎస్‌డీసీ అందజేసిన నిధులతో శిక్షణ ఇస్తున్న సంస్థలు ఈ కోర్సులను అందిస్తున్నాయి.

అప్రెంటీస్‌లు ఏరి?

2015లో ప్రారంభించిన పీఎంకేవీవై 1.0లో నియామకాల రేటు 18.4 శాతంగా ఉంది. పీఎంకేవీవై 2.0లో ఇది 23.4 శాతానికి పెరిగింది. అయితే పీఎంకేవీవై 3.0లో 10.1 శాతానికి పడిపోయింది. అయినప్పటికీ ఈ పథకానికి ప్రభుత్వ నిధులు అందుతూనే ఉన్నాయి. గత ఏడాది పీఎంకేవీవై 4.0 ప్రారంభం కాగా దానికి రూ.12,000 కోట్ల బడ్జెట్ కేటాయించారు. 2016లో ప్రారంభించిన నేషనల్ అప్రెంటీస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్‌ఏపీఎస్)కు రూ.10,000 కోట్ల బడ్జెట్ కేటాయించారు. 2020 నాటికి 50 లక్షల మంది అప్రెంటీస్‌లకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా 20 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. దీనికి కేటాయించిన నిధుల్లో రూ.650 కోట్లను 2017-2022 మధ్య రాష్ట్రాలకు పంపిణీ చేశారు. దేశంలోని మొత్తం కార్మికుల్లో అప్రెంటీస్‌ల సంఖ్య తక్కువగానే ఉంది. 2022-2023లో దేశంలో 57 కోట్ల మంది కార్మికులు ఉండగా వారిలో ఐదు లక్షల మంది మాత్రమే అప్రెంటీస్‌లు.

ఇదేం శిక్షణ ?

15-59 సంవత్సరాల మధ్య వయసున్న వారిలో వృత్తి విద్యకు సంబంధించిన శిక్షణ పొందిన వారి వివరాలను పరిశీలిస్తే...2004-05లో 2.4 శాతం మంది సంస్థాగతంగా, ఓ పద్ధతి ప్రకారం శిక్షణ పొందారు. వంశపారంపర్యంగా శిక్షణ తీసుకున్న వారు 4.4 శాతం మంది కాగా సొంతంగా 3.9 శాతం మంది వృత్తి విద్యను పొందారు. ఉద్యోగాల్లో ఉండి వృత్తిపరంగా నైపుణ్యత పొందిన వారు ఎవరూ లేరు. అసలు శిక్షణే పొందని వారు 87.8 శాతం మంది ఉండడం గమనార్హం. 2023-24లో ఈ సంఖ్య వరుసగా 4.1 శాతం, 11.6 శాతం, 7.1 శాతం, 9.3 శాతం, 65.3 శాతంగా నమోదైంది. ఉద్యోగాల్లో ఉంటూ శిక్షణ పొందిన వారి సంఖ్య సున్నా శాతం నుండి 9.3 శాతానికి పెరగడం వెనుక ఓ రహస్యం ఉంది. అదేమిటంటే వీరందరికీ ఆయా యాజమాన్యాలు ఒక రోజు నుండి ఓ వారం వరకూ శిక్షణ ఇచ్చి మమ అనిపించాయి. మొత్తంగా చూస్తే వీరిలో చాలా మంది 24 గంటల శిక్షణ కూడా పొందలేదు.

పరభాషను నేర్చుకోండి

- మన భాషను గౌరవించాలి : ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి
- జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పరభాషను నేర్చుకుంటూనే మన భాషను గౌరవించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో పాల్గొనడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అనీ, దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మరిచిపోవద్దని సూచించారు.

తెలుగు భాషను గౌరవిస్తూ తమ ప్రభుత్వం జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతికి సహకరించాలని కోరారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 డెవలప్‌మెంట్ ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

వివిధ దేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడంపట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలున్నాయనీ, తెలుగు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. "రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి... సాంకేతిక నైపుణ్యాన్ని అందించారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఆ ఐటీ, సాంకేతిక నైపుణ్యం ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో.. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువారే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

నవతెలంగాణ మిషన్ ఆపరేటర్ బోళ్ల. శేఖర్‌కి మాతృవియోగం



(ఫైల్)

హైదరాబాద్: నవతెలంగాణ ప్రింటింగ్ మిషన్ ఆపరేటర్ బోళ్ల.శేఖర్ తల్లి బోళ్ల. బాలమ్మ(72) కన్నుమూశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని హస్మత్‌పూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. బాలమ్మ మృతికి నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్, సీజీఎం ప్రభాకర్, న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్, జనరల్ మేనేజర్ రఘు, నవతెలంగాణ సిబ్బంది సంతాపం తెలిపారు.

తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, భారతీయ సంస్కృతిని కాపాడాలని కోరారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ విలువలను పెంపొందించే విధంగా పుస్తకాల రూపకల్పనలో తపస్



భాగస్వామ్యాన్ని పెంచాలని కోరారు. 317 జీవో పరిష్కారం కోసం, జీతాల కోసం, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంలో తన వంతు ప్రయత్నం చేస్తామంటూ బండి సంజయ్ హామీ ఇచ్చారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాథపురం గ్రామంలో రూ. 8.40కోట్లతో నిర్మించే మూడు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో కరెంటు సమస్యలు తలెత్తకుండా మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఇంటికో ఉద్యోగం, దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తామని బీఆర్‌ఎస్ మోసపూరితమైన మాటలు చెప్పి అవినీతి అక్రమాలతో కడుపు నింపుకున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపునే ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల్లో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసినట్టు తెలిపారు. రూ. 2లక్షలలోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేసామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు. వ్యవసాయానికి యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసాను జనవరి 26న పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పీడీసీఎల్ చైర్మెన్ వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యంకు సీఎం నివాళి



నవతెలంగాణ-కాప్రా, చర్లపల్లి

ఇటీవల మరణించిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకులు మన్నె సుబ్రమణ్యంకు సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం హైదరాబాద్ చక్రిపురం కాలనీలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో కుటుంబ సభ్యులు నిర్వహించిన మన్నె సుబ్రమణ్యం పెద్దకర్మలో సీఎం పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మన్నె సుబ్రమణ్యం చిత్రపటానికి నివాళులర్పించి ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సుబ్రమణ్యం చేసిన సేవా కార్యక్రమాలు, ఆయన జ్ఞాపకాలను భారీ స్క్రీన్‌లపై ప్రదర్శించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు విజయ ముదిరాజ్, పలువురు పాత్రికేయులు మన్నె సుబ్రమణ్యం పెద్దకర్మలో పాల్గొని సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రులు మండవ వెంకటేశ్వరరావు, సముద్రాల వేణుగోపాల చారి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, టీటీడీ పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మందముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు టీజీకే మూర్తి, రాములు యాదవ్, రాంబాబు, నీరుకొండ సతీష్ బాబు నివాళులు అర్పించారు.

పీఆర్టీయూటీఎస్ డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూటీఎస్) నూతన సంవత్సరం డైరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఆవిష్కరించారని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి వెంకట్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శులు బీరెల్లి కమలాకర్‌రావు, గుండు లక్ష్మణ్, బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కర్రెగుట్టపై ప్రమాదవశాత్తు పేలిన బాంబు

- యువకుని ఎడమ కాలికి గాయం
- దోలి సాయంతో మోసి 108 వాహనంలో తరలింపు

నవతెలంగాణ-వెంకటాపురం



మావోయిస్టులు అమర్చిన బాంబు ప్రమాదవశాత్తు పేలి వ్యక్తికి గాయాలైన ఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం పరిధి కర్రెగుట్ట సమీపంలోని డోలీ-చెలిమల అటవీ ప్రాంతంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పగూడెం గ్రామానికి చెందిన సమ్మయ్య, పెదబాబు, అంకన్న గూడెం గ్రామానికి చెందిన నవీన్ ఆదివారం వీరభద్రవరం సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతం కర్రెగుట్టల సమీపంలోకి వంట చెరుకు కోసం వెళ్లారు. అదే క్రమంలో గుట్టపై అమర్చిన ప్రెషర్ బాంబుపై నవీన్ ఎడమ కాలు వేయడంతో బాంబు పేలింది. ఈ ఘటనలో యువకుని కాలికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ఇద్దరు వ్యక్తులు డోలి సాయంతో తరలించారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం నవీన్‌ను ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్

- 7.31 శాతం నిధులతోనే సరిపెట్టిన ప్రభుత్వం
- వచ్చే బడ్జెట్‌లోనైనా హామీ నెరవేరుతుందా..?
- తక్కువ సమయంలో డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ
- ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్
- సమీకృత గురుకులాలకు సర్కారు శ్రీకారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. కానీ ఆచరణలో మాత్రం 2024-25లో బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,292 (7.31 శాతం) కోట్లు మాత్రమే కేటాయించింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు ప్రతిపాదించింది. అంటే బీఆర్‌ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం 0.44 శాతం నిధులను తగ్గించడం గమనార్హం. అంకెల్లో చూసినా బీఆర్‌ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.97 కోట్లు తగ్గించింది. 2023-24 బడ్జెట్‌లో విద్యకు రూ.19,051.25 (6.56 శాతం) కోట్లు కేటాయించింది. అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం కంటే 2024-25 బడ్జెట్‌లో రూ.2,241 కోట్లు అదనంగా ప్రతిపాదించింది. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా 15 శాతం నిధులైనా ప్రస్తుతానికి కేటాయించాలి. కానీ అందులో సగం కూడా కేటాయించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 15 శాతం అయితే రూ.43,673.85 కోట్లు, 10 శాతం అయితే రూ.29,115.9 కోట్లు కేటాయించాలి. రాబోయే 2025-26 బడ్జెట్‌లోనైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయిస్తుందేమో చూడాలి. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో అందుకోసం రూ.500 కోట్లు ప్రతిపాదించింది. ఇప్పటి వరకు దాని అమలు కోసం ఎలాంటి కార్యాచరణను చేపట్టలేదు.

తక్కువ సమయంలో ఉపాధ్యాయ నియామకాలు

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో నియామకాలను చేపట్టింది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి బీఆర్‌ఎస్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను గతేడాది ఫిబ్రవరి 29న విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. సెప్టెంబర్ 30న డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. అక్టోబర్ రెండు నుంచి ఐదో తేదీ వరకు అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనను విద్యాశాఖ అధికారులు చేపట్టారు. అదేనెల తొమ్మిదిన 10,006 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందించారు. పదో తేదీన డీఈవో కార్యాలయాల్లో వారు రిపోర్టు చేశారు. కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల 1,056 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదు. ఇంకోవైపు పెండింగ్‌లో ఉన్న 21,419 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 37,406 మంది టీచర్లు, 2,757 మంది మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.



ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్

రాష్ట్రంలో ప్రతి ఏటా సమస్యలతోనే ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతాయి. కానీ కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలు తెరిచే నాటికి బల్లలు, కుర్చీలు, తలుపుల మరమ్మతులు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదుల విద్యుదీకరణ, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లు ఖర్చు చేసింది. ఏండ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.

పాఠశాలల్లో పారిశుద్ధ నిర్వహణ, పచ్చదనం పెంపు, మొక్కల సంరక్షణకు సింగరేణి కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద రూ.136 కోట్లు కేటాయించింది. దీంతో పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకనుగుణంగా నిర్వహణ గ్రాంట్‌ను ఇస్తున్నది. ఇంకోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నది.

వీసీల నియామకం

విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. వర్సిటీలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు వీలుగా సమర్థులైన వారిని విశ్వ విద్యాలయాలకు వైస్ చాన్సలర్లు (వీసీ)గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. విశ్వవిద్యాలయాల చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వీసీలు భేటీ అయ్యారు. విశ్వ విద్యాలయాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది శాశ్వత నియామకాల కోసం ప్రభుత్వం సమాలోచన చేస్తున్నది.

సమీకృత గురుకులాల ఏర్పాటు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతిగృహాలు వేర్వేరు చోట్ల అద్దె, పురాతన భవనాల్లో కొనసాగుతున్నాయి. వాటన్నింటిని ఒకే చోటకు చేర్చి 20 నుంచి 25 ఎకరాల్లో నూతన భవనాలతో సమీకృత గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. రాష్ట్రంలోని వంద నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తుండడం గమనార్హం. గతేడాది అక్టోబరు 11న కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల శంకుస్థాపన చేశారు. పురాతన కోర్సులు, సర్టిఫికెట్లకే పరిమితమైన రాష్ట్రంలోని 65 ఐటీఐలను రూ.2,106 కోట్ల వ్యయంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) ప్రభుత్వం మార్చింది. అకడమిక్ కోర్సులు, పరిశ్రమల అవసరాల మధ్య అంతరాన్ని పూడ్చడమే లక్ష్యంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ప్రారంభించింది.

ప్రపంచవ్యాప్తంగా ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు బోధించేలా ఇది ఉండాలని భావిస్తున్నది. దానికి తగినట్టు సిలబస్ రూపొందించాలనే ఉద్దేశంతో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విజయవంతంగా పరిశ్రమలు నడుపుతున్న ప్రముఖులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీలో భాగస్వాములను చేశారు.

వ్యాపారంగా మారిన జర్నలిజం

- పత్రికా స్వేచ్ఛ అంటే.. జర్నలిస్టుల స్వేచ్ఛ మాత్రమే
- యాజమాన్యాలు ప్రభుత్వాలకు తొత్తులుగా మారాయి
- మానికొండ చలపతిరావు నేటితరం జర్నలిస్టులకు ఆదర్శం : ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్. వినయకుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"నేటి ఆధునిక సమాజంలో జర్నలిజం వ్యాపార వస్తువుగా మారింది. యాజమాన్యాలు ప్రభుత్వాలకు తొత్తులుగా మారాయి. పత్రికా స్వేచ్ఛ అంటే... యజమానుల స్వేచ్ఛ కాదు... జర్నలిస్టుల స్వేచ్ఛ మాత్రమే. ప్రతీ వార్తను లాభ నష్టాల కోణంలోనే చూస్తున్నారు. ఈ విధానం సమాజానికి శ్రేయష్కరం కాదు. ఇలాంటి సంక్లిష్ట సమయంలో జర్నలిస్టు పితామహులు మానికొండ చలపతిరావును నేటి తరం పాత్రికేయులు ఆదర్శంగా తీసుకుని వృత్తిలో రాణించాలి" అని ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్.వినయకుమార్ ఆకాంక్షించారు. 'భారతీయ జర్నలిజం ధృవతార' పేరుతో మానికొండ చలపతిరావు గురించి సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన పుస్తక పరిచయ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వినయకుమార్ హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యానికి పూర్వం జర్నలిజం ఎలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కుందో ప్రస్తుతం అలాంటి పరిస్థితులే పునరావృతమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిజంలో మోనోపొలిజం వృత్తి విలువల్ని దిగజార్చుతున్నదని వ్యాఖ్యానించారు. భారతీయ పత్రికా రంగంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లాంటి సంస్థలు ఆ దిశగా వేసిన అడుగులను మొదట్లో నెహ్రూ అడ్డుకున్నప్పటికీ, తర్వాత కాలంలో ఆపలేక పోయారని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే తరహా విధానాన్ని అన్ని పత్రికలు, చానళ్లు అమలు చేస్తున్నాయని అన్నారు. ఇంటర్వ్యూలు మొదలుకుని, వార్తా కథనాల వరకు అంతా వ్యాపారంగా మారిందని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన వాట్సప్, ఫేస్‌బుక్ తదితర డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంలు ఇష్టా రాజ్యాంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. నెహ్రూనుంచి మొదలుకుని ప్రణయ్‌రాయ్ వరకు ఎవరిని వదలకుండా తప్పుడు కథనాలు వ్యాపింపజేస్తున్నాయని వివరించారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుత సంక్షోభ తరుణంలో చలపతిరావు లాంటి గొప్ప జర్నలిస్టును నేటి తరానికి పరిచయం చేస్తూ తీసుకొచ్చిన పుస్తకాన్ని అందరూ చదవాలని సూచించారు. జర్నలిస్టులకు ప్రెస్‌కౌన్సిల్ ఏర్పాటు, వేజ్‌బోర్డు అమలు, వర్కింగ్ జర్నలిస్టు యాక్ట్ తదితర హక్కుల సాధనలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులుగా చలపతిరావు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. నెహ్రూతో ఎంతో సన్నిహితంగా ఉన్నా విధానపరంగా అనేక విషయాల్లో విభేదించారని అన్నారు. చివరి వరకు జర్నలిస్టుగా కొనసాగిన ఆయన పద్మ విభూషణ్‌ను కూడా తిరస్కరించారని గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ చలపతిరావును కొలవడానికి లేదా తూయడానికి ఎవరి వద్దా తూనిక రాళ్లు లేవని, ఆయన నెహ్రూను మించిన వారని కొనియాడారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ తెలుగు వాడిగా ఆయన భారతీయ జర్నలిజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అంది వచ్చిన ఎన్నో అవకాశాలను తృణపాయంగా త్యజించి చివరి వరకు నిరాడంబరంగా జీవించారని అన్నారు. పుస్తక రచయిత అమరయ్య మాట్లాడుతూ విపరీతంగా పుస్తకాలు చదివిన ప్రపంచ ప్రముఖులు ఇద్దరే ఇద్దరని, వారిలో బ్రిటన్ మాజీ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఒకరు కాగా రెండో వ్యక్తి మన తెలుగువాడు, జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావేనని వివరించారు. నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఏ.జే), హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జి.వల్లీశ్వర్, నందిరాజు రాధాకృష్ణ, వలేటి గోపిచంద్, తాడి ప్రకాశ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ నడుస్తున్నదని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారంటీలపై రాష్ట్ర ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. క్యాబినెట్ మీటింగ్‌లో రైతు భరోసా కింద రూ.15 వేలు ఇవ్వడంపై స్పష్టత లేదన్నారు. రూ.4 వేలు పింఛన్‌ను విస్మరించడం, యువతకు రూ.4 వేల నిరుద్యోగ భృతిపై మాట్లాడకపోవడం బాధాకరమని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌ను వెయ్యి ఏండ్లు జైళ్లో పెట్టినా తప్పులేదంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ కేసులను ఎందుకు బయటపెట్టడం లేదని విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లలో కమిషన్లపై విచారణ ఏమైందని నిలదీశారు. తాను చెప్పిన అంశాలపై ఒక్కదానిపైనా ప్రభుత్వం విచారణకు ఆదేశించకపోవడం, సీఎం స్పందించకపోవడం దారుణమన్నారు. హెటిరో సంస్థ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? దాని వెనుక ఉన్న మతలబు ఏంటి? అని నిలదీశారు. ట్రస్టుకు బ్రాండ్ ద్వారా హెటిరో సంస్థతో డబ్బులు ఇప్పించిన మాట వాస్తమేనా? అని అడిగారు. సివిల్ సప్లరు శాఖలో అవినీతిని ఆధారాలతో సహాయ బయటపెట్టినా, సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసినా దానిపై ఇప్పటికీ విచారణ చేయించలేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించడం లేదంటే అవినీతి జరిగినట్టేనన్నారు. అమృత్ టెండర్లలోనూ అవినీతి జరిగిందని చెప్పారు. దానిపై విచారణ చేయించకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని నిలదీశారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫేక్ బ్యాంకు గ్యారెంటీ హామీపై విచారణ ఎందుకు చేయించలేదు? అని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగం కాదా? అని నిలదీశారు. ప్రభుత్వంలో మంత్రి ఉన్న వ్యక్తి కంపెనీకి రూ.1300 కోట్ల కాంట్రాక్టు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమనీ, అధికార దుర్వినియోగమేనని అని నొక్కి చెప్పారు. సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్ లిఫ్ట్ టెండర్లు గోల్ మాల్ సంగతేంటి అని నిలదీశారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లిపోరాడుతామనీ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు.

సీఎంఆర్ కాలేజీ ఘటనలో ఇద్దరి అరెస్ట్

- ఏడుగురిపై కేసు నమోదు
- పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు
- ఏ7గా సీఎంఆర్ కళాశాల చైర్మెన్ చామకూర గోపాల్ రెడ్డి

నవతెలంగాణ -మేడ్చల్

సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్‌లోని బాత్ రూమ్ వీడియోల ఘటనను మేడ్చల్ పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఏడుగురిపై కేసు నమోదు చేశారు. విద్యార్థినుల హాస్టల్ గదిలోని బాత్రూంలో స్నానాలు చేస్తుండగా కెమెరాలతో రికార్డు చేసేందుకు, చూసేందుకు ప్రయత్నించామని నిందితులు నందకిషోర్(ఏ1), గోవింద్ కుమార్ (ఏ2) విచారణలో ఒప్పుకోవడం తో వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడుగురిపై పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బీహార్‌కు చెందిన నందకిషోర్, గోవింద్ కుమార్, హాస్టల్ నిర్వాహకులు కేవీ ధనలక్ష్మి, అల్లం ప్రీతిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వరాహభట్ల అనంత నారాయణ, కళాశాల డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. కళాశాల చైర్మెన్ చామకూర గోపాల్‌రెడ్డిపై కూడా కేసు నమోదు చేశారు. నందకుమార్ (20)ను ఏ1గా, గోవింద్ కుమార్ (20) ఏ2గా చేర్చినట్టు డీసీపీ తెలిపారు. వార్డెన్లు కెవి.ధనలక్ష్మి, అల్లం ప్రీతిరెడ్డికి విషయం తెలిసినప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకు వారిపైనా కేసు నమోదు చేసినట్టు చెప్పారు. సంఘటన వివరాలను బహిర్గతం చేయొద్దంటూ వార్డెన్లపై ఒత్తిడి తెచ్చిన ప్రిన్సిపాల్ వరాహభట్ల అనంతనారాయణ, డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, కళాశాల చైర్మెన్ చామకూర గోపాల్‌రెడ్డిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.



కేశపట్నంలో కార్డెన్ సెర్చ్

- రూ.2 లక్షల కలప చెక్కలు, దుంగలు స్వాధీనం
- అటవీ శాఖ అధికారులు, వాహనంపై స్థానికుల దాడి
- అధికారికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-ఇచ్చోడ

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కేశపట్నం గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆదివారం తెల్లవారుజామున ఫారెస్ట్ అధికారులు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇండ్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న టేకు కలప చెక్కలు, దుంగలను స్వాధీనం చేసుకున్న సమయంలో అటవీశాఖ అధికారులపై, వాహనాలపై స్థానికులు రాళ్లతో దాడి చేశారు. దాంతో అటవీశాఖ అధికారికి స్వల్పగాయలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న సీఐ భీమేష్, ఎస్ఐ తిరుపతి పోలీసు బలగాలతో గ్రామానికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం మేరకు కలప చెక్కలు, దుంగలు స్వాధీనం చేసుకొని, ఇచ్చోడ మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఈ కలప విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని కేటీఆర్ ఎఫ్‌డీఓ రేవంత్‌చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ పాండురంగ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అటవీ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడుల నియంత్రణ చట్టం తేవాలి

మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్

- తుక్కుగూడ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిపై దాడి అమానుషం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మూక దాడులు, మతం పేరిట జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలని మానవ హక్కుల వేదిక నిజనిర్ధారణ కమిట ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోషల్ మీడియాలో వచ్చే మతోన్మాద పోస్టులపై పోలీసులు తక్షణం స్పందించి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయులు రాములు మీద మతోన్మాదులు చేసిన మూకదాడిని కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై ఆదివారం కమిటీ క్షేత్రస్థాయి విచారణ జరిపింది. మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, ఉపాధ్యక్షులు బాలరాజు, వరంగల్ యూనిట్ ప్రధాన కార్యదర్శి దిలీప్, హనుమాన్ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా నుంచి నరసింహ, జంగయ్య, హైదరాబాద్ యూనిట్ ప్రెసిడెంట్ సురేష్‌బాబు, వెంకట్ నారాయణ, రోహిత్, సంజీవ్ తదితరులు ఈ విచారణా కమిటీలో ఉన్నారు. గతేడాది డిసెంబర్ 23న తుక్కుగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని కాలితో తన్నారంటూ తప్పుడు సమాచారాన్ని హిందుత్వ వాదులు తమ వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేశారని వివరించారు. అయ్యప్ప మాల ధరించిన వ్యక్తులు పాఠశాలకి వెళ్లి, జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ, ప్రధానోపాధ్యాయుడిని బట్టలు చిరిగేలా కొట్టి, మాల వేసుకున్న విద్యార్థి కాళ్ళు మొక్కించారని తెలిపారు. దానితో పాటు దాడికి వచ్చిన అయ్యప్పలందరి కాళ్లు మొక్కాలని ఒత్తిడి చేశారని చెప్పారు. ఓ చిన్న విషయానికి మతం రంగు పులిమి, భౌతిక దాడి చేసి, పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిని అవమానించి, దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని తమ కమిటీ ఖండిస్తుందని తెలిపారు. ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అయినా నిందితులను పోలీసులు ఇంకా అరెస్టు చేయకపోవడం తప్పుడు సంకేతాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఇలాంటి ఘటనల్లో పోలీసులు తక్షణం స్పందించాలని కోరారు. ప్రజలు ఇలాంటి రెచ్చగొట్టే సోషల్ మీడియా మెసేజీల్లో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రభావితం అవ్వడం మానుకోవాలని సూచించారు.

త్వరలోనే రెండో విడత కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ

- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని గీత కార్మికులకు త్వరలోనే రెండో విడత కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొదటి విడతగా 15 వేల మంది గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చి కిట్లను పంపిణీ చేశామనీ, తాజాగా మరో 10 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తామన్నారు. చెట్టు ఎక్కినప్పుడు గీతా కార్మికులు ప్రమాదాలకు గురికాకూడదనే సదుద్దేశంతో రూపొందించిన రక్షణ కవచాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. గతేడాది జులై 14 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడా లో కాటమయ్య రక్షణ కవచం లైవ్ డేమో చూసి గీతా కార్మికులకు ఈ కాటమయ్య రక్షణ కవచాల పంపిణీని ప్రారంభించారని గుర్తు చేశారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
సోమవారం | జనవరి 06, 2025 | www.navatelangana.com

సబితమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సబితమ్మను కలిసిన వారిలో ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్ధగోని వెంకటేష్ గౌడ్, సంతోష్ కుమార్, శివకుమార్ గౌడ్, శివ నాయక్ తదితరులు ఉన్నారు.



హాసిని కర్ణాటక సంగీత ప్రదర్శన

నవతెలంగాణ-సిటీబ్యూరో

సాన్ డియాగో, కాలిఫోర్నియాలో నివసిస్తున్న తెలుగు కుటుంబానికి చెందిన 15 ఏండ్ల హాసిని భట్టిప్రోలు ఆదివారం హైదరాబాద్‌లో తన మొదటి కర్ణాటక సంగీత ప్రదర్శనను ఇచ్చారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు సమక్షములో జరిగిన ఈ కార్యక్రమంలో, హాసిని తాత, సిగ్నిటి టెక్నాలజీస్ మాజీ చైర్మెన్ సి.వి.సుబ్రహ్మణ్యం, ఆమె అమ్మమ్మ రాజేశ్వరి చక్కిలం, తల్లిదండ్రులు పద్మజ-పవన్ భట్టిప్రోలు, తాతగారు భట్టిప్రోలు హనుమంతరావు సహ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.



కురుమలు రాజకీయంగా ఎదగాలి



- ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ
- కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - మీర్‌పేట్

కురుమలు రాజకీయంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందుతారని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ అన్నారు. జిల్లెలగూడలో ఓ కన్వెన్షన్ హాల్లో కురుమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దాల దశరథ ఆధ్వర్యంలో కురుమ సంఘం 2025 వార్షిక క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ హాజరై మాట్లాడారు. కురుమలు రాజకీయంగా చాలా వెనకబడి ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాలన, ప్రజా ప్రతినిధులుగా కూడా తక్కువగా ఉన్నారని చెప్పారు. అందుకే కురుమల జనాభాకు తగ్గట్టుగా రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కురుమలు అందరూ ఐక్యమత్యంతో ఒక్కటిగా ఉండాలని కోరారు. రాబోయేది మొత్తం ఎన్నికల సమయం అని, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లల్లో పోటీ చేసి గెలిచి కురుమ సత్తా చాటలని సూచించారు. కేవలం కురుమలతోనే కాకుండా గ్రామాలల్లో అన్ని కులస్తులతో కలిసి మెలసి ఉన్నపుడే అందరు మనల్ని గుర్తిస్తారని పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దాల దశరథ ఏర్పాటు చేసిన 2025వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండారు నారాయణ, ఉపాధ్యక్షులు వస్పరి శంకర్, హాస్టల్ చైర్మెన్ కొలుకుల నర్సింహ, గొర్ల కాపార్ల సంఘం జిల్లా అధ్యక్షులు కిష్టగోని సదానందం, సంఘం నాయకులు సిద్దాల బాలప్ప, సిద్దాల శ్రీశైలం, మీర్ పేట కార్పోరేషన్ అధ్యక్షులు దేవరింటి వెంకటేష్, అచ్చిని యాదగిరి, సిద్దాల జగదీశ్, పద్మశ్రీ, రేణుక, మేకల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ మెగా డ్రీమ్ సిటీ కాలనీలో చేపట్టిన తాగునీటి పైప్ లైన్ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆదివారం కార్పొరేటర్ బండారి మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ ఆర్‌విఆర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆదివారం స్థానిక కార్పొరేటర్ ముత్యాల లలిత కృష్ణతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. త్వరగా పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ ముత్యాల లలిత కృష్ణ, నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, తిరుమల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మేయర్..



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి..స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరి సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. కేవలం ఈ ఐదు సంవత్సరాలలో ఈ డివిజన్‌కి సుమారు రూ.4 నుండి రూ.5కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం, నాయకులు మనోహర్, శివ, గిరి ముదిరాజ్, భాను, కాలనీ వాసులు కృష్ణంరాజు, వెంకట్ రావు, శశిధర్ రావు, జగదీష్ చారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి

లూయిస్ బ్రెయిలీ విగ్రహా ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దారుల్‌షిఫా ప్రభుత్వ అంధుల బాలుర పాఠశాలలో 216వ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలతో పాటు ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ.వి. నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సభను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. పూర్వ విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని సేకరించి పిల్లలకు ప్రేరణ కల్పించాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తనను సంప్రదించవచ్చునని, యాజమాన్యానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్.రోహిణి, బహదూర్‌పూర జోన్ డిప్యూటీ ఈవో పౌమ్యా నాయక్, బహదూర్‌పూర-1 డిప్యూటీ ఐవోఎస్‌లు హరి నారాయణ, ఖలీల్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలు మంగ, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విగ్రహ దాత రామరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

డీఈవో ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా సహాధ్యక్షుడు, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, కోశాధికారి ఎస్‌డీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, పబ్లిక్ సెక్రటరీ ఫెరోస్ అహ్మద్, ఈసీ మెంబర్లు ప్రియాదేవ్ ఠాకూర్, ముజాహిద్ అలీ, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈవో ఆఫీస్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డీఈవో రోహిణి, ఏడీ బి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీ బి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, అధ్యక్ష, కార్యదర్శులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఎం.భాస్కర్ బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మధుకర్, అల్తాఫ్, యుగేందర్, సుదర్శన్, రమేష్, సూర్య, అరుణ, లావణ్య, అనురాధ, సీపీ రెడ్డి, జేమ్స్, మంజు, అజ్మత్, సోహైల్, ఫయాజ్, రేణుక, శశిరత్న, హేమావతి, శ్రీధర్, నర్సింహ, రాణి, శ్రీధర్, గిరిజ, సురేష్, ఇమ్రాన్, దేవీప్రసాద్, మీర్జా, రమేష్, విజయ్ కుమార్, పి.అనిల్, జునైద్ ఖురేషి, కృష్ణ, గౌసియా, వనజ శివ జ్యోతి, జంబయ్య, లక్ష్మీపతి, చైతన్య, పరమేష్, పూర్ణిమ, కనిలకర్ణి, రవి, మధు, సర్ఫరాజ్, లక్ష్మి రోషన్, సునీత, శేషిక, లత, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



కంప్యూటర్లు, ఐపాడ్‌కు అతుక్కుపోతున్న పిల్లలు

- ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా
- సీ సా స్పేసెస్‌తో భాగస్వామ్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

"ఇప్పుడు పిల్లలంతా కంప్యూటర్లకు, ఐపాడ్‌కు అతుక్కుపోతున్నారు.. అన్నం తినేటప్పుడు ఐపాడ్ చేతిలో లేకుంటే వారికి ముద్ద దిగడం లేదు. ఒక తల్లిగా నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాను. అయితే పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం, మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన వాతావరణంలో చదువు అనేది ఎంతో ముఖ్యం. శ్రీజ కొణిదెల, స్వాతి గునుపాటి ఏర్పాటు చేసిన సీ సా స్పేసెస్‌లో ఇప్పుడు నేను భాగస్వామురాలిని అవుతున్నాను. చిన్నారులకు ఒక సరైన దిశా నిర్దేశం చూపే అద్భుతమైన ప్రాంతం ఇది" అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 10 ఏడాది కిందట సినీనటుడు చిరంజీవి కుమార్తె శ్రీజ కొణిదెల, సహ భాగస్వామి స్వాతి గునుపాటి ఆధ్వర్యంలో సీ సా స్పేసెస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించారు. ఏడాది నుంచి 12 ఏండ్ల చిన్నారుల వరకు వారి ఆరోగ్యం, చదువు, నడవడికలపై దృష్టి పెట్టేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నుంచి ఇక్కడికి వచ్చే చిన్నారులకు ఫిట్‌నెస్, ఆరోగ్యం విషయంలో తాను సీ సాతో భాగస్వామురాలినై పిల్లలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్టు సానియా మీర్జా తెలిపారు. ఆటలే కాకుండా ఆరోగ్యానికి కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ఇక్కడ ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దినట్టు తెలిపారు. హైదరాబాద్ ఒక టాడ్లర్ సిటీగా మారనుందన్నారు. 2025లో తాను తీసుకున్న నిర్ణయాల్లో ఇది ఒకటనీ, కొత్తగా మార్పు లేవనీ, ప్రతి ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సీ సా ఫౌండర్ స్వాతి గునుపాటి మాట్లాడుతూ పెరేంట్స్ కోసం కెఫే ఏర్పాటు చేశామనీ, ఏడాది వయసున్న పిల్లల నుంచి టీనేజర్ల వరకు ఇక్కడ అవకాశం కల్పిస్తున్నట్టు తెలి3పారు. కో-ఫౌండర్ శ్రీజ కొణిదెల మాట్లాడుతూ సానియా మీర్జా పిల్లలను తన క్రీడల ద్వారా మరింత ప్రభావితం చేయనుందన్నారు. ఈ కేంద్రాన్ని వ్యాపారంలా కాకుండా, చిన్నారులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు రోల్‌మాడల్ అనీ, పిల్లలను తీసుకుని ఇక్కడికి వస్తే, పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తున్నారన్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఇక్కడ తమ పని తాము చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. త్వరలోనే దీన్ని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో విస్తరిస్తామని పేర్కొన్నారు.



నిలోఫర్ హాస్పిటల్ వద్ద అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని నిలోఫర్ హాస్పిటల్ వద్ద ఉన్న అనాథలు, రోగులకు రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రజా హాస్పిటల్ కార్పొరేట్ జీఎం అజయ్ కుమార్ గౌడ్, సినీ రచయిత శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మెన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిలోఫర్ హాస్పిటల్ దగ్గర పేదలకు ఉచితంగా ఫుడ్ పంపిణీ చేశారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను పదేండ్లుగా ఈ ఫౌండేషన్ కొనసాగిస్తోంది. ఓల్డేజ్ హెూమ్‌కు ఐదేండ్లుగా, పేద ప్రజలకు అన్ని విధాలుగా సేవ చేస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, చైతన్య, రాజు, పీఆర్వో లక్ష్మణ్, పూజ, తదితరులు పాల్గొన్నారు.

జీ స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హయత్‌నగర్

జీ స్కూల్ 11వ వార్షికోత్స వం వేడుకలను ఆదివారం హయత్‌నగర్‌లో ఘనంగా నిర్వ హించారు. పాఠశాల నిర్వాహ కులు విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్టు, ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ గ్రౌండ్ ఏర్పాటు చేసి అన్ని రకాల హంగులతో నిర్మించినట్లు డైరెక్టర్ అనంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది టైమ్స్ నౌ నిర్వహించిన సర్వేలో జీ స్కూల్‌కు రెండో బహుమతి లభించిందని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కె.విజయానంద యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సన్మానించిన రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షులు యల్లావుల చక్రధర్ యాదవ్.

నవతెలంగాణ-సిటీబ్యూరో

యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్ సూర్య వంశీ కాలనీ, లక్ష్మారెడ్డి పాలెంలో ఉన్న చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ నుండి ఏర్పుల ఆనంద్ అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఫౌండేషన్ నుండి ఆనంద్ వెళ్లిపోయాడని నిర్వాహకులు హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతను ఇదివరకు కూడా ఇలాగే ఇతర ఫౌండేషన్లలో ఉంచి బాలల సంక్షేమ సమితి ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పిస్తుండగా ఇలాగే పారిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజీపురం గ్రామానికి చెందిన ఏర్పుల రంగయ్య అతన్ని దత్తత తీసుకున్నాడు. ఏర్పుల ఆనంద్‌కు మతిస్థిమితం లేదని భావించి.. అతన్ని బాలల సంక్షేమ సమితి ద్వారా చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ నందు వృత్తి నైపుణ్యం శిక్షణలో చేర్పించినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆల్ ఆర్ట్స్ డెవలప్మెంట్ సొసైటీ మరియు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మరియు రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, అపర్ణ దీపిక జూలూరి స్వరూప, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

మామిడిపల్లిలో ఇరుముడి వేడుకలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఇరుముడి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎడ్ల కృష్ణారెడ్డి, వాసుదేవ రెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి పూజకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్, చుక్క శివకుమార్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి గురుస్వామి, జైపాల్‌రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్



నవతెలంగాణ-తుర్కయంజాల్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ అంబేద్కర్ విగ్రహం ముందు కార్మికులతో కలిసి దీక్షకు పూనుకున్నారు. సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ అధ్యక్షతన దీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డి. జగదీష్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పీఆర్సీలో కనీస వేతనం రూ.26,000లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000ల వేతనం అమలు చేయాలని కోరారు. కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్‌లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి, క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ.10లక్షలు వర్తింపజేయాలని, ఇందిరమ్మ ఇండ్లు మున్సిపల్ కార్మికులకు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. నేడు జరిగే కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, యం సత్యనారాయణ, కార్మికులు మేతరి దాసు మహేష్, వెంకటేష్, భాగ్యమ్మ మంకమ్మ, ఎల్లమ్మ, అండాలు, లక్ష్మి, సులోచన, జంగమ్మ పాల్గొన్నారు.

పాతబస్తీ మెట్రో భూసేకరణలో మరో కీలక అడుగు

ప్రభావిత ఆస్తుల యజమానులకు నేడు చెక్కుల పంపిణీ : హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాతబస్తీ మెట్రో భూసేకరణలో మరో కీలక అడుగు పడింది. ఓల్డ్‌సిటీలో రెండో దశ మెట్రో పనుల ప్రారంభించడానికి లైన్ క్లియర్ అవుతోంది. ప్రభావిత ఆస్తుల యజమానులకు సర్కారు నష్టపరిహారం చెల్లించడానికి ముహూర్తం ఫిక్స్ చేసింది. కారిడార్-6లో ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట మార్గంలో 1100 ప్రభావిత ఆస్తులు ఉండగా, పెద్ద ఎత్తున వాటి యజమానులు స్వచ్ఛందంగా తమ స్థలాలను మెట్రో రైలు నిర్మాణం కోసం ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

ఇంతవరకు 169 మంది వారి అనుమతి పత్రాలను ఇచ్చారని ఆయన వెల్లడించారు. వాటిలో 40కి పైగా ఆస్తుల యాజమాన్యానికి సంబంధించిన ధ్రువీకరణ పూర్తయిందన్నారు. తొలి దశలో ఈ 40కి పైగా ఆస్తుల యజమానులకు నేడు(సోమవారం) మధ్యాహ్నం 2 గంటలకు చెక్కుల పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. వారికి నష్టపరిహారాన్ని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ లోక్ సభ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల రూపంలో అందజేస్తారని ఆయన తెలిపారు. ప్రభావిత ఆస్తులకు చదరపు గజానికి రూ.81వేలు ఇవ్వడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్ నిర్ణయించారనీ, దీనితో పాటు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ చట్టం ప్రకారం, పునరావాస పరిహారం, తొలగించే నిర్మాణాలకూ నష్టపరిహారాన్ని అర్హులైన ఆస్తుల యజమానికి ఇవ్వడం జరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ చటానికి లోబడి నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ నిర్ణయం ప్రకారం పరిహారాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. లక్డీకాపుల్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందనీ, అధికారుల తరపున మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు త్వరితగతిన మెట్రో పనులు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని, దీనిలో భాగంగా తొలుత 40కిపైగా ఆస్తుల యజమానులకు ఇప్పుడు చెక్కుల పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

పరుగుల ధీరుడు చినపాక స్వామికి ప్రపంచ రికార్డు

బీఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో స్వామికి సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పరుగుల వీరుడిగా పేరు సంపాదించిన చినపాక స్వామికి ప్రపంచ రికార్డులో చోటు దక్కింది. వేయి రోజులు ఆగకుండా ప్రతిరోజు కనీసం గరిష్ఠంగా 60 కిలోమీటర్లు పరుగు తీసి 9200 కిలోమీటర్ల పూర్తి చేసి ప్రపంచ రికార్డుల్లో ఒకటైన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకున్నారు. దీనితో స్వామి బంధువులు మిత్రులు తోటి ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ టెలికాం ఆఫీసర్ పరుగుల వీరుడు చినపాక స్వామికి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్ఎన్ఎల్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ జి రత్నకుమార్, సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ మహేంద్ర బి రావుత్ హాజరై ఆయనకు శాలువా కప్పి ప్రపంచ రికార్డ్ మెమోంటోతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగం చేస్తూ పరుగుల వీరుడుగా సర్టిఫికెట్లు ప్రశంసలు పొందుతూ సంస్థ కు మంచి పేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. ప్రపంచ రికార్డ్ సాధించడం బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరికీ ఆదర్శమని, ఆయన పరుగులు ఆరోగ్యంతో పాటు మనందరినీ మేలుకొలుపుతున్నారని తెలిపారు. మనమూ తూచా తప్పకుండా వ్యాయామం పరుగులు చేయాలని కోరారు. మారథాన్ రన్నర్‌గా స్వామి ఇండియాలో ఉన్న అన్ని మెట్రో నగరాల్లో పూర్తి చేసి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రపంచ రికార్డు గ్రహీత చిన స్వామి మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయమే పరుగులు చేస్తానని తెలిపారు. ఫిట్ గా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని దేశమూ ఫిట్ గా ఉంటుందని తెలిపారు. ఇంత పరుగు తీసి సర్టిఫికెట్లు మెమెంటోలు రికార్డ్స్ అందుకుంటున్నాను అంటే బీఎస్ఎన్ఎల్ అధికారులు ఉద్యోగులు పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి : బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రూ.63లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీవాసులు సీసీ రోడ్డు వేయించిన కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్ , ఏఈ వినీత్ రావ్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కోకొండ జగన్, రామాంజనేయులు, శ్యామ్, నాగరాజు, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు కొండయ్య సభ్యులు, శ్రీహరిరెడ్డి, మనోహర్రావు, అంజయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్‌లోని అన్ని కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని గీతా నగర్‌లో అన్ని రోడ్లు గుంతలమయంగా మారాయని, వాటిని మరమ్మతులు చేయించాలని, కాలనీలో మోడ్రన్ జిమ్ కొరకు బల్దియా అధికారులకు వినతిపత్రం అందించామని, త్వరగా పనులు మంజూరు అయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కాలనీవాసుల ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బల్దియా డీఈ మహేష్, మౌలాలి ఏఈ మధురిమలతో మాట్లాడి రోడ్ల పై గుంతలను వీలయినంత త్వరగా పూడ్చాలని, మోడ్రన్ జిమ్ ప్రతి పాదనను త్వరగా మంజూరు చేయించాలని, అధికారులకు సూచించారు.

శ్రీ సోమవంశ సహస్ర అర్జున క్షత్రియ సమాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - చర్లపల్లి

శ్రీ సోమవంశ సహస్ర అర్జున క్షత్రియ సమాజ్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మల్లాపూర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐక్యంగా ఉంటూ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రతన్, ప్రధాన కార్యదర్శి సర్వస్, సంయుక్త కార్యదర్శి రాజకుమార్, జ్యోతి, శ్యాం మనోహర్, గణేష్, వరుణ్, దశరథ, విశాల్, విక్రమ్, పవన్ కుమార్, బల్వాంట్, కిషోర్, ఓషమాన్ తదితరులు పాల్గొన్నారు.

మంగాపురం కాలనీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ఆదివారం ఆవిష్కరించారు. అంతకుముందు కాలనీలోని సాయిబాబా దేవాలయంలోని బాబా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సెక్రటరీ రవీందర్ రెడ్డి, శివపాములు, సోములు, శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ చార్యు, వెంకటరెడ్డి, నాగేశ్వర శర్మ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, వేణు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, పురుషోత్తం, కనకయ్య, వాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలోని వీరశైవుల 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వీరశైవుల వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, విజయ హైస్కూల్ కరస్పాండెంట్స్ కొప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్, వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం, ఈశ్వరయ్య, శశి కుమార్, సమాజ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, బాలరాజ్, యావాపురం రవి, బండే గౌడ, శివానంద్, భీమశంకర్, గిరిజాపతి తదితరులు పాల్గొన్నారు.

యువతకు మోటివేషనల్ క్లాస్‌లు అవసరం



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

యువత మోటివేషనల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో శ్రీసాయి ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్ నానో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కెరియర్ కౌన్సిలర్ అండ్ మోటివేషనల్ స్పీకర్ వై.శ్రీనివాస్ విద్యార్థులకు కెరియర్‌పై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువతకు ఇలాంటి మోటివేషనల్ స్పీచ్‌లు ఎంతో అవసరమన్నారు. విద్య, ఉద్యోగం, భవిష్యత్తు నిర్ణయాలపైన ఒక నమ్మకాన్ని కల్పించుకుంటూ పట్టుదలతో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందన్నారు. ఇలాంటి కౌన్సిలింగ్ సెమినార్లు నిర్వహించడం మంచి నిర్ణయం అని కొనియాడారు. అంతకుముందు కెరియర్ కౌన్సిలర్ వై.శ్రీనివాస్ చెప్పిన మాటలు ప్రజలను, యువతను ఎంతో ఆకట్టుకున్నాయి. జీవితానికి సంబంధించి ఎలాంటి సమయాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే విషయాలు తెలిపారు. నమ్మకం, పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు, యువత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు నగర్‌లో రాక్వెల్ శాఖ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కమర్షియల్ రిఫ్రిజిరేషన్ ఉత్పత్తులు, ఆధునిక యంత్రాలను అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ తయారు చేస్తున్న రాక్వెల్ ఉత్పత్తులు పారిశ్రామిక రంగంలో నూతన ఒరవడులను సృష్టిస్తుందని రాక్వెల్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా అన్నారు. ఏఎస్ రావు నగర్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం 'రాక్వెల్ ఫ్రీజర్' సంస్థ హైదరాబాద్ మహానగరంలో తన ఏడో శాఖను లాంఛనంగా ప్రారంభించారు. రాక్ వెల్ఫేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై వీఎస్ ఎంటర్‌ప్రైజెస్ రాక్వెల్ ఫ్రాంచైజ్ యజమాని వి.శివప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్రీజింగ్ టెక్నాలజీలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఫ్రీజర్లు, వాటర్ కూలర్లు, డిస్పెన్సరీలు, మిఠాయి షోకేజీలు, బార్ రిఫ్రిజిరేషన్ యూనిట్లు వంటి శీతలీకరణ యూనిట్లను మార్కెట్ కన్నా తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యతతో అందజేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- పీర్జాదిగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధానం లక్ష్యమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌లు అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని పలు డివిజన్లు 11,12,13,22 వార్డులలో రూ. 3కోట్ల 10 లక్షల నిధులతో డ్రయినేజీ, సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. సీసీ రోడ్లు, డ్రయినేజీ, పలు అభివృద్ధి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డీఈ సాయినాథ్ గౌడ్, పలు డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళ నాయకురాలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయం

- మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- డ్రయినేజీ, పార్క్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయమని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో రూ.78 లక్షల నిధులతో డ్రయినేజీ, పార్క్ ప్రహరీ గోడ నిర్మాణాకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి కొరకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , దానగాళ్ల యాదగిరి , బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త తదితరులు పాల్గొన్నారు.

నగరాల అభివృద్ధికి సీఎం కృషి అభినందనీయం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్‌లకు ధన్యవాదాలు
- బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

పట్టణాలు, నగరాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నగరాల అభివృద్ధికి రావాల్సిన నిధులు రాకుండా అడ్డుకట్ట వేసిన గత పాలకులు చేసిన విధానాలను తిప్పి కొడుతూ పెండింగ్‌లో ఉన్న స్టాంపు డ్యూటీ, మ్యూటేషన్ ఫీజులతో పాటు కార్పొరేషన్‌కు రావాల్సిన బకాయిలు (2109 నుండి) తక్షణమే విడుదల చేసి కార్పొరేషన్లను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం తీసుకున్న నిర్ణయంపై అజయ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిర్ణయం వలన బోడుప్పల్ కార్పొరేషన్‌కు రూ.45 కోట్ల ఆదాయం వస్తుందని, దీంతో కార్పొరేషన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేద గణిత పోటీల్లో విద్యాజ్యోతి విద్యార్థులు ప్రతిభ



నవతెలంగాణ-ఉప్పల్, సిటీబ్యూరో

హైదరాబాద్ విద్య విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేదగణిత పోటీల్లో విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రసతిభ చాటారు. 8వ తరగతికి చెందిన దివ్యసిర్వి ప్రథమ బహుమతి కైవసం చేసుకోగా ఎనిమిదో తరగతికి చెందిన బి. సహస్ర, విద్యాజ్యోతి బ్రాంచ్-2 ఐదో తరగతికి చెందిన జి. సహస్ర మూడో బహుమతిని గెలుపొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చిన రామారావు సర్‌ను, ప్రోత్సహించిన సాయి కుమారి టీచర్, నందితా, టీచర్లను డైరెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి అభినందించారు.

కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్‌లో నాగారం కురుమ సంఘం ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం నూతన క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. కురుమలు నిజాయితీకి మారుపేరు అని, కురుమ కులస్తుల పిల్లలందరినీ ఉన్నత స్థాయి విద్య వరకు చదివించాలన్నారు. కురుమ బిడ్డ జోగు సౌజన్య డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అయినందుకు ఘనంగా సన్మానించారు.ఎస్ఎస్సిలో , ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన బండ వర్ధిని, సృజన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ,వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కేవైసీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ, కురుమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు పాండు, పోతరాజు రవి, ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు, గౌడ వీరస్వామి, ఉమేష్, కోశాధికారి రాములు, చీర నవీన్, గౌరవ సలహాదారులు చిన్నం భాస్కర్ కురుమ, గౌర గణేష్ కురుమ, మాయకోట అంజయ్య, మహేశ్వర్ చెట్యాలి నాగార్జున నంద నరేష్, కార్యవర్గ సభ్యులు బుగ్గ నరేష్, కామెడీ సంపత్ బర్మా రాజు నరసింహ మజ్జిగ కృష్ణ కొండల్ కురుమ, పాల్గొన్నారు.

పిట్టల శ్రీశైలంకు అభ్యుదయ రైతు అవార్డు



నవతెలంగాణ-ఘట్కేసర్

విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'అభ్యుదయ రైతు పురస్కారంకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన ప్రకృతి సేద్య రైతు పిట్టల శ్రీశైలం అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా వడ్లమూడి లోని విజ్ఞాన్ యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మెన్ లావు రత్తయ్య, రైతు నేస్తం చైర్మెన్ పద్మశ్రీ ఎడవల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అభ్యుదయ రైతు అవార్డును పిట్టల శ్రీశైలంకు అందించి సన్మానించారు.

రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కీసర

రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కీసర గ్రామ అధ్యక్షుడు జూపల్లి అశోక్ అన్నారు. ఆదివారం కీసరలో గ్రామ రజక సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జూపల్లి అశోక్ మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రజకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. రజక సంఘం ఉపాధ్యక్షుడిగా జూపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి భవానీ శంకర్ జాయింట్ సెక్రటరీగా పిడిశెట్టి శ్రీనివాస్ కోశాధికారిగా జూపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా తంగళ్ళపల్లి కృష్ణ, జూపల్లి సాయిలు, జూపల్లి భిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర రజక సంఘం పెద్దలు ఉన్నారు.

కీసర మండల విశ్వకర్మ సంఘం సంఘం ఎన్నిక



నవతెలంగాణ-కీసర

కీసర మండల విశ్వకర్మ సంఘం మాజీ అధ్యక్షుడు బాలాలింగా చారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కీసర మండల విశ్వకర్మ నూతన అధ్యక్షుడిగా ఉప్పులోజి రాఘవేంద్ర, ప్రధానకార్యదర్శిగా సింగోజు చందు చారి, కోశాధికారిగా గుడ్లోజి కనకచారీ,ఉపాధ్యక్షులుగా కాసోజు సంపత్ చారి, టిపోజు కృష్ణచారీ ఉపకార్యదర్శిగా టిపోజు రవి చారి,సలహాదారులుగా మాజీ అధ్యక్షులు ప్రభాకర్ చారి, బాలలింగ చారి, శ్రీనివాస చారి,రవీంద్ర చారి,నాగరాజు చారి,మరియు చంద్రమౌళి చారి,రాము చారి,కుమార్ చారి,మురళి చారి,కుకునూరు ఆంజనేయులు, అశోక్ చారి, కేసరి సుదర్శన్ చారి,ప్రకాష్ చారి, శ్రీనివాస్ చారి, లక్ష్మణ్ చారి కృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీగాయత్రి సంక్షేమ సంఘం కాలమానం ఆవిష్కరణ

- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మన్మోహన్ చారి



నవతెలంగాణ-బోడుప్పల్

శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం బోడుప్పల్ కాలమానినీ ఆవిష్కరణ కార్యక్రమం లక్ష్మీ నగర్ కాలనీ హుడ పార్క్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేములవాడ మదన్ మోహన్ చారి, మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ దేవరకొండ వీరాచారి, ఉట్కూరి కిషన్ చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు రాళ్ల బండి విష్ణు చారి,గ్రేటర్ హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు భిక్షపతి చారి , పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి చారి,రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొజ్జోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి అలుగోజు నరసింహ చారి, కోశాధికారి ఉప్పాల శ్రీహరి చారి, గౌరవ అధ్యక్షులు కాసోజు కృష్ణ బ్రహ్మచారి ,మారోజు సోమయ్య చారి, గౌరవ ముఖ్య సలహాదారులు ముత్యమాచారి, కుమారస్వామి చారి, సభ అధ్యక్షులు కొప్పోజు రాములు చారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలు, డివిజన్ కమిటీలు అందర్నీ ఒక ధాటిపై తీసుకువచ్చి ప్రభుత్వం పైన ఏ విధంగా మనం ఒత్తిడి చేయాలనే దానిమీద మీటింగు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

136వ వారం జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమం 136వ వారానికి చేరింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, డా బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు ఎస్.ఏ.రహీమ్, నర్సింహ్మ చారి, నరేందర్ రావు, రవి నాయక్, వెంకటయ్య, నగేష్ పూలమాల వేశారు.

హెచ్‌ఎంటి నగర్ వెల్ఫేర్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చర్లపల్లి

కాలనీవాసులు ఐక్యంగా ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు సంయుక్త కార్యదర్శి కిరణ్, రామ్ కోటేశ్వరరావు, నరసింహ, సతీష్, కులకర్ణి, బుచ్చయ్య, కిషన్, నర్సింగ్ రావు, నరసింహ, శర్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్


కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సునీతా శేఖర్‌యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం తమ కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక వేత్త, చార్టెడ్ అకౌంటెంట్ సాయి ప్రసాద్ పాల్గొని కేంద్ర పథకాలకు ఎవరెవరు అర్హులు.. వాటిని ఏ విధంగా పొందాలో వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం మొట్టమొదట మల్కాజిగిరిలోని మౌలాలి డివిజన్‌లో జరగడం సంతోషంగా ఉందని, మౌలాలి సాయి ప్రసాద్ లాంటి మేధావులతో ప్రతి శనివారం పది గంటల నుంచి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అంతేకాకుండా వాళ్ళకి లోను వచ్చే వరకు తమ వంతు సాయం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మల్కాజి గిరి, నాయకులు గున్నాల చంద్రశేఖర్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు సాయిబాబా, బబిత, అలివేలు, శేఖర్, రమణ, ప్రసాద్, సాయిబాబు, సంధ్య లత, మోహన్‌రావు, మసూద్, పాల్గొన్నారు.



ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం దశదినకర్మ వెళ్లి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దమ్మాయిగూడ మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పరామారావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు కృష్ణారావు నివాళులర్పించారు.

-నవ తెలంగాణ - జవహర్ నగర్

అనాథలు, నిరాశ్రేయులకు దుస్తులు, ఔషధాలు పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనాధారంగా జీవనం సాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, నిరుపేదలకు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసి వివిధ రుగ్మతలతో బాధపడు తున్న వారిని గుర్తించి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔషధాలను అందించి, ప్రమాదాల బారిన పడిన వారికి ప్రథమ చికిత్సను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్ర సదస్సు



నవతెలంగాణ-ముషీరాబాద్

బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్ర సదస్సును ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ హుజురాబాద్ కరీంనగర్ తాటిపల్లి ఈశ్వరయ్య, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతం, ఈసీ నెంబర్ వెంకటేశ్వర్, రాష్ట్ర కోఆర్డినేటర్ విష్ణు, కొర్రా బాలయోగి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వైజర్ మల్ల ప్రభాత కుమార్, కేరళ రాష్ట్ర ఈసీ మెంబర్ ఎస్టీ షాజీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ 27 రాష్ట్రాలలో పూలే అంబేద్కర్ భావ జాలానికి అనుగుణంగా పనిచేసే జాతీయ సంస్థ వివిధ రంగాలకు చెందిన కళాకారులను ప్రోత్సహించడానికి సంబంధిత రంగాలలో (కవులు, రచయితలు, విద్యావేత్తలు, లలిత కళలు మొదలైనవి) వారి ప్రతిభను గుర్తించడం ద్వారా వారిని సత్కరించడం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

'ప్రజా వీరుడు పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయం'

- ఎమ్మెల్సీ, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎం.కోదండరాం
- ఘనంగా పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజా వీరుడు పండుగ సాయన్న సేవలు చిరస్మరణీ యమని ఎమ్మెల్సీ, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలంది స్తున్న సామాజిక వేత్తలు, జర్నలిస్టులు, మహిళా నాయకులు, కళాకారులు, కవులకు పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాల ప్రధానం కార్యక్రమం పండుగ సాయన్న సేవా పురస్కార కమిటీ సభ్యులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి, ఆయన జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ సాయన్న జీవితం, సమాజ సేవలపై స్ఫూర్తిని పొందాలని, తెలంగాణ అభివృద్ధి కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ పండుగ సాయన్న యావత్ తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్న రాములు, ఉమ్మడి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య, బ్రహ్మ, ఉదయ్, నీలం సైదులు, సాయి కిరణ్, మహేష్, ఆశాప్రియ తదితరులు పాల్గొన్నారు.

కులవ్యవస్థను అంతం చేస్తేనే
దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఎఐడీఆర్ఎం బహిరంగ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

భారతదేశంలో సామాజిక అభివృద్ధి, సంస్కరణలు, అభివృద్ధికి వేలాది ఏండ్లుగా పాతుకుపోయిన కుల వ్యవస్థ భూతంగా మారిందని, కుల వ్యవస్థ భూతాన్ని అంతం చేస్తేనే దేశంలో అన్ని రంగాలు అభివృద్ధి సాధించేందుకు మార్గం మరింత సుగమం అవుతుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్ అంటూ గొప్ప గొప్ప మాటలు చెబుతున్న ప్రధాని మోడీ సామాజిక రుగ్మతలను రూపుమాపే కుల వ్యవస్థ నిర్మూలన గురించి మాత్రం మాట్లాడకపోవడం దురదృష్టకరమని రాజా పేర్కొన్నారు. కారల్ మార్క్స్, అంబేద్కర్ భారత్‌లో కులరహిత, వర్గరహిత సమాజం నిర్మాణమే లక్ష్యమని, ఇందు కోసం లాల్, నీల్ జండాలు ఏకమై, బీజేపీ శక్తుల నుంచి ఈ దేశాన్ని రక్షించుకునేందుకు సంఘటితంగా ఉద్యమించాలని రాజా పిలుపునిచ్చారు. అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఎఐడీఆర్ఎం) 2 వ మహాసభల ప్రారంభం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ జరిగింది. దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసురత్నం అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభకు డి.రాజా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, ఎఐడీఆర్ఎం జాతీయ అధ్యక్షులు రాముర్తి, ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్, బీకేఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి బోరియా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, ఎం.బాలనరసింహ, ఎఐడిఆర్ఎం జాతీయ నేతలు సుబ్బారావు, విర్యా పాండ్యన్ మనూజ్, శివకుమార్, రవీంద్ర చారి, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయదేవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పామకుల జంగయ్య పాల్గొన్నారు. బహిరంగసభను ఉద్దేశించి రాజా మాట్లాడుతూ... కులం అనేది భారతదేశానికే పెద్ద సవాల్ అని, అలాంటి కుల వ్యవస్థను రూపుమాపేందుకు మార్గం చూపుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కేంద్ర మంత్రి అమిత్ షా చట్టసభల సాక్షిగా అవమానించడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండించిందన్నారు.

రాజ్యాంగ పరమైన పదవుల్లో ఉండి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడిన అమిత్ షా తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధాన మంత్రి మోదీ అమిత్ షాను భర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తూ ఇప్పటికే అనేక ఉద్యమాలను చేపట్టాయని రాజా తెలిపారు. ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...సమా సమాజస్థాపనతోనే అసమానతల నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. సమాజంలో అసమానతలు, అంతరాల నిర్మూలన సమా సమాజ స్థాపన ద్వారానే సాధ్యమని తెలిపారు. ఇది సాధించాలంటే మన ఉమ్ము తుప్పెనలో కొట్టుకుపోయే ఈ పాలకులను ఓడించి మన రాజ్యం మనం తెచ్చుకోవాలని, ఇది సాధ్యం కావాలంటే కష్టజీవుల కోసం నిరంతరం పోరాడే ఎర్ర జెండాలు రెపరెపలాడాలని, ఇందుకు అన్ని ఎర్రజెండాలతో పాటు నీల్ జెండా ఏకం కావాలని కోరారు. కుల భూతాన్ని అంతం చేయడంలో దారులు వేరైనా అంబేద్కర్, కమ్యూనిస్టుల భావజాలం ఒక్కటేనన్నారు. ఈ దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తి కావొచినా నేటి శ్రమ జీవులకు బతుకు లేదని, ఎంత కష్టపడినా కడుపు నిండే పరిస్థితి లేదన్నారు. ఈ దేశంలో 90 శాతం ప్రజల వద్ద ఉన్న సంపదకు మించి కేవలం 10 శాతం మంది వ్యక్తుల వద్ద కేంద్రీకృతమై ఉందన్నారు. బాల నరసింహ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం రచించిన నాటికి ఈ దేశంలో ప్రయివేట్ రంగంలేదని, 1990లో ఆర్థిక సంస్కరణల వల్ల నేడు పూర్తిగా ప్రయివేట్ అవుతున్న నేపథ్యంలో ఈ రంగంలో సైతం ఎస్ఎస్ టీసీలకు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలన్నారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలను ఈ పాలకులు ఒక్కొకటిగా అమ్మేస్తున్న ఈ తరుణంలో నిత్యం రిజర్వేషన్ల శాతం తగ్గిపోతోందని, దాని నుంచి దళితుల దృష్టిని మళ్లించేందుకు పాలకులు కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మాల మాదిగలు రిజర్వేషన్ల వర్గీకరణకు కోసం పంస్పరం పోట్లాడుకోకుండా ముందు ఉన్న రిజర్వేషన్ల కాపాడుకునేందుకు ఉద్యమించాలని సూచించారు. అంతకు ముందు సభకు డీహెచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ స్వాగతం పలుకగా, ప్రజానాట్యమండలి కళాకారులు ఆలాపించిన గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి.

మైలారంపై అక్రమ మైనింగ్ ఆపాలి



- మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ అధ్యక్షులు గుండాల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ముషీరాబాద్

మైలారం గుట్టకు చారిత్రాత్మక ప్రాధాన్యత ఉందని ఈ గుట్టపై అక్రమ మైనింగ్‌ను ఆపాలని మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ అధ్యక్షులు గుండాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మైలారం గుట్ట పరిరక్షణ పోరాట సమితి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షులు గుండాల వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారులు అడ్వకేట్ లక్ష్మణ్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మైలారం గుట్ట అతి ప్రాచీనమైదన్నారు. దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఈ గుట్టపై నిరుపేదలు ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. పక్కన నాలుగైదు గ్రామాలకు ఈ గుట్ట జీవనాధారంగా ఉందని అటువంటి గుట్టను అక్రమ మైనింగ్ తో ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. అక్రమ మైనింగ్ ను వెంటనే ఆపాలని ప్రకృతిని కాపాడాలని కోరారు. లేని పక్షంలో ప్రకృతి ప్రక్రోపానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అధ్యక్షులు గుండాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైలారం గుట్టపై చుట్టుపక్కల రైతులు తమ పశువులను మేకలను మేత కోసం తీసుకువస్తారని పచ్చని చెట్లు వివిధ రకాల పండ్ల చెట్లు ఉన్నాయని జాతీయ పక్షి నెమళ్లు దుంపలు జింకలు వన్యప్రాణులకు నిలయంగా గుట్ట ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయం కూడా గుట్టపై ఉందని ముస్లిం సమాధులు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వం దాదాపు 4500 కోట్లతో నిర్మిస్తున్న ఉమా మహేశ్వరం రిజర్వాయర్ కూడా ఈ గుట్టకు అనుకొని నిర్మించనున్నారని ఈ మైనింగ్ వల్ల రిజర్వాయర్‌కు కూడా ప్రమాదం ఉందన్నారు. మైలారం గుట్టపై ఇచ్చిన మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గుట్టపై జరుగుతున్న మైనింగ్ పనులు నిలిపివేసి ప్రజలు జీవించే హక్కు కాపాడాలన్నారు. జీవా వరణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పౌర హక్కుల సంఘ, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, డాక్టర్ బాబురావు సైంటిస్ట్, పాశం యాదగిరి, పీఓడబ్ల్యూ సంధ్య, పౌర హక్కుల సంఘం నారాయణ రావు, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి దేవస్వామి, అధ్యక్షుడు ప్రజా కళా మండలి జాను, ప్రజాతంత్ర ఉద్యమం చంద్రమౌళి, అంబేద్కర్ యువజన సంఘం శ్రీహరి, మహిళా సంఘం శ్రీదేవి, ఎడిటర్ వీక్షణం వేణు, కేఎన్‌పీఎస్ లక్ష్మీ నారాయణ, పౌర హక్కుల సంఘం జక్క బాలయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ మార్వాడీ సుదర్శన్, ప్రజాస్వామిక విద్యార్థి సంఘం శ్రావణ్ తదితరులున్నారు.

యువతను మార్చేందుకు సెమినార్లు, సమావేశాలు నిర్వహించాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేటి సమాజంలో ఎక్కువగా యువత, విద్యార్థులు మత్తు పదా ర్థాలు, గంజాయికి బానిసలవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువతను వాటి భారీ నుండి బయట పడేందుకు వారికి అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ సూచించారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యా వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం యువ తను ఏకం చేసి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల వ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో చరిత్ర కలిగిన అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వాడవాడల విస్తరింప జేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న 28 మండలాల్లో నూతన కమిటీలు వేయాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉం దని గుర్తు చేశారు.విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి.మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్, నాయకులు జెట్టి శ్రీనివాస్, వెంకటేష్, వీరేష్, భానుప్రకాష్, స్వామి, జి.శివ తదితరులున్నారు.

మిస్ సౌత్ ఇండియాగా శ్రీతేజ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీకి చెందిన సెక్యూరిటీ ఆఫీసర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి దంపతుల పెద్ద కుమార్తె శ్రీ తేజ ఇటీవల ఢిల్లీలో జరిగిన మిస్ సౌత్ ఇండియా 2024 పోటీలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొని మిస్ సౌత్ ఇండియా టైటిల్ విన్నర్ గెలుచుకుంది. పేద కుటుంబానికి చెందిన శ్రీ తేజ ప్రస్తుతం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇటీవల జరిగిన మిస్ సౌత్ ఇండియా పోటీలో పాల్గొని విన్నర్‌గా రాణించడంతో విషయం తెలుసుకున్న ముషీరాబాద్ యువ నాయకులు ముఠా జై సింహ ఆమె నివాసానికి వెళ్లి అభినందించారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



లాల్ దర్వాజ్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి సి.కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు దినేష్ అంబారి తదితరులున్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజ కవర్గం అడిక్‌మెట్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి నియామకం జరిగింది. మండలి సభ్యులుగా డి.రాజ్‌కుమార్, జి.సందీ ప్ ముదిరాజ్, స్వాతి వర్మ స్వర్ణలత, కోదండపాణి నూతన ధర్మకర్తలను యూత్ కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, డివిజన్ అధ్యక్షులు జంబిక తిరుమల్ యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ సన్మానించారు.

'ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలి'



- ఎన్‌హెచ్‌ఎం యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్‌ఎం) స్కీంలో గత 25 ఏండ్లుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు తీవ్ర అన్యాయానికి గురిచేశాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్స్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్-2025ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా బేసిక్ వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వవలసి ఉన్నప్పటికీ దాన్ని గత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్న వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. భవిష్యత్తులో వీరికి 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి గంగాంబోయిన జ్యోతి, కవిత, నాయకులు నరసింహ, సుమన్, ఉప్పలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

మా రాష్ట్రం మా సినిమా అనే ఉద్యమంతో ముందుకెళ్తాం

- సినీ ప్రేక్షకుల వినియోగదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఎల్ నరసింహారావు



నవతెలంగాణ-ముషీరాబాద్

మా తెలంగాణ రాష్ట్రం మా సినిమా అనే ఉద్యమంతో ముందుకెళ్తామని సినీ ప్రేక్షకుల వినియోగదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఎల్ నరసింహారావు తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సినీ ప్రేక్షకుల వినియోగదారుల సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు నరసింహారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ సినిమా రాజకీయ నాయకుల వ్యాపారస్తుల తొత్తులుగానే కొనసాగుతున్నారన్నారు. దానిని విముక్తి చేయడం కోసం రాష్ట్ర సాధనకైతే ఏ విధంగా కొట్లాడమో అదేవిధంగా మా తెలంగాణ రాష్ట్రం మా సినిమా అనే నినాదంతో ఉద్యమంకు తొలి అడుగు పడిందన్నారు. ఇష్టం వచ్చినట్టు అనైతికంగా తమ వ్యాపారం కోసం ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచుతూ తెలంగాణ పాలకులు కూడా ఆంధ్ర వాళ్లకు సంచులు మోస్తున్నారన్నారు. ఇక నుంచి అది ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని కోరారు. తెలంగాణలోని నటులకు నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు నటీనటులకు కళాకారులకు సమన్యాయం చేసే విధంగా మన తెలంగాణ రాష్ట్ర సినిమాలో 80 శాతం మంది నటులు మన రాష్ట్రం వారు ఉండాలన్నారు. ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలని తెలంగాణ వారు తీసే ప్రతి సినిమాకు సబ్సిడీ ఇవ్వాలన్నారు. థియేటర్ల గుత్తాధిపత్యాన్ని బద్దల కొడతామన్నారు. ప్రభుత్వం స్పందించి కదలి రాకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నరసింహారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్ దేశ్ పాండే, వైస్ ప్రెసిడెంట్ దొంతి వెంకటేశం, కస్తూరి శ్రీనివాస్, మాదాపు వేణుగోపాల్, శివశంకర్ పటేల్, కాజా పాషా షేక్, తారాచాంద్, బింగి రాములు, ఎస్కే నజీమ్ అలీ, సంపత్ కుమార్, కిషోర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు సూపర్ 100 స్కాలర్‌షిప్

నవతెలంగాణ-ముషీరాబాద్

జనాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ 10వ తరగతి విద్యార్థులకు సూపర్ 100 స్కాలర్‌షిప్ అందించనున్నారు. 16.02.2025న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి 13.04.2025న లిఖిత పరీక్ష నిర్వహి స్తారు. ఎంపికయిన 100 మంది విద్యార్థులు ఉచితంగా ఐఐటీ జేఈఈ నీట్ ఆన్‌లైన్ కోచింగ్, ఇంటర్ పూర్తయ్యే వరకు ప్రతి నెలా రూ.500లు అందిస్తారు. రిజిస్ట్రేషన్ రుసుము రూ.200లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిం టుంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ. 100లు చెల్లించాల్సింటుంది. ఆసక్తిగల విద్యార్థులు www.jetcs.in వెబ్‌సైట్‌ను సందర్శించి, దరఖాస్తు చేసుకోవచ్చు లేదా వాట్సాప్‌లో 7337285228 నంబరుకు <JET SAT> పంపవచ్చు. దరఖాస్తుకు చివరి తేదీ 31.01.2025. ఈ అవకాశాన్ని 10వ తరగతి విద్యార్థులందురూ వినియోగించుకోవాలని సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు వర్గాలకు న్యాయం

- మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు వర్గాలకు అందరికీ న్యాయం జరుగుతుందని మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ మేధావుల పురం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్, మాదిగ మేధావుల పురం అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్, ప్రొఫెసర్ చింతకింద కాశీం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు. సామాజిక న్యాయం సమకుర్చాలంటే వర్గీకరణ జరగాల్సిందేనని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం అట్టడుగు వర్గాలు అందరికీ న్యాయం జరగాలనీ న్యాయమూర్తులు అభిప్రాయపడి తీర్పు ఇచ్చారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించి కావాల్సిన చర్యలను వెంటనే ప్రారంభించి క్యాబినెట్ సబ్ కమిటీ వేశారని హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏకసభ్య కమిషన్ వేశారన్నారు. ఈ నివేదిక తీసుకొని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో ఒక మాల మాదిగలే కాకుండా మిగతా అన్ని ఉప కులాలకు 59 కులాల అట్టడుగు వర్గాలకు లబ్ధి చేకూరుతుందని ఇంతవరకు విద్యా రాజకీయాలలో ప్రాధాన్యత లేనటువంటి అట్టడుగు వర్గాలకు అవకాశాలు వస్తాయని అందువలన మాల సోదరులు పెద్దన్న పాత్ర పోషించి దీనికి అడ్డుపడకుండా పునరాలోచన చేసుకొని అందరికీ న్యాయం జరిగే విధంగా సామాజిక న్యాయానికి పునాదులు వేయాలని అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. వర్గీకరణను సమర్థించి షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల పెంపు కొరకు ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు పల్లెల వీరస్వామి, రిటైర్డ్ రైల్వే మేనేజర్ డా .చీమ శ్రీనివాస్, సామర్ల కిరణ్, డిప్యూటీ కలెక్టర్ రిటైర్డ్ ఉపాధ్యక్షులు ఏ సాయిబాబా, రిటైర్డ్ జీఎం జె.నర్సింగరావు, డిప్యూటీ డైరెక్టర్ రిటైర్డ్ నరసయ్య, సోషల్ ఆక్టివిటీస్ మోలుగు రాజు, ప్రతినిధి ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, గడ్డ యాదయ్య, వషపాక నరసింహ, చిలక భాస్కర్, గౌతమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులను గంగపుత్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు అనీష్ గంగపుత్ర, సంపత్ గంగపుత్రలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ యువత సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాణం యువతదేనని అన్నారు. మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. గంగపుత్ర యువత సమాజానికి తమ వంతు సేవ చేయాలని విజ్ఞప్తి చేశారు.

చిక్కడపల్లి పీఎస్‌కు అల్లు అర్జున్

- కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల ముందు హాజరైన అల్లు అర్జున్



నవతెలంగాణ-ముషీరాబాద్

సంధ్య థియేటర్ ఘటనలో కోర్టు ఆదేశాల మేరకు హీరో అల్లు అర్జున్ ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు హాజరయ్యారు. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు అల్లు అర్జున్ రావడంతో పరిసరాల ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. సంధ్యా థియేటర్ ఘటనలో కోర్టు అల్లుఅర్జున్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు హాజరుకావాలని కోర్టు ఆదేశాల మేరకు అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్‌కు వచ్చారు.

అంబేద్కర్ విగ్రహాన్ని సొంత ఖర్చుతో నిర్మిస్తా..

- మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు



నవతెలంగాణ-అంబర్‌పేట

శ్రీరామ థియేటర్ అంబర్‌పేట చౌరస్తాలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తానని మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు అన్నారు. ఆదివారం అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలోవీహెచ్ హనుమంతరావుని కలిసి అంబేద్కర్ విగ్రహానికి సహకరించాలని కోరగా అందుకు హనుమంతరావు వెంటనే తన సొంత ఖర్చుతో నిర్మిస్తానని దానికి కావాల్సిన ఏర్పాట్లు కమిటీ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిటీ మెంబర్స్ వీహెచ్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కృష్ణ, కుంకుమ బాలరాం, కుంకుమ శివకుమార్, కుంకుమ నరేందర్, కోటం అనిల్ కుమార్, నూనె శ్రీనివాస్, నిమ్మగడ్డ ధనరాజు, ప్రేమ్ కుమార్, కిషన్ రావు, అశోక్ కుమార్, వెంకటేష్, ఆశిష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలతో కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-అంబర్‌పేట

అనారోగ్య సమస్యలతో అంబర్‌పేట పీఎస్ పరిధిలో కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం బాగ్ అంబర్‌పేట మల్లికార్జున్ నగర్‌లో నివాసం ఉండే భాను శంకర్(42) వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య నేత్రావతి, ఇద్దరు పిల్లలున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఆందోళనతో ఆదివారం ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన భార్య నేత్రావతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సారంగుల బాల సుబ్రహ్మణ్యంను నియమిస్తూ రాష్ట్రా కౌన్సిల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ, జనరల్ సెక్రటరీ రామ రాజేష్ ఖన్నా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నవతెలంగాణ-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎల్.రవికుమార్ తదితరులు

అనుభవం ఉన్న విలేకరులున్న దినపత్రిక నవతెలంగాణ

- జాతీయ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మంచి అనుభవం ఉన్న విలేకరులను కలిగిన 'నవతెలంగాణ దినపత్రిక' సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలోను, బడుగు, బలహీన వర్గాలు, కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తూ నిరంతర కృషి చేస్తుందని జాతీయ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఫోరం కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను హిమాయత్ నగర్ డివిజన్ విలేఖరి దేవేంద్ర ప్రసాద్ రామినేని, ఫోరం సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ డివిజన్‌లోని ఐమాక్స్ థియేటర్ ఎదురుగా శ్రీ సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్‌లో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి, జీహెచ్ఎంసీ జూబ్లీహిల్స్ జోన్ డీఎంసీ, ప్రశాంతి పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలో 96 మంది పాల్గొనగా మొదటి బహుమతి విజేతకు ట్రోఫీతో పాటు రూ.6 వేల నగదును, రెండవ బహుమతి ట్రోఫీతో పాటు రూ.4 వేల, మూడవ బహుమతి ట్రోఫీతో పాటు రూ.3 వేల పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ విజయరెడ్డి, ఎమ్మెల్యే దానంతో కలిసి అందజేశారు.

దేశాభివృద్ధిలో అకౌంటెంట్స్ పాత్ర ఎంతో కీలకం

- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ...

- కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్‌ను కీలకమైన వృత్తిగా అభివృద్ధి
- 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్'
- భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ





నవతెలంగాణ-బంజారాహిల్స్

సోమాజిగూడలోని కత్రియా హోటల్‌లో ఆదివారం ది ఇన్‌స్టిట్యూట్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా-హైదరాబాద్ చాప్టర్ డైమండ్ జూబ్లీ ఉత్సవాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... ఇది కేవలం కార్పొరేట్ విజయానికి పునాది కాదని, భారత ఆర్థిక స్థిరత్వం, గ్లోబల్ పోటీకి మూలస్థంభం అన్నారు. కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్‌ను కీలకమైన వృత్తిగా అభివృద్ధి చేస్తూ.. ప్రొఫెషనల్ ప్రామాణికత, సామాజిక సేవ, దేశ అభివృద్ధి పట్ల చేసిన దీర్ఘకాల కృషికి నిదర్శనమన్నారు. భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ తరుణంలో మారుతున్న ఆర్థిక వాతావరణంలో సీఎంఎలకు ఖర్చుల ఆప్టిమైజేషన్, వనరుల నిర్వహణ, ఆర్థిక సమగ్రతలో కీలకమైన బాధ్యత ఉందన్నారు. 'విజన్ ఇండియా 2047' శ్రేయస్సు, సమృద్ధి గల భారతదేశాన్ని సూచిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్ష సవాళ్లతో కూడిన లక్ష్యమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి వినూత్న వ్యూహాలు, సామర్థ్యాలు అవసరం అన్నారు. దేశ లక్ష్యాలను సాధించడంలో ఇనిస్టిట్యూట్ చేసిన ప్రయత్నాలు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ఇవి అభివృద్ధి మార్గంలో ఎవరూ వెనుకబడిపోకుండా చూస్తున్నాయని తెలిపారు. భారతదేశం లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి పూనుకున్న సమయంలో సీఎంఏలు కీలకమ న్నారు. ఆర్థిక క్రమశిక్షణ, ఖర్చుల నియంత్రణ, వనరుల నిర్వహణకు సీఎంఏలే కాపలాదారులు అన్నారు. ఈ సందర్భంగా ఐసీఎంఏ హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్ సీఎంఏ డాక్టర్ లావణ్య కందురి మాట్లాడుతూ... 60వ స్థాపన దినోత్సవాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఆరు దశాబ్దాల అంకితభావానికి ఇది నిదర్శనమ న్నారు. ఈ సంవత్సరం థీమ్ 'ఇన్‌స్పిరేషన్ ఇంక్యుబేటర్-స్టెప్ ఇన్‌టు యాక్షన్' అన్నారు. గడచిన ఏడాదదిలో ఆలోచనలకు ప్రేరణ కలిగించడం మాత్రమే కాకుండా, వాటిని అర్థవంతమైన చర్యలుగా మార్చి సమాజంపై చెరగని ముద్ర వేశామని తెలిపారు. ఈ వేడుకలు మా గత అధ్యక్షులు, గత చైర్‌పర్సన్‌ల నిరంతర కృషిని గుర్తించడానికి ఒక గొప్ప అవకాశమన్నారు. ఇది మనందరినీ మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడానికి ప్రేరణ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీసీఏ ఐసీఎంఏఐ వైస్ ప్రెసిడెంట్ సీఎంఏ శ్రీనివాస ప్రసాద్, ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు కేసీహెచ్ఏవీఎస్ఎన్ మూర్తి, దల్వాడి అశ్విన్‌కుమార్ గోర్ధర్‌భాయ్ పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్‌నగర్ మెట్రో స్టేషన్ దగ్గర గోదావరి రుచులు షాపు వద్ద, శనివారం రాత్రి 60 ఏండ్ల వృద్ధుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని, గాంధీ ఆస్పత్రి మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తించిన యెడల ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 8712660499 లేదా, సబ్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 8712661077కు తెలిపాల్సిందిగా పోలీసులు కోరుతున్నారు.

డిప్యూటీ మేయర్‌కు డీసీ శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిని, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిని సికింద్రాబాద్ సర్కిల్ 29 డిప్యూటీ కమిషనర్ సుభాష్ ఆదివారం డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఉమెన్ టీచర్స్ డే సంబురాలు



నవతెలంగాణ-ఓయూ

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో డాక్టర్ ప్రతిభాలక్ష్మి అధ్యక్షతన ఉమెన్ టీచర్స్ ఫెస్ట్‌ని ఉస్మానియా క్యాంపస్‌లోని మెగాస్టార్ ఆడిటోరియంలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలలోని మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరికి సైంటిఫిక్ మోడల్స్ సెమినార్స్ పెయింటింగ్ డాన్స్, సింగింగ్ పోయెట్రీ స్కిట్ మొదలైన విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి ప్రైజ్ మనీతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు జడ్జి డా.జస్టిస్ రాధా రాణి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ టి రాజు, సుబ్రహ్మణ్యం ఎల్‌బిసి, తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ప్రకృతికవి జయరాజు, ఫెస్ట్ ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు అద్దంకి నాగమణి దయాకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ.. మహిళలకు విద్య ఎంత ఉపయోగకరమైనదో వివరించారు. మహిళల మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి తీసుకున్నటువంటి నిర్ణయాలను అమె ఎదుర్కొన్నటువంటి పరిస్థితులను వివరించి ప్రతి ఒక్కరూ సావిత్రిబాయిను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఆనాడు సావిత్రీబాయి వేసిన మొదటి అడుగు నేడు కోట్లాదిమంది మహిళల విద్యా ప్రస్థానమైందన్నారు. విజ్ఞానదర్శిని విజ్ఞప్తి మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రీబాయి పూలే జయంతిని ఉమెన్ టీచర్స్‌డేగా ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ ఫెస్ట్‌కు హాజరైన వారు తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సభలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. మహిళా సాధికారిత కుటుంబం నుంచే మొదలవ్వాలని మహిళలందరూ అన్ని రంగాల్లోనూ ముందుకు రావాలని రాణించాలని కోరారు. టి రాజు మాట్లాడుతూ.. విద్యార్థులను ముందుకు నడిపించడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర యొక్క ఆవశ్యకతను తెలుపుతూ వారిని ప్రోత్సహించారు. ప్రకృతికవి జయరాజు మాట్లాడుతూ.. మహిళా సాధికారికత సమాజానికి ఎంత అవసరమో మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ మాట్లాడుతూ.. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని దేశ మహిళలందరూ కూడా వైజ్ఞానిక ఆలోచనతో ముందుకు సాగాలని మూఢనమ్మకాలకు మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండాలని విజ్ఞానదర్శిని మహిళల కోసం మహిళల సాధికారణ కోసం ఎంతో కృషి చేస్తుందని ఆ కృషి ఫలితంగానే జనవరి మూడును ఉమెన్ టీచర్స్ ఫెస్ట్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని ట్రెజరర్ తులసిరాం, విజ్ఞాన దర్శిని కోర్ కమిటీ మెంబర్స్ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ ప్రతిభ లక్ష్మి, సూర్య, శ్రీ తేజ, సౌభాగ్య స్రవంతి ముత్యాల, యువరాణి, శశాంక్, శోభారాణి, బొల్లి ఆదాం రాజ్, విజ్ఞాన దర్శిని నాయకులు మహమ్మద్ అలీ, చిట్టబోయిన విష్ణువర్ధన్, రాజు, ప్రశాంత్, శ్రీనివాస్, జెపి కడియాల, పద్మ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థి 'ముక్తా సాళ్వే' జయంతి



నవతెలంగాణ-ఓయూ

సావిత్రిబాయి పూలే మొదటి (ఉత్తమ) విద్యార్థి, రచయిత, ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ముక్తా సాళ్వే 184వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు, గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యా జ్ఞానమే అన్ని సమస్యలకు పరిష్కారమార్గాన్ని సూచిస్తుందని 170 ఏండ్ల క్రితమే ముక్తా సాళ్వే చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, చదువుకొని భవిష్యత్తుకు మార్గం సుగమమం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ మాట్లాడుతూ.. మాంగ్ కులం వారికీ తహశీల్దార్ కార్యాలయం ద్వారా కులం పత్రం జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాంగ్ కమిటీ అధ్యక్షులు కాంబ్లే సుధాకర్ మాంగ్, ఉపాధ్యక్షులు నామ్ వాడ్ రమాకాంత్ మాంగ్, కార్యదర్శి ఎస్.దిలీప్ మాంగ్, కె.భానుదాస్ మాంగ్, ఎస్.మాధవ్ మాంగ్, డి.భానుదాస్ మాంగ్‌తో పాటుగా మాంగ్ సమాజ్ బంధువులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పీసీ సర్కార్ మ్యాజిక్ షో..



నవతెలంగాణ-బేగంపేట్

పీసీ సర్కార్ మ్యాజిక్ షో ఉత్సాహంగా ప్రారంభమైంది. మాస్టర్ పీసీ సర్కార్ పౌరుష్ ప్రదర్శన చూపరులను మంత్రముగ్ధుల్ని చేసింది. వాటర్ ఇండియతో పాటు ఒక పెద్దకాలి డబ్బాలో ఒక బాలుడు ఉంచి బయటనుంచి కత్తులతో పొడుస్తారు... ఐన ఆ బాలుడికి ఎలాంటి గాయం కాదు.. ఆ సన్నివేశం స్టేజ్ మీద ఉన్న వ్యక్తి మ్యాజిక్ చేస్తూ చేస్తూ ఉన్నట్టుండి ఒకేసారి ప్రేక్షకుల వెనకాల ప్రత్యక్షమైతాడు.. ఈ సన్నివేశాలన్ని ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నెల 19 వరకు ప్రతి శని, ఆది వారాల్లో రెండు షోలు (సాయత్రం 4గంటలకు, తిరిగి 7 గంటలకు) అవుతాయని నిర్వాహకులు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

- హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ పారిశుధ్య సిబ్బందికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి ఆదివారం పారిశుధ్య కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు. న్యూబోయిన్‌పల్లి పబ్లిక్ సెక్టార్ కాలనీలో సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోహైల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి పారిశుధ్య కార్మికులకు కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. కాలనీలలోని పరిసరాలను శుభ్రంగా ఉన్నాయంటే అది పారిశుధ్య కార్మికుల కృషే అన్నారు. పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి సమాజం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికుల కోసం సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోహైల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కిట్స్ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, పారిశుధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవ వల్లే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పారిశుధ్య కార్మికులను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. తాను కూడా ప్రతీ నెల పారిశుధ్య సిబ్బంది కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలన్ని పారిశుధ్య కార్మికులకు అందేలా చూస్తానని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ట్రెంచింగ్ లాండ్ ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అక్కడ పేదలకు ఇండ్లు కట్టించే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. పారిశుధ్య కార్మికులకు ఎలాంటి సమస్య ఉన్నా, ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయం కావాలన్నా తన క్యాంపు కార్యాలయంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

ద్వారక నగరాన్ని పునరావిష్కరించేందుకు కృషి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇట్స్ సిక్స్త్ వావ్ సంస్థ సహకారంతో ముందుకు వెళుతున్న ద్వారకా క్యాంపెయిన్ శ్రీకృష్ణ జలజప దీక్షతో సముద్రంపై రికార్డు సృష్టించి ప్రాచీన ద్వారాక నగర పున:నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తుందని ప్రసిద్ధ చరిత్రకారుడు రవీంద్రజిత్ తెలిపారు. ఫిబ్రవరిలో ద్వారకా సముద్రంపై గిన్నిస్ రికార్డు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇట్స్ సిక్స్త్ వావ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ద్వారక నగరంపై కొన్నేండ్లుగా చేస్తున్న పరిశోధనల కార్యక్రమాలలో కొన్ని నిజాలు తెలియని ప్రపంచ నీటి లోతట్టు నగరాల దినోత్సవం (World Sunken City Day) సందర్భంగా (డిసెంబర్ 21న) ద్వారకలో జై ద్వారకా క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన శ్రీకృష్ణ జల జప దీక్షతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో శ్రీకృష్ణ జల జప దీక్ష చేసిన రవీంద్రజిత్ టీమ్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అడ్జడికేటర్, స్వర్ణ వినయ్ భాయ్ పాత్రలే సర్టిఫికెట్ అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2024 డిసెంబర్ 21న ద్వారకలో 'జై ద్వారకా' క్యాంపెయిన్‌లో భాగంగా ప్రపంచ నీటి లోతట్టు నగరాల దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ జల జప దీక్షకూ గానూ తనకు ఈ సర్టిఫికెట్ లభించిందన్నారు. గుజరాత్ పర్యాటక మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందనీ తెలంగాణ రాష్ట్ర పౌరుడిగా ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రపంచ రికార్డుల్లో భాగమవ్వడం గర్వంగా ఉందని అన్నారు. శ్రీకృష్ణ జల జప దీక్షలో 70 మంది పాల్గొన్నరానీ ప్రపంచ పర్యాటక రేస్‌లైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 17న ద్వారకా సముద్రం నీటిపై "జై ద్వారకా" లోగో రూపాన్ని700 మందితో రూపొందించ బోతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జై ద్వారకా ప్రచార ఆర్గనైజర్, ఇట్స్ సిక్స్త్ వావ్ ప్రెసిడెంట్ షాహీ ఖాన్, జై ద్వారకా ప్రచార అంతర్జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ మీనాక్షి పద్మనాభన్, ఇట్స్ సిక్స్త్ వావ్ ఇండియా చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ చైర్మెన్ కలదర్ వల్లం, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అడ్జడికేటర్, కూచిపూడికి అంతర్జాతీయ రాయబారి స్వర్ణ శ్రీ, ఇంటర్నేషనల్ చైర్మన్ కిషోర్ పుల్ల తదితరులు పాల్గొన్నారు.

'హోప్' నిర్వహించిన యశోద హాస్పిటల్స్



నవతెలంగాణ-బేగంపేట్

యశోద హాస్పిటల్స్ HOPE (హారిజన్స్ ఆఫ్ ఆంకాలజీ ప్రాక్టీస్ అండ్ ఎడ్యుకేషన్)ని నిర్వహిస్తుంది. ఇది స్త్రీ జననేంద్రియ క్యాన్సర్‌లలో ఇటీవలి పురోగతిపై ఒక సమావేశం. యశోద హాస్పిటల్స్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం కొత్త CME సిరీస్‌ని విజయవంతంగా చేసింది. మొదటి అధ్యాయం గైనకాలజీ క్యాన్సర్‌లపై దృష్టి సారించింది. ఈ సిరీస్‌కి దేశవ్యాప్తంగా 350 మంది గైనకాలజిస్టులు హాజరయ్యారు. అత్యాధునిక సెంటర్, హైటెక్ సిటీ బ్రాంచ్ ఆఫ్ యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్ సర్వైకల్, ఎండోమెట్రియల్ క్యాన్సర్‌లకు సంబంధించి ఇటీవలి అప్‌డేట్‌లను చర్చించడానికి అగ్ర జాతీయ సర్జికల్ ఆంకాలజిస్ట్‌లు, మెడికల్ ఆంకాలజిస్ట్‌లు, రేడియేషన్ ఆంకాలజిస్ట్‌లు, గైనకాలజిస్ట్‌లను ఒకచోటకు చేర్చింది. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటిలి మాట్లాడుతూ.. గర్భాశయ, ఎండోమెట్రియల్ క్యాన్సర్ల దశలో ఇటీవలి అప్‌డేట్‌లు, సర్విక్స్ HPV వైరల్ మేనేజ్‌మెంట్ అప్‌డేట్‌లు, రోబోటిక్ సర్జరీలలో పురోగతి, రియల్ వర్ల్డ్ కేస్ సినారియోలు, మేనేజ్‌మెంట్ MR లినాక్ ఆధారిత అడాప్టివ్ రేడియోథెరపీలు చికిత్స ఫలితాలను ఎలా ప్రభావితం చేశాయి వంటి జ్ఞానోదయమైన చర్చలతో ఈ ఈవెంట్ సుసంపన్నమైంది. రేడియోథెరపీ దుష్ప్రభావాలను తగ్గించే విషయంలో స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లలో రోగులు వేగంగా కోలుకుంటారు. MR బ్రాకీథెరపీపై ప్రత్యేక దృష్టి యశోద హాస్పిటల్స్ రోగులకు అత్యంత సరసమైన ఖర్చుతో నొప్పిలేకుండా చికిత్స అందించడానికి ఎలా కృషి చేస్తున్నాయి అనే దానిపై చర్చించారని డాక్టర్ .పవన్ గోరుకంటిలి తెలిపారు. యశోద హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సునీత ములింటి మాట్లాడుతూ.. హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్‌లో మేము MR లినాక్ వంటి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రోగులకు అత్యంత ఖచ్చితత్వంతో చికిత్స ఫలితాలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. కణితి నియంత్రణ రేట్లను పెంచడం ద్వారా తక్కువ సాధ్యం దుష్ప్రభావాలతో సాధారణ కణజాలాలకు రేడియేషన్ మోతాదులను తగ్గించడం ద్వారా. హోప్ 2025, యశోద హాస్పిటల్స్‌లో విజయవంతంగా నిర్వహించబడింది, గైనకాలజీ క్యాన్సర్‌లలో ఇటీవలి పురోగతులు, హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్‌లో జరుగుతున్న సాంకేతిక పురోగతుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శాంత కుమారి, డాక్టర్ సునీత అల్లంకి, ప్రముఖ ఆంకాలజిస్టులు డాక్టర్ సునీత మూలింటి, డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, డాక్టర్ బెతునే నాయుడు, డాక్టర్ కిరణ్ కుమార్ వంటి గైనకాలజీ దిగ్గజాలు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

- పోలీసులకు ఫిర్యాదు చేసిన మంత్రి పీఏ



నవతెలంగాణ-బంజారాహిల్స్

సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారాలపై ఆదివారం హైదరాబాదులోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తిగత సహాయకుడు సైదులు ఫిర్యాదు చేశారు. సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం వెలుగులపల్లి గ్రామ పరిధిలోని సింగారం తండాకు చెందిన భూ వ్యవహారంలో తన ప్రమేయం లేకుండా కొంతమంది సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్నానని, కానీ కుట్రపూరితంగా కొంతమంది వాట్సాప్ ద్వారా తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. తన పరువుకు భంగం కలిగించేలా జరిగే దుష్ప్రచారాలకు ఇకపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించినట్టుగా సైదులు పేర్కొన్నారు. తాను చేసిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేశారని, విచారం చేసి బాధ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని వివరించారు.

ఓయూ విద్యావంతుల వేదిక నూతన కమిటీ నియామకం



నవతెలంగాణ-ఓయూ

యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ఆదేశాల మేరకు విద్యావంతుల వేదిక అధికార ప్రతినిధి నోముల శేషు యాదవ్ ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యావంతుల వేదిక విద్యార్థి కమిటీని నియమించారు. వర్సిటీ యాదవ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా శ్రావణ్ యాదవ్ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం ప్రధాన కార్యదర్శిగా సిద్దు యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ యాదవ విద్యార్థులు సాయికుమార్, గణేష్, గుర్రం విజయ్, గంగరాజు, శరత్ పాల్గొన్నారు.


పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఫిట్‌నెస్ అండ్ కల్చరల్ వీక్



నవతెలంగాణ-ఓయూ

జార్జిరెడ్డి 77వ జయంతి సందర్భంగా జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిట్నెస్ అండ్ కల్చరల్ వీక్ అనే వినూత్న కార్యక్రమాలను ఆదివారం నుంచి 15 వరకు నిర్వహిస్తునట్టు జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్ నాగేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం ఫిట్నెస్ అండ్ కల్చరల్ వీక్ కార్యక్రమాలను ఓయూ ప్రొఫెసర్, సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జార్జిరెడ్డి ఓయూ కీర్తి, ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసిన మేధావని కొనియాడారు. ఆయన ఆచరించిన ఆదర్శనీయ అలవాట్లను ఆదర్శంగా తీసుకొని నేటి తరం యువత కూడా శారీరక దృఢత్వం, అధ్యయనం వంటి పద్ధతులను పాటించడానికి ప్రత్యేకంగా కల్చరల్ ప్రోగ్రాం తీసుకోవడం విద్యార్థి ఉద్యమ చరిత్రలోనే నూతన ఒరవడి అని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థులు సమాజ మార్పుకు జార్జి రెడ్డి లాంటి నేతలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతిలు మాట్లాడుతూ.. దేశంలో అధికార కేంద్రీకరణ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీవ్రతరం చేస్తున్న నేపథ్యంలో భిన్నత్వంలో ఏకత్వ విధానాన్ని కాపాడుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు కోటేశ్వర్, శివకుమార్, ధనుష్, సతీష్, నవ్య శ్రీ, ప్రణీత, సంతోష్, పవన్, అర్తి, సౌజన్య పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి నుంచి బయలుదేరిన స్వాములు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోయిన్పల్లిపలి నుంచి ఆదివారం అయ్యప్ప స్వాములు శబరికి బయలుదేరారు. ఈ సందర్భంగా శ్రీ పెరమాల వెంకటేశ్వర దేవస్థాన మాజీ డైరెక్టర్ పి.నరేష్ వారికి సన్మానాలు చేసి సాగనంపారు. అంతకుముందు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరశురాము, రాజు, శ్రీకాంత్, సురేష్, టింకు, రీతుక్‌తో పాటే పలువురు స్వాములకు నరేష్ సన్మానించి పంపించారు.

భావితరాల భవిష్యత్తు బడిలో ఉంది

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భావితరాల విద్యార్థుల భవిష్యత్తు బడిలో ఉందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామరాం డివిజన్ పరిధి, ఆదర్శనగర్ హెచ్.ఏ.ఎల్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఐ -స్కూల్‌ను కేకేఎం ట్రస్ట్ చైర్మెన్, డివిజన్ కాంగ్రెస్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కూన మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పిన విధంగా ప్రపంచంలోనే అత్యంత పదునైన ఆయుధం విద్యేనని ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాయి వంశీ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జి.భావన నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌరీ, దయాకర్, కృష్ణ, బాబు పాల్గొన్నారు.



సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలి

● ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-సిటీబ్యూరో/మేడ్చల్

విద్యార్థినుల జీవితాలతో చెలగాటం ఆడిన సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. అమ్మాయిల వీడియోలను ఫోన్‌లో రికార్డు చేసి బయటికి రాకుండా డిలీట్ చేసి భవిష్యత్‌లో అమ్మాయిలకు భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ద్యార్థినుల ప్రయివేటు వీడియోలు పెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసిన చైర్మెన్ గోపాల్ రెడ్డి, వార్డెన్ ప్రీతిరెడ్డిని రిమాండ్‌కి తరలించాలనీ, ఈ విషయమై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అమ్మాయిలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంతో విద్యార్థుల పోరాటం ఫలించిందన్నారు. విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ అభినందనలు తెలుపుతుందనీ, దుండగుల అరెస్టుని స్వాగతిస్తున్నామని చెప్పారు. కాలేజీలో అమ్మాయిల ప్రయివేటు వీడియోలు చిత్రీకరించడాన్ని ఖండిస్తూ రెండు రోజులు పాటుగా అమ్మాయిలతో పాటు ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహించిందనీ, దుండగులను పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయడంతో సంతోషిస్తున్నట్టు తెలిపారు. అమ్మాయిలకు అండగా నిలవాల్సిన కాలేజీ యాజమాన్యమే నిందితులకు సహకరించిందన్నారు. అమ్మాయిల హాస్టల్స్‌కి భద్రత లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనీ, విద్యార్థినులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరం అన్నారు. వీడియో రికార్డింగ్‌లు జరగలేదని కాలేజీ యాజమాన్యం సిగ్గు లేకుండా మాట మార్చడాన్ని తప్పుపడుతున్నట్టు తెలిపారు. వీడియో రికార్డింగ్ జరగలేదని అమ్మాయిల పైనే నిందలు మోపే విధంగా కళాశాల యజమాన్యం వ్యవహరించిందన్నారు. ఎలాంటి ఘటన జరగకపోతే ఎందుకు ఇద్దరిని అరెస్టు చేశారు అని ప్రశ్నించారు. తమ వీడియోలు రికార్డు చేశారని అమ్మాయిలు బయటకు వచ్చి చెబుతుంటే వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా కాలేజీ యజమాన్యం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్న సీఎంఆర్ కాలేజీ చైర్మెన్ చామకూర గోపాల్‌రెడ్డి, వార్డెన్ ప్రీతిరెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చి క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని కోరారు. కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



పోలీసుల వివరాల ప్రకారం ఏ-1 నందకేశ్వర్, ఏ-2 గోవింద్ కుమార్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారనీ, అదే తరహాలో కళాశాలలో వీడియోల రికార్డింగ్‌ను ప్రోత్సహించిన గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు జంగారెడ్డి, నారాయణ, మరియు వార్డెన్ ప్రీతిరెడ్డిపైన కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, కార్తీక్, మహేశ్వర్, నాయకులు రమ్య, హరణివల్లి, కీర్తన, రామ్‌చరణ్, అజయ్, శ్రీకాంత్, కర్ణాకర్, ప్రణయ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలుముందుకు తీసుకెళ్లాలి..



● అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఏం వినోద

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాలను నేటితరం మహిళలు, ప్రజలంతా ముందుకు తీసుకెళ్లాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఏం.వినోద పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంల.. ఆదివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని.. మూసాపేట్ రాఘవేంద్ర నగర్ కాలనీలో సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి ఆమెతో పాటు కూకట్ పల్లి మండల ఐద్వా నాయకురాలు నాగమణి, కృష్ణవేణి, పెంచలమ్మ, గంగాదేవి, సీపీఐ(ఎం)కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, ఎం.నరసింహలు పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1831లో జనవరి 3న సావిత్రి బాయి పూలే జన్మించారని 1840లో మహాత్మ జ్యోతిరావు పూలేను వివాహం చేసుకొని చదువులు నేర్చుకొని భారతదేశంలో మొట్టమొదటి మహి ళా ఉపాధ్యాయురాలుగా ఎదిగారన్నారు. మహిళలకు చదువుకోలేని సమాజంలో అనేక అభిమానులతో ఉన్నటువంటి సమాజంలో చదువు నేర్పించాలని చెప్పి మహిళలకు శూద్రులకు అంటరాని వారికి అందరికీ చదువులు నేర్పించారన్నారు. అగ్రవర్ణాల వేధింపులు ఎన్ని ఇబ్బందులకు గురిజేసిన ధైర్యంగా ముందుకు వెళ్లి వాళ్లకు చదువులు చెప్పారని అన్నారు. బాల్య వివాహాలకు,సతీసహమణానికి ,అంటరానితనానికి, అసమానతలకు వ్యతిరేకంగా సత్య శోదక్ సమాజ్ ను ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని కొనియాడారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాఘవేంద్ర నగర్ బస్తీ కమిటీని ఎన్నుకున్నారు కమిటీ కార్యదర్శిగా సిహెచ్ నాగమణి ,అధ్యక్షురాలిగా ఎస్ పెంచలమ్మ, కోశాధికారిగా కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా పి గంగాదేవి, సహా కార్యదర్శిగా లలిత, కమిటీ సభ్యులుగా ఎం శాంతమ్మ పి శారద, కే పద్మ, కె రమాదేవి లు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు మహిళా సంఘం సభ్యత్వం బస్తీలో చేర్పించారు.

CHANGE OF NAME

I **P.SWETA,** W/o M.ANAND REDDY aged about 44 years, R/o 2-1-76/1, Flat No.201, 2nd Floor, Prema Nilayam, Street No.17, Opp Moon Cafe Hotel, Nalla kunta, Hyderabad-500 044, Hyderabad District, Telangana, Changed My Name to **MARAM SWETHA REDDY** W/o M.ANAND REDDY

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.NO. 65 OF 2020
BETWEEN:
Sri.Manne Satya Narayana ...Plaintiff
AND
Smt. Nirmala Nangidamand others ....Defendants
NOTICE
To,
(D1) Nirmala Nandigam, W/o.Dr.N.Veerendar, Aged about 60 years, Occ: Doctor, R/o. H.No.1-1-725/B/1/2, Gandhi Nagar, Hyderabad, Pin Code.500080.
Whereasthe Plaintiff filed above suit for Declaration and consequential injunction against yourtowards Sy.No.431/EE admeasuring Ac-0-28 guntssituated atChitkul Village,Patancheru Mandal, Sangareddy District.The above caseis posted on 30-01-2025 at 10-30 AM for yourappearance. On the said date in above said Court you have to appear either in person or through Advocateif you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.
//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN, MOHAMMED ADIL, G.RAKESH, K.VENKATESH, D.NAGAIAH
Advocates, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A.NO.850 OF 2024
IN
O.S.NO.528 OF 2016
BETWEEN:
Smt.B.Shoba Rani (Since Deceased) & 4 others ...Petitioners/ Proposed Plaintiffs
AND
C.Satyanarayana (Since Deceased Per LR's) & 14 others ...Respondents/Defendants
To,
Laddiparla Kiran Kumar, S/o. Late Kishtaiah aged:53 yrs, Occ: Business, R/o: H.No.16-11-511/C/62, Pratapnagar,Moosarambagh, Dilsukhnagar, Hyderabad-500036.
(Respondent /Defendant No.15)
Please take notice that the petitioners/proposed plaintiffs in the above suit have filed Legal Representative petition under Order 22 Rule 3(1) of C.P.C in I.A 850 of 2024, seeking their impleadment in the above suit as legal heirs and successors of deceased plaintiff Smt.B.Shoba Rani, who died on Dt. 08-04-2024. You are hereby informed through this notice to appear before Hon'ble X Additional Chief Judge City Civil Court, At, Hyderabad either personally or through your Counsel on 28th January 2025 at 10.30. A.M failing which Hon'ble court may proceed as per law.
// BY ORDER OF THE COURT//
J.VENUGOPAL
Advocate
Off: Flat No. 203-A Mayfair Gardens Rd. No.12, Banjara Hills Hyderabad-500034
Mobile:9848933574
COUNSEL FOR PETITIONERS

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని



● ఎమ్మెల్యే కేపీ. వివేకనంద్‌కు వినతి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులోని "సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యంగా సాయి సంకల్ప్ కాలనీలోని రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4 లో రోడ్డు మంజూ రు అయినా.. ఇంకా పని చేపట్టడం లేదని, అదేవిధంగా వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉందన్నారు. గతంలో కాలనీలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండేవన్నారు. నేను 140 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద వాటర్ ట్యాంకును నిర్మించి నీటి సమస్యను తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవ సేవగా ఆస్పత్రులు పనిచేయాలి రీచ్ హాస్పిటల్" ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి హిల్ కౌంటి సమీపంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో.. నూతనంగా ఏర్పాటు చేసిన "రీచ్ హాస్పిటల్"ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్స్ మానవసేవయే మాధవ సేవగా నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేట ర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో "హనుమాన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ " ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన విజేతలకు - రన్నర్స్‌కు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు."హనుమాన్ టోర్నమెంట్ సీజన్ "అభివృద్ధికి తన వంతు సహాయ సాకారాలు ఉంటా యని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని ప్రథమ , ద్వితీయ జట్ల విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలప్ప ,ఎశ్వంత్, చక్రి, వేముల , రమేష్, మహేష్, శివ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి , సంప్రదాయాలు కాపాడుకోవాలి

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని అందించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎస్ రెడ్డి నగర్ ఫేస్-1 లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు. పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వాటిలో మేటిగా ముగ్గు వేసిన వారిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడమే కాకుండా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానాటికి కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం ఎం.ఎస్ రెడ్డి కాలనీ ఫేస్-1 అధ్యక్షుడు సంపత్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ పరమేశ్వర్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ జనరల్ సెక్రటరీ చక్రవర్తి, క్యాషియర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్,ప్రతాప్ రెడ్డి,బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గోదాదేవి అమ్మవారి సారె



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో, ధనుర్మాస సందర్భంగా.. మార్గాలి ఉత్సవాల భాగంగా.. గోదాదేవి అమ్మ వారికి భక్తులు సమర్పిం చిన సారె కార్యక్రమంలో.. కూకట్‌పల్లి శాసనసభ్యులు కృష్ణ రావు, సతీమణి లక్ష్మి బాయ్‌తో కలిసి, వివేకానంద నగర్ కార్పొరే టర్ మాధవరం రోజా దేవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం..

నవతెలంగాణ-దుండిగల్

బౌరంపేట సబ్‌స్టేషన్ వార్షిక నిర్వహణ పనుల కారణంగా కోకా-కోలా ఫీడర్, బౌరంపేట్ విలేజ్ ఫీడర్, కేవి ఆర్ ఫీడర్, బౌరంపేట్ కేబుల్ ఫీడర్, ఏజిఎల్ ఫీడర్, జెన్నూరు ఫీడర్ల పరిధిలో ఉదయం 10:00 గం॥ నుంచి మధ్యాహ్నం 2:00 గం॥ ల వరకు సింహపురి కాలనీ, ఎస్‌బిఐ కాలనీ, మై స్పేస్ -1,2, బౌరాంపేట్ గ్రామం, కేవీర్ కాలనీ, ఆర్ కే టౌన్‌షిప్, ల్యాండ్‌మార్క్-2, డీజే హెూమ్స్, ప్రణీత్ బ్లూమ్స్, గోకుల్ భరుదవన్, డిఆర్ కే ఇంజి నీరింగ్ కళాశాల, ఆకాశ డెవలపర్స్, ప్రణీత్, ప్రణవ్ మీడోస్ స్కూల్, జూమ్‌పేట్ రోడ్ ,మొదలైన ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట విద్యుత్ శాఖ ఏఈ బి.సాయికిరణ్ తెలిపారు.

ఘనంగా శ్రావణ్ గౌడ్ కుమార్తె హాఫ్ శారీ ఫంక్షన్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ రోడ్ నెంబర్ 3 లో బీజేపీ నాయకుల బత్తుల శ్రావణ్ గౌడ్, లావణ్య దంపతులు వారి స్వగృహం నందు ఆదివారం వారి కుమార్తె ధృతి గౌడ్ హాఫ్ శారీ ఫంక్షన్ ,కుమారుడు రుత్విక్ గౌడ్ దోతీ సెర్ మోనీ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హజరయ్యారు. అనంతరం ధృతి గౌడ్, రుత్విక్ గౌడ్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, బీజేపీ నాయకులు జి.వినోద్ కుమార్, హరి బాబు, ఆకుల రాము, పితాని చెంద్ర శేఖర్, రామా నాయుడు, కామేశ్వర్ రావు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో

బీసీ జెండా ఎగరాలి

● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మెన్ టీ.చిరంజీవులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో త్వరలో జరుగు పంచాయతీ ఎన్నికల్లో జనరల్ సీట్లలో బీసీలు అభ్యర్థులుగా నిలబడి గెలవాలని ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మెన్ టీ. చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ ఘట్కేసర్‌లోని జేకే కన్వెన్షన్ హాల్లో 'పంచాయతీ ఎన్నికలు బీసీల పాత్ర' అనే అంశంపై బీసీ ఇంటలెక్చువల్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలతో కలిసి పనిచేసి ప్రజల విశ్వాసం చూరగొని సర్పంచ్, వార్డు మెంబర్లుగా, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీ నేతలకు గెలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల పరిణామ క్రమం ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ.. బీసీలు ఏకమై బీసీ అభ్యర్థులు గెలిచేందుకు ఐక్యం కావాలని ఆయన కోరారు. గతంలో పల్లెల్లో, పట్టణాల్లో బీసీలకు చైతన్యం లేకపోయదని ఇప్పుడు రాజ్యాధికార చైతన్యం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో పల్లెలో బీసీ చైతన్యం వెల్లువిరిసేందుకు కషి చేసి బీసీ అభ్యర్థులు గెలవాలని ఆయన అన్నారు. బీసీ నేతలను ఐక్యత చేసేందుకు కుల సంఘాల నేతలు కూడా కషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, కచ్చితంగా గెలిచే విధంగా వ్యూహాత్మక ఎత్తుగడలు అవలంబించాలని వివరించారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలు గెలిపిస్తారని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉండి ఎన్నికల్లో గెలవాలని ఆయన సూచించారు. కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తూల్ల ఉమా మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పట్ల స్పందించి వాటి పరిష్కారం కోసం కషి చేస్తే ప్రజలు గెలిపిస్తారని, ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంటా రాముల యాదవ్ తన అనుభవాలను వివరించారు. ప్రముఖ బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వరులు పటేల్, పట్టే జానయ్య యాదవ్, తమ్మడబోయిన అర్జున్, చామకూర రాజు, కేవీ గౌడ్, అవ్వరు వేణు కుమార్, కొండల గౌడ్, సాయి కుమార్, డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్, చాపర్తి కుమార్ గాడ్గే, గోరా శ్యామ్ సుందర్‌లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS: AT: HYDERABAD
I.A.No. 474 OF 2023
IN
I.A.No. 346 OF 2019
IN
O.S.NO. 1023 OF 2010
BETWEEN:
1. Sri JairamJadhav (Died as per Lr'sS.No 10 to 17)
2. Smt. RadhaJadhav D/o. late PirajiJadhav, And W/o. Sri Babu Rao Suryavanshi, Aged about: 70 Years, Occ: Retd Govt. Employee, R/o/ B-740,NGO. Colony, Vana sthalipuram, Ranga Reddy District.
3. Smt. KalavathiJadhav D/o. Late PirajiJadhav (Died Per Lrs)
4.Smt. RohiniJadhav D/o. late PirajiJadhav, And W/o. Sri Bhaga wan Narayan Patwar, Aged about: 67 Years, Occ: Housewife, Resi dent of Post DewhadiGamdjo Ward, Indira Nagar, TumserRoad, T.Q. TumerDistrcit, Bhandara-441912, Maharashtra.
5. Smt. Indira Kumari D/o. late Piraji Jadhav, And W/o. Sri KhalistaDisouza, Aged about: 60 Years, Occ: Housewife, R/o. C/o. H.No. 1-1-21/51, Plot No.3, Road No.13, Rameshwara Nagar, Hyder nagar, Hyderabad-500072.
6. Sri. M. Narayan Reddy S/o. M. Ram Reddy, S/o. M.Ram Reddy, Aged about: 70 Years, Occ: Retired Employee.
7. Sri M. Venu Gopal Reddy S/o. MK. Narayan Reddy, Aged about: 39 years, Occ: Pvt Employee,
8. Sri M. Ravindar Reddy S/o. M. Naryana Reddy, Aged about: 37 Years,
9.Smt. W. Preethi D/o. M. Narayan Reddy, And W/o. Sri W. Satish Kumar Aged about: 33 Years, Occ: Household. Plaintiffs 6 to 9 are all residing at Plot No.57, H.No. 1-1-21/65, Road No. 9, Ram Naresh Nagar, Hyderabad - 500072.
10. Smt. Nirmala Jadhav, W/o Late Jadhav, Aged about 74 Yrs, Occu: House wife, R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104.
11. Smt. SeemaRavindrakamlakar, W/o. Ravindrakamalakar, Aged about 49 Yrs, Occu: House wife, R/o 12-A SHIVDAYAL ANNEX, AMRAVATI ROAD, HINDUSTAN COLONY, PO:- UNIVERSITY CAMPUS, NAGPUR, MAHARASHTRA - 440033
12. Smt. Shah VinaViralkumar W/o.Shah Viral Kumar, Aged about 47 Yrs, Occu: House Wife, R/o 138, MAIN BAZAR, VYARA, GUJRAT - 394650
13. Miss MadhuriJadhav D/o late Jadhav jairam, Aged about 46 Yrs, Occu: House Wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
14. Smt. Uma Parag Joshi, W/o Parag Joshi, Aged about 45 yrs, Occu: House Wife, R/o HOUSE NO.1476/25 NEW SHANKAR NAGAR ROAD, RAUT NAGAR, KHARBI, HUDKESHWAR, B.K PIPLA NAGPUR, MAHARASHTRA - 440034
15. Smt. ParonigarGeetaPiyush, W/o PiyushParonigar, Aged about 44Yrs, Occu: House wife, R/o C-303 PALAK RESIDENCY OPP. NILKANTH RESIDENCY, CROSS ROAD KOSAD, AMROLI, SURAT, GUJRAT - 394107
16. Miss. TriveniJaiaramJadhav, D/o late Jai Ram Jadhav, Aged about 42 Yrs, Occu: House wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
17. Suvarn Kumar JairamJadhav, S/o late Jaiaram Jadhav, Aged about 39 Yrs, Occu: Private Job, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104.
18. Smt: Komal Sandeep Chokhni, W/o Sandeep ChokhniDatt, Aged about 35 years Occupatin House Wife, R/o Road Thologaonkalamb, ThaiogoanYavathmal, Maharastra - 445401.
19. Smt: KetkiSuvarnkumar, W/ o Suvarnkumar Jadhav, Aged about 35 years, occ: House wife, R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
20. Smt. Pornima Prakash Malve, W/o. Sri Prakash Malve, Aged: 29 years, Occ: Housewife, R/o. KALA MARUTI ROAD, OLD CITY, NEAR KALA MARUTI MANDIR, AKOLA(RURAL), AKOLA, MAHARASHTRA 444002 ....Petitioners/ Plaintiffs
AND
1. Sri NiranjanJadhav(Died), S/o. late Piraji Jashav, Aged about: 79 Years, Occ: Tailor, R/o. CIB Q. No. 792/C, Municipal H.No.11-6-820, Red Hills, Nampallly, Hyderabad.
2. Sri Deepak Kumar Jadhav S/o. Late PirajiJadhav, Aged about: 64 Years, Occ: Pvt, Employee, R/o. CIB Q. No. 792/C, Municipal H.No. 11-6-820, Red Hills, Nampallly, Hyderabad.
3. Sri. RajkumarJadhav S/o. Late PirajiJadhav, Aged about: 62 ,Occ: Self Employeed, R/o. Block No.3 Years 02, Gulmohar Apartments, Nampally, Hyderabad.
4. Sri D.P. Jadhav (Died), S/o. late Piraji Jadhav, Aged about: 88 Years, Occ: Retd. Asst. Commissioner of Police, R/o. Vasant Oscara, LBS Mumbai West, Mumbai - 400080.
5. Navaneetha D/o. Niranjanjadhav, Aged about: 34 Years, Occ: House hold, R/o. C.I.B. Q.No. 792/C, Municipal, H.No. 11-6-820, Red Hills, Nampally,Hyderabad .... Respondents/Defendants.
KNOW ALL MEN BY THIS NOTICE
That as per the Order of Hon'ble Court the Schedule House property No. CIB Quarter No. 792/C bearing No. 11-6-820 admeasuring to 52.62 Sq.Yards or equivalent to 49.848 Sq.Meters, Situated at Red Hills, Nampally, Hyderabad bounded by: North : CIB Q.No. 793/C, MCH No. 11-6-821, South: CIB Q.No. 791/C, MCH No. 11-6-819, East: CIB Q.No. 786/C, MCH No. 11-6-723, West: Road, will be sold in Public Auction on 07-02-2025 at 2.30 p.m. at City Civil Court Complex, Hyderabad-2 estimated market value of the property interested persons to contact Sri A. CHANDRA SHEKAR, V. SHASHI KANTH REDDY Advocates, for that purpose. Auction participants have o Deposit an amount of Rs10,000/- as auction money and the successful Bidder have to pay the 25% of the Bid amount on the spot. Participants have tosubmit self-attested Xerox Copy their Aadhar Card, Pan Card, and I.D.Proof and should bring Original for Verification. Granting of time to successful Bidder for payment of balance amount is at the ole discretion of Hon'ble Court. If the successful Bidder fails to pay theBalance amount of sale consideration within stipulated time. The earnest money will be forfeited. And Deposit of Auction Money will be returned back to those un-successful Participants/Bidders.
//BY THE ORDER OF THE HON'BLE COURT//
A.CHANDRA SHEKAR
V. SHASHI KANTH REDDY
Advocates & Associates, #4-7-132/13, Maruthi Nagar, Attapur, R.R.Dist-500048
Cell :7013252543, 8125676232

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
I.A.No.1096 of 2024
IN
O.S.No.171 of 2022
(Old O.S.No.1274 of 2013)
Between:
Smt.N.Ramulamma ...Petitioner/Plaintiff
And
Smt.Jyothi and Others ...Respondents/Defendants
NOTICE
To
Smt. Jyothi (Respondent/ Defendant No.1) R/o. H.No.3-9-27 7/4, Saraswathi Nagar Colony, L.B Nagar, Ranga Reddy District-500074, Telangana State.
Please take notice that the Petitioner/Plaintiff has filed a petition Under Sec. 5 of Limitation Act, Vide I.A.No.1096 of 2024 in O.S. No.171 of 2022 (Old O.S No.1274 of 2013) and further the Petitioner/ Plaintiff has filed a petitions Under Order XXII Rule 4 R/w Sec.151 CPC and Under Order XXII Rule 9 R/w Sec.151 CPC in O.S.No.171 of 2022 (Old O.SNo.1274 of 2013) on the file of the Hon'ble II Addl. District and Sessions Judge, Medchal-Malkajgiri District at Medchal. The above said I.A stands posted to 24.01.2025 and you are hereby advised to appear before the above Hon'ble Court on 24.01.2025 at 10.30 a.m., either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.
//BY ORDER//
Sd/-
M/s.K.Nagarjuna Rao
G.Randeep Raj
Advocates
Plot No.12, Sripuri Colony, Kakaguda, Karkhana, Secunderabad- 500015, Telangana State.
Cell No.9948997479/9705099599

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
సోమవారం | జనవరి 06, 2025 | www.navatelangana.com

శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 13 సుభాష్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాత్రిక శ్రీనివాస్ ఇటీవల కాలంలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి.. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్ వారి ఇంటికి వెళ్లాడు. అనంతరం శ్రీనివాస్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గుబ్బల రమణ, బొబ్బా ప్రసాద్, మల్లేష్ గౌడ్, పాటిల్, రంగనాథ్, చక్రి, నర్సింగరావు, మోహన్ రావు, మురళి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శ్రమ శక్తి గ్రహీత రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

హైద రాబాద్ బంజారా హిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ క్యాలెండర్, డైరీలు ఆవిష్కరణ



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొందించిన నవతెలంగాణ - 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకాని లక్ష్మణ్ ఆదివారం షాపూర్ నగర్ సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, గ్యారెంటీ కార్డులు ఇస్తామని.. 365 రోజులు గడిచిపోతున్న రూ.2 లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు ఏడాదికి రూ.12,000 పూర్తిస్థాయిలో అమలు ఊసేలేదన్నారు. కేంద్రంలో సైతం బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించాలని నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికల కంటే దీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుండా, ప్రజల కష్టాలను, కార్మికుల పక్షాన నిలబడి సమస్యలను తెలుసుకుంటూ.. అధికారులకు, పాలకులకు వారధిగా పని చేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఎలాంటి అవరోధాలు, ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ నూతన సంవత్సరములో సుఖసంతోషాలతో ఉండాలని, నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నవతెలంగాణ నార్త్ - వెస్ట్ మేనేజర్ జే.ఉపేందర్, సీనియర్ రిపోర్టర్ సరస్వతి నరేందర్ రాజు, కుత్బుల్లాపూర్ రిపోర్టర్ మన్నె వినోద్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, డి కరుణాకర్, దుర్గా నాయక్, ఎండీ.భాషా, ఎండీ.షాదుల్ , సిహెచ్ నరసింహ, తిమ్మప్ప, రాము, చంద్రకాంత్, గుర్రప్ప, సుంకిరెడ్డి, శేఖర్, గోపాల్, మధు పాల్గొన్నారు.

సింగారం నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సింగారం నరసింహ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా, వెల్మజాల గ్రామ వాస్తవ్యులు సింగారం నరసింహ తరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్న కుటుంబం వారిదన్నారు. జగద్గిరి గుట్ట డివిజన్ అంజయ్య నగర్ శాఖలో సభ్యత్వం తీసుకొని నాటినుంచి నేటి వరకు పార్టీకి ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త నరసింహ అన్నారు. ఒక సందర్భంలో శాఖ సహాయ కార్యదర్శిగా కూడా పని చేసిన ఘనత తనకు దక్కుతుందన్నారు.పెద్దలు ఎత్తిన ఎర్రజండాను తన భుజాలపై మోస్తూ బడుగు జీవుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నిరతంరం శ్రమించి ఎప్పుడు ఒక కొత్త ఆలోచనలతో ప్రజలకు జెండాను దగ్గర చేసే విధంగా వినూత్న ఆలోచనలు చేసే వారని గుర్తు చేసుకున్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వారి పూర్వీకుల ఉద్యమ స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలిపిన నర సింహ కృషిని పార్టీ ఎన్నడూ మరువలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజానాట్య మండలి సభ్యునిగా, కళాకారు నిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో నటనను ప్రదర్శించిన నరసింహ నేడు తను మన మధ్యలో లేకపోవ డం పార్టీ శ్రేణుల్లో తీరని దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తూ వారి కు టుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, శాఖా కార్యదర్శి వెంకటేష్, ప్రవీణ్, రాములు, సీనియర్ నాయ కులు డప్పు రామస్వామి, బాబు, వెంకన్న, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద టీఎస్‌యూటీఎఫ్ కుత్బుల్లాపూర్ మండల శాఖ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.జయ సింహారెడ్డి, సీనియర్ నాయకులు జీహెచ్ఎం పి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు ఎస్.పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి కె కుమార స్వామి, మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఎం.సంతోష్, స్టడీ సర్కిల్ కన్వీనర్ జి.సింహాచలం, దుండిగల్ మండల్ కోశాధికారి నారాయణరావు, పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్‌ల అభ్యున్నతికి కృషి
వీరశైవ లింగాయత్ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వీరశైవ లింగాయత్‌ల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆదివారం జగద్గిరి గుట్ట డివిజన్ శ్రీవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన "వీరశైవ లింగాయత్" జగద్గిరిగుట్ట విభాగం నూతన సంవత్సర క్యాలెండర్ (2025)ను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించిన వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులకు నా శుభాకాంక్షలు తెలుపుతూ గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో నా వెంట ఉంటూ నా గెలుపులో కీలకంగా వ్యవహరించిన వీరశైవ లింగాయత్ సమాజానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని వీరశైవ లింగాయత్ సమాజాభివృద్ధిలో నా వంతు సహాయ సహ కారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవ స్థానం మాజీ చైర్మెన్ వేణుయాదవ్, వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు కోనాపురం మల్లికార్జున్, గౌరవాధ్యక్షులు డిడిగె శంకర్, సలహాదారులు బోడపల్లి వీరశెట్టి, నాగేంద్రప్ప, రాములు, సంగమేష్ పాల్గొన్నారు.



నూతన కుర్మ సంఘం సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-దుండిగల్

నూతనంగ ఎన్నికైన కుర్మ సంఘం సభ్యులను బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ సన్మానించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ పరిధిలోని శంభీపూర్ గ్రామ నూతనంగ ఏకగ్రీవంగా ఎన్నికైన కురమ సంఘ అధ్యక్షులు పెద్దగొల్ల అక్కమొల్ల మనోహర్, కార్యవర్గ సభ్యులు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో జరగనున్న రేణుకా ఎల్లమ్మ, భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ జాతర మహోత్సవం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వీడని పీఠ ముడి..!

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 33 పంచాయతీలపై సందిగ్ధం
- ఏర్పాటు కాని కొత్త మున్సిపాల్టీలు
- నాయకులు, ఆశావహుల్లో ఉత్కంఠ
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మిగిలి ఉన్న గ్రామ పంచాయతీలపై పీఠ ముడి ఇంకా వీడలేదు. జిల్లాలో ఉన్న 33 జీపీలు కొనసాగుతాయా..? లేదా మున్సిపాల్టీల్లో విలీనమవుతాయా..? అనే విషయమై నేటికీ సందిగ్ధం నెలకొంది. ఇప్పటికే కొన్ని జీపీలను ఆయా మున్సిపాల్టీల్లో విలీనం చేయగా.. మిగిలిన పంచాయతీల పట్ల సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. కొత్త మున్సిపాల్టీల ఏర్పాటు లేకపోవడంతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారా..? పక్క జిల్లాలో విలీనం చేస్తారా..? లేక జిల్లాను విస్తరిస్తారా..? అనే చర్చ మొదలైంది. ఈ విషయమై నేటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడంతో అధికార యంత్రాంగంతోపాటు పోటీ చేయాలనుకునే నాయకుల్లోనూ అయోమయం నెలకొంది.

2016లో జిల్లా ఏర్పాటు..

2016లో జిల్లాల పునర్విభజనలో భాగంగా రంగారెడ్డి జిల్లా నుంచి విడిపోయి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రూపుదిద్దుకుంది. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, 61 గ్రామ పంచాయతీలతో రూరల్, 40 జీహెచ్ఎంసీ డివిజన్లతో అర్బన్‌గా జిల్లా ఏర్పాటైంది. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా ఓఆర్ఆర్‌కు ఆనుకుని ఉన్న గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేశారు. దీంతో జిల్లాలో మొత్తం 61 గ్రామపంచాయతీలకుగాను 28 జీపీలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేయగా.. మరో 33 పంచాయతీలు మిగిలాయి. కొత్తగా మూడు మున్సిపాలిటీలను ఏర్పాటు చేసి ఈ మిగిలిన గ్రామాలన్నింటినీ విలీనం చేస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 12 మున్సిపాల్టీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా.. అందులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక్కటి కూడా లేదు. జిల్లాలో కొత్త మున్సిపాల్టీల ఊసే లేకపోవడంతో మిగిలిన పంచాయతీల కొనసాగింపుపై అయోమయం నెలకొంది. దీంతో స్థానిక నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు అయోమయానికి గురవుతున్నారు.

మూడు మండలాలతో జెడ్పీ కష్టమే..?

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం మూడు మండల పరిషత్‌లు మాత్రమే మిగిలాయి. గతంలో కీసర, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, మేడ్చల్ మండలాలు ఉండేవి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేయడంతో ఘట్‌కేసర్, కీసర మండలాల్లోని గ్రామాలన్నీ సమీప మున్సిపాల్టీల్లో విలీనమయ్యాయి. మూడుచింతలపల్లి మండలంలో 13, శామీర్‌పేట మండలంలో 7, మేడ్చల్ మండలంలో 13 గ్రామ పంచాయతీలు మాత్రమే మిగిలాయి. ఈ 33 గ్రామాలు రింగు రోడ్డుకు దూరంగా ఉన్నాయి. మూడు జెడ్పీటీసీలతో జిల్లా పరిషత్ కొనసాగే అవకాశం లేదు. దీంతో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. మూడు ఎంపీటీసీ స్థానాలున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్‌పై ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

ఇప్పటికే దాదాపు ఏడాది కాలంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఇదే తరహా మరికొద్ది రోజులు నడిస్తే కేంద్రం నుంచి వచ్చే గ్రాండ్స్‌కు బ్రేక్ పడే అవకాశం ఉండటంతో సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులను చెల్లించి ఈ నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ అధికారులు ఓటరు జాబితాను సైతం సిద్ధం చేసి ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంకేతాలు రాగానే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జిల్లా విస్తరణ, విలీనంపై చర్చ..!

జిల్లాలో కొత్త మున్సిపాల్టీలను ఏర్పాటు చేయకుంటే మూడు జెడ్పీ స్థానాలతో జిల్లా పరిషత్ కొనసాగడం సాధ్యం కాదు. దీంతో జిల్లాను విస్తరిస్తారా..? అనే కొత్త చర్చ జరుగుతోంది. మిగిలిన గ్రామ పంచాయతీలను ఇతర జిల్లాలో కలుపుతారనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. సమీప మండలాలైన మనోహరాబాద్, బీబీనగర్, బొమ్మల రామారం మండలాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కలపాలని అధికారులు ప్రతిపాదనలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ నిర్ణయాన్ని విరమించుకున్నారు. జిల్లాలో కొత్త మున్సిపాల్టీల ఏర్పాటు లేకపోవడంతో మిగిలిన 33 జీపీల అంశం మరోసారి తెరపైకి వచ్చింది.

మహిళలు ప్రతిభను వెలికి తీయాలి



- ఆదర్శనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య
- సంక్రాంతి రంగురంగుల ముగ్గుల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారిలోని ప్రతిభను వెలికి తీయాలని ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీ పార్కులో ఆదివారం సంక్రాంతి రంగురంగుల ముగ్గుల ఆటల పోటీలను కమిటీ డైరెక్టర్లుతోపాటు మహిళ కమిటీ, ఆదర్శ నగర్ సంక్షేమ సంఘంతో కలిసి ప్రారంభించి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దాన్ని బాహ్య ప్రపంచానికి చూపించాలని తెలిపారు. సంక్రాంతి పండగ వరకు మహిళలకు త్రో బాల్, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, బెలూన్స్ బ్లాస్టింగ్, గ్లాస్ విత్ రింగ్, బాల్ ఇన్ టబ్, పురుషులకు క్యారం సింగిల్స్, డబుల్స్, కాయిన్ ఇన్ ద టేబుల్, రింగ్ ఆఫ్ బాటిల్, టగ్ ఆఫ్ వార్, చెస్ పోటీలు కొనసాగుతాయని వారు తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు వి.ఆంజనేయులు, నాగభూషణం, ఎస్.రవికుమార్, పి.నాంచారమ్మ ఎం.దుర్గ, దుర్గ భవాని, ఎస్.చంద్రశేఖర్, మహిళ మండలి అధ్యక్షురాలు బి.జనాభాయి కోటేశ్వరరావు, సంక్షేమ సంఘం అధ్యక్షులు డి.నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు శివలాల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హైదర్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదితామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హెూలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న.. వరద కాలువ పనుల నిమిత్తం జరుగుతున్న పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పలు కాలనీలలో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు.. మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్‌లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ప్రజలు ఆత్యవసర, శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నందున ప్రజలు సంయమనం పాటించాలన్నారు. ట్రాఫిక్ మళ్లింపుల దగ్గర క్రమశిక్షణతో అధికారులకు సహకరించాలన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

"ఫ్లై డాన్స్ స్టూడియో"ను ప్రారంభం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం నందు బీఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు..కొరియోగ్రాఫర్ గణేష్ కార్తికేయన్ ఆధ్వర్యంలో.. నూతనంగా ఏర్పాటు చేసిన "ఫ్లై డాన్స్ స్టూడియో"ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, సినీ యాక్టర్ ఆనంద్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లలను విద్యలోనే కాకుండా సాహిత్య కళల నందు ప్రోత్సహించి నట్లయితే వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి ఉన్నతస్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధి రాములు, ఆటో బలరాం, విజయ్ హరీష్, గోపి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి..



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కరాటే, కుంగ్‌ఫూ వంటి మార్షల్ ఆర్ట్స్ సాధనతో ఆత్మరక్షణతోపాటు శారీరక, మానసిక ధృఢత్వం సాధ్యపడుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం 130 డివిజన్ వాసులు శ్రీనివాస్, మహబూబ్, శంకర్ మాస్టర్స్‌ల ఆధ్వర్యంలో.. నిర్వహించిన అల్ ఇండియా మోడోతోవ నేషనల్ లెవెల్ కుంగ్ ఫు కరాటే పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నతనం నుంచి మార్షల్ ఆర్ట్స్ సాధన ద్వారా శరీరం మన అదుపులో ఉండడమే కాకుండా ఇంద్రియాలు సక్రమంగా పని చేస్తాయన్నారు. అంతే కాకుండా క్రమం తప్పని సాధన ద్వారా మత్తు పదార్థాలకు దూరంగా ఉండవచ్చునన్నారు. అనంతరం ఆయన విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలను వీక్షించారు. విజేతలకు పతకాలు, వివిధ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, కరణ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పాద్మ రావు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ పోస్టర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మగూడ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం "ఉత్కృష్ట" పేరిట ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్ మార్చి నెల 3,4,5 తేదీలలో నిర్వహించే పోస్టర్‌ను కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఖో ఖో, వాలీ బాల్, త్రో బాల్ వంటి అనేక క్రీడల పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలుగా ఎంబిఎ విభాగాధిపతి డా.నాగ రాజు, శ్రీమతి శైలజారెడ్డి, శ్రీనివాస్‌లు వ్యవహరించనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి, జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె పురుషోత్తమ ప్రసాద్, పిడిలు వంశీ కృష్ణ, వేణు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ వారి అలంకరణలో ఎమ్మెల్యే మనువరాలు



అమ్మవారి అలంకరణలో చిన్నారులు. కనువిందు చేశారు. ఆదివారం కూకట్‌పల్లి రామాలయంలో, గోదాదేవి సారె ఉత్సవ కార్యక్రమం, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు మనవరాలు, ఐరా, అధిర అమ్మవారి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

13 నవతెలంగాణ మానవి సోమవారం 6 జనవరి 2025
హైదరాబాద్ www.navatelangana.com



నవ మాసాలు మోసి.. ఎప్పుడెప్పుడు బిడ్డను చేతుల్లోకి తీసుకుంటానా అని ఎదురుచూసిన తల్లికి కాన్పు కన్నా మించిన సంబరం ఏముంటుంది? ఆమే కాదు.. ఇంటిల్లిపాదీ మనసు ఆనందంతో పరవశిస్తుంది. అదేంటోగానీ కొందరికి అదే కాన్పు గుబులు కూడా పుట్టిస్తుంది. దీని నుంచి తేరుకోకపోతే నిరాశా, నిస్పృహల్లోకి విసిరేస్తుంది. మనసులో తీవ్ర కల్లోలం రేపి ప్రసవానంతర కుంగుబాటుకూ దారితీస్తుంది. నిర్లక్ష్యం చేస్తే తల్లికి, బిడ్డకు.. ఇద్దరికీ చేటు చేస్తుంది. మరి అలాంటి పరిస్థితుల నుండి బయటపడేందుకు వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం...

అమ్మా.. ఆరోగ్యం జాగ్రత్తా..

కాన్పు అవుతున్న సమయంలో, ఆ తర్వాతా తల్లి శరీరం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటుంది. ఒకవైపు దీన్నుంచి కోలుకోవటానికి ప్రయత్నిస్తూనే.. మరోవైపు బిడ్డ ఆలనా పాలనా ఎలా అన్న ఆలోచనలతో మనసు ఉక్కిరిబిక్కిరి అవుతుంటుంది. అదే సమయంలో ఒంట్లో హార్మోన్ల మార్పులూ జరుగుతుంటాయి. గర్భధారణ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల మోతాదులు పదింతలు ఎక్కువవుతాయి. కాన్పు తర్వాత ఇవి చాలా వేగంగా పడిపోతూ వస్తాయి. మూడో రోజు నాటికే గర్భధారణ ముందు స్థితికి చేరుకుంటాయి. ఉత్సాహం తగ్గటం, అలసట, నిరాశ వంటి భావనలు కలుగుతాయి. ఇలా శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగా తలెత్తే మార్పులు ప్రసవానంతర జీవితం మీద బాగా ప్రభావం చూపుతాయి. ఇలాంటివన్నీ సహజంగానే ఒకరకమైన దిగులుకు దారితీస్తుంటాయి.



భరోసా ఇస్తే...

కాన్పు అనంతర దిగులు (పోస్ట్‌పార్టమ్/బేబీ బ్లూస్) అంటారు. దాదాపు 80-90% మంది బాలింతలు దీన్ని ఎదుర్కొనేవారు. ఇందులో ఒకరకమైన విచారం, దిగులు, భయం, బెంగ, నిద్ర పట్టకపోవటం, చిరాకు, అస్థిమితం వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. కొందరు అకారణంగా భయపడొచ్చు, ఏడవచ్చు. త్వరత్వరగా అలసిపోతుండొచ్చు. బిడ్డను తాను సరిగా చూసుకోలేమోననీ బాధపడొచ్చు. అయితే ఈ ప్రసవానంతర దిగులు ప్రమాదకరమైందేమీ కాదు. ఎక్కువకాలం ఉండేదీ కాదు. ఈ సమయంలో పెద్దవాళ్లు, కుటుంబసభ్యులు తోడుగా ఉండి భరోసా, ధైర్యం కల్పిస్తే నాలుగైదు రోజుల్లో వాటంతటవే తగ్గిపోతాయి. కొందరికి ఒకటీరెండు వారాల వరకూ ఉండొచ్చు. కొందరికి కాన్పుకు ముందే.. రెండో, మూడో త్రైమాసికంలోనే కుంగుబాటు మొదలవ్వచ్చు. బాధ, బెంగ, నిద్ర పట్టకపోవటం వంటి లక్షణాలు కనిపించొచ్చు. ఇవి నెమ్మదిగా పెరుగుతూ ప్రసవం తర్వాత మరింత ఎక్కువ కావొచ్చు. జాగ్రత్తగా గమనిస్తే కాన్పుకు ముందే దీన్ని పట్టుకోవచ్చు.

దిగులు తీవ్రమైతే కుంగుబాటు

కాన్పు తర్వాత దిగులు నుంచి చాలామంది కోలుకుంటారు గానీ కొందరికి విడవకుండా వేధిస్తూ వస్తుంది. కుంగుబాటుకు దారితీస్తుంది. దీన్నే పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ అంటారు. ఇది ప్రసవం తర్వాత 4-6 వారాల్లో మొదలవుతుంటుంది. ఇది మానసిక సమస్య. బాలింతల్లో సుమారు 10% మందిలో దీన్ని చూస్తుంటాం. ఇందులో బాధ, విచారం తీవ్రంగా ఉంటాయి. తమ మీద, బిడ్డ మీద శ్రద్ధ తగ్గుతుంది. ఎప్పుడూ ఏడవాలని అనిపిస్తుంటుంది. ఏ పని చేయటానికి ఓపిక లేకపోవటం, దేని మీదా ఆసక్తి లేకపోవటం, దేన్నీ ఆనందించలేకపోవటం, నిద్ర పట్టకపోవటం, ఆకలి వేయకపోవటం వంటివీ వేధిస్తుంటాయి. నిర్ణయాలు తీసుకోవటంలోనూ ఇబ్బంది పడుతుంటారు. సమస్య మరీ తీవ్రమైతే జీవితమే వ్యర్థమని అనిపించొచ్చు. 'నన్ను నేనే చూసుకోలేకపోతున్నాను. ఇక బిడ్డనేం చూసుకుంటాను' అనే నిరాశలో కూరుకుపోవచ్చు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలూ పుట్టుకురావొచ్చు. బిడ్డకూ హాని చేయాలని అనుకోవచ్చు.

ఎందుకొస్తుందంటే..?

ప్రసవానంతర కుంగుబాటు విషయంలో తమను తాము నిందించుకొని ప్రయోజనం లేదు. ఇదొక మానసిక సమస్యని తెలుసుకోవాలి. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు.

- కొందరిలో వంశపారంపర్యంగా రావొచ్చు. అమ్మ, అమ్మ తరఫు తోబుట్టువుల వంటివారు ఇంతకుముందు దీని బారినపడి ఉన్నట్టయితే వచ్చే అవకాశముంది.
- ఒకవేళ గర్భం ధరించటానికి ముందు నుంచే కుంగుబాటు ఉన్నట్టయితే కాన్పు తర్వాత మళ్లీ రావొచ్చు. గతంలో ప్రసవాంతర కుంగుబాటుకు లోనైనా ముందు కాన్పుల తర్వాతా తలెత్తొచ్చు.
- ఉద్యోగం కోల్పోవటం, ఏవైనా జబ్బులతో బాధపడటం వంటి తీవ్ర ఒత్తిడికి గురిచేసే పరిస్థితులూ కారణం కావచ్చు.
- కుటుంబ తోడ్పాటు లేకపోవటం, ఒంటరిగా జీవించటం, దాంపత్య జీవితంలో ఇబ్బందులూ కారణం కావొచ్చు.

కౌన్సెలింగ్ కూడా ముఖ్యమే

మందులతో పాటు కౌన్సెలింగ్ తీసుకోవటం ఎంతగానో మేలు చేస్తుంది. దీన్నే కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ అంటారు. ఇందులో ప్రతికూల ఆలోచనలను ఎలా నియంత్రించుకోవాలి, రోజువారీ పనులు ఎలా చేసుకోవాలి, బిడ్డను ఎలా చూసుకోవాలి అనేవి నేర్పిస్తారు. తల్లితో పాటు కుటుంబసభ్యులకూ కౌన్సెలింగ్ ఇస్తారు.

భయమొద్దు

ప్రసవా నంతర కుంగుబాటుకు మంచి చికిత్సలు, సురక్షితమైన మందులు అందుబాటులో ఉన్నాయి. లక్షణాల ఆధారంగా కుంగుబాటు తీవ్రతను అంచనా వేసి వీటిని సూచిస్తారు. బిడ్డకు ఏమైనా అవుతుందేమోనని కొందరు మందులు వేసుకోవటానికి భయపడు తుంటారు. అయితే తల్లి పాల నుంచి బిడ్డకు మందులు చేరుకోవటమనేది చాలా తక్కువ. మందులు వేసుకోకపోతేనే ఎక్కువ హాని జరుగుతుందని తెలుసుకోవాలి. తల్లిని, బిడ్డను గమనిస్తూ సరైన మోతాదులో మందులు వాడుకుంటే ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

తీవ్రమైతే భ్రాంతులు

ప్రసవానంతర కుంగుబాటుకు తగు చికిత్స తీసుకోకపోతే కొందరిలో సమస్య మరీ విషమించి భ్రాంతులకు లోనయ్యే స్థితికీ చేరుకుంటుంది. దీన్నే 'పోస్ట్‌పార్టమ్ సైకోసిస్' అంటారు. దీని బారినపడ్డవారికి భ్రాంతులు కలుగుతుంటాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోయినా చెవిలో ఏవేవో మాటలు వినిపిస్తున్నట్టు భ్రమిస్తుంటారు. అనవసరమైన అనుమానాలూ వస్తుంటాయి. తన గురించి చెడ్డగా మాట్లాడుకుంటున్నారనో, తన మీద ఎవరో కుట్ర చేస్తున్నారనో అని భావించొచ్చు. ఇవన్నీ అబద్ధమని, అలాంటివారెవరూ లేరని చెప్పినా నమ్మరు. తమకు నిజంగానే మాటలు వినిపిస్తున్నాయనీ వాదిస్తుండొచ్చు. ఇలాంటప్పుడు వెంటనే చికిత్స ఆరంభించాలి. లేనిపోని అనుమానాలు, భ్రాంతులు కలుగుతున్నాయని గుర్తించినా, ఏం చెప్పినా వినకపోతున్నా, తీవ్రంగా కోపగించుకుంటున్నా ఏమాత్రం తాత్సారం చేయరాదు. ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలి.

నిర్లక్ష్యం చేయొద్దు

ప్రసవానంతర కుంగుబాటును నిర్లక్ష్యం చేయొద్దు. సమస్య తీవ్రమైతే ప్రమాదకరంగా పరిణమించే అవకాశముంది. కాబట్టి దిగులు, విచారం, బాధ, నిరాశ, నిస్పృహల వంటివి రెండు వారాలు దాటినా తగ్గకపోతే వెంటనే అప్రమత్తం కావాలి. రోజువారీ పనులు చేసుకోవటానికి ఇబ్బంది పడుతున్నా, పరిస్థితులను తట్టుకోలేకపోతున్నా, ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నా, బిడ్డకూ హాని తలపెట్టే సూచనలు కనిపిస్తున్నా, రోజులో ఎక్కువసేపు తీవ్రమైన భయం, ఆందోళనలకు గురవుతున్నా తాత్సారం చేయరాదు. వెంటనే మానసిక నిపుణులను సంప్రదించాలి. నిర్లక్ష్యం చేస్తున్నకొద్దీ లక్షణాలు పెరుగుతూ వస్తాయే తప్ప తగ్గవు. ఇది తల్లికి, బిడ్డకు ఇద్దరికీ మంచిది కాదు.



కుటుంబం తోడ్పాటు అవసరం

మన కుటుంబాల్లో గర్భిణుల మీద చాలా శ్రద్ధ పెడతారు. కానీ కాన్పయ్యాక అదంతా బిడ్డ మీదికి మళ్లుతుంది. దీంతో తల్లి భావోద్వేగాలను పెద్దగా పట్టించుకోరు. ఈ క్రమంలో కుంగుబాటు లక్షణాలను విస్మరించే అవకాశముంది. కాబట్టి తల్లినీ ఓ కంట కనిపెట్టుకొని ఉండటం ఎంతైనా అవసరం. కుంగుబాటుతో సతమతమవుతున్నప్పుడు తల్లి బిడ్డ మధ్య అనుబంధం అంతగా ఏర్పడదు. బిడ్డను సరిగా చూసుకోక పోవచ్చు. సమయానికి పాలు పట్టకపోవచ్చు. దీంతో బిడ్డ ఆరోగ్యమూ క్షీణిస్తుంది. పెద్దవాళ్లు తోడుగా లేకపోతే ఇదింకాస్త ఎక్కువవుతుంది. ▪

నవోదయలో కీచకులు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఉన్నత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులను విడిచి.. విద్యాలయంలోని ఉపాధ్యాయులను తల్లిదండ్రులుగా భావించి విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థినిలపై కీచకరూపంలో ఉన్న పలువురు ఉపాధ్యాయులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన నవోదయ విద్యాలయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇంత జరుగుతున్నా.. సదరు విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ కేసులు కాకుండా ప్రయత్నించినట్టు సమాచారం. కాగా కేసు నమోదయినా పోలీస్ స్టేషన్ నుంచి వివరాలు అందకపోవడం గమనార్హం. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లోని నవోదయ విద్యాలయంలోని నలుగురు ఉపాధ్యాయులపై పోక్సో కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం ఆదివారం ఆలస్యంగా వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. నవోదయ విద్యాలయంలో పలువురు ఉపాధ్యాయులు కొద్ది రోజులుగా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు సమాచారం. గత డిసెంబర్ నెలలో పాఠశాలలో క్లాస్ అయిపోయాక లంచ్‌కు వెళ్లే క్రమంలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థినిని క్లాస్‌రూమ్‌లోనే ఉంచేవాడని, తోటి విద్యార్థులు ఆమెతో ఉండగా వారిని తిట్టి వెళ్లిపొమ్మని చెప్పి ఆ విద్యార్థినిని లైంగికంగా ఇబ్బంది పెట్టేవాడని సమాచారం. అంతేకాదు, ల్యాబ్ రూమ్‌లోనూ వేధింపులకు పాల్పడినట్టు తెలిసింది. అయితే గతేడాది డిసెంబర్ 22వ తేదీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగడంతో పూర్వ విద్యార్థులకు బాధిత విద్యార్థిని స్నేహితులు విషయాన్ని చెప్పడంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో లైంగిక దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడిని వేరే ప్రాంతానికి బదిలీ చేస్తూ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. ఇదిలా ఉంటే అతన్ని కాపాడటానికి వైస్ ప్రిన్సిపాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి ఆలస్యం చేశాడని ఆరోపణలు ఉన్నాయి. సెటిల్‌మెంట్ చేసే ప్రయత్నం చేసినట్టు వినికిడి. సదరు ఉపాధ్యాయుడిని అరెస్టు చేసిన నాలుగు రోజుల తర్వాత నవోదయ పాఠశాలకు చెందిన మరో ముగ్గురిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సైతం సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. విషయం బయటకు పొక్కనీయకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

వైస్‌ప్రిన్సిపల్‌పై అనేక ఆరోపణలు

కాగా వైస్ ప్రిన్సిపాల్‌పై అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా విద్యాలయం గెస్ట్ హౌజ్‌లో ఓ మహిళను మూడు రోజుల పాటు ఉంచినట్టు సమాచారం. మిగతా ఉపాధ్యాయులు ఎవరని అడగగా ఆమె తన ఫ్రెండ్ అని సమాధానం చెప్పినట్టు వినికిడి. నవోదయ విద్యాలయంలోనికి, గెస్ట్ హౌజ్‌కు బయటి వ్యక్తుల ప్రవేశం నిషిద్ధం. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం గమనార్హం. మహిళా సిబ్బందిపై, మహిళా ఉపాధ్యాయులను సైతం ఇబ్బంది పెట్టినట్టు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, కీచక ఉపాధ్యాయులను విద్యాలయం నుంచి తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమెరికాలో మంచు తుపాను

అప్రమత్తమైన రాష్ట్రాలు

ఈ దశాబ్దంలోనే అత్యంత తీవ్ర స్థాయిలో శీతల గాలులు, హిమపాతం

వాషింగ్టన్ :మంచు తుపాను ముప్పు ముంగిట అమెరికా వుంది. గత దశాబ్ద కాలంలోనే ఎన్నడూ లేని రీతిలో అత్యంత శీతల పవనాలతో, భారీగా హిమపాతం కురుస్తుందని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అంతటా అప్రమత్తమైంది. పోలార్ వెర్టెక్స్ (ఆర్కిటిక్ చుట్టూ అతి శీతల గాలులు చుట్టుముట్టడం) కారణంగానే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. కనాస్ నుండి మేరీల్యాండ్, డెల్వార్, వర్జీనియా, మిస్సోరి వరకు మొత్తంగా 10 రాష్ట్రాలు ఈ మంచు తుపాను బారిన పడనున్నాయి. గడ్డ కట్టించే ఉష్ణోగ్రతలు, భారీ హిమపాతం వంటి పరిస్థితులకు సన్నద్ధం కావాల్సిందిగా ప్రజలను హెచ్చరించారు. మధ్య అమెరికాలో ఇప్పటికే మంచు తుపాను ఆరంభమైంది.

ఆగని హైడ్రా కూల్చివేతలు

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. అక్రమంగా రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని ఆదివారం కూల్చివేసింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సర్వేనెంబర్ 11/15 అయ్యప్ప సొసైటీలో 684 గజాల్లో అక్రమంగా నిర్మించిన భవనానికి గతంలో జీహెచ్ఎంసీ నోటీసులు ఇచ్చింది. అలాగే నిర్మాణం ఆపాలని, భవనం కూల్చివేయాలని హైకోర్టు కూడా స్టే ఇచ్చింది. అయితే ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా.. సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మించారు. ఇది అక్రమ నిర్మాణం కావడం, దీనికి తోడు 100 ఫీట్ రోడ్డు ఒకవైపు అండర్ పాస్ బ్రిడ్జి సైతం బిల్డింగ్‌కి సమీపంలో ఉండటం, స్థలంపై అనేక కేసులు ఉండటం, ఎలాంటి నిబంధనలు పాటించపోవడంపై జీహెచ్ఎంసీ అధికారులు పలుమార్లు బిల్డర్లకు నోటీసులు జారీచేశారు. అయినా వారు వాటిని పట్టించుకోకుండా నిర్మాణాన్ని చేపట్టడంతో దీనిపై ఇటీవల స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు వచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం భవనాన్ని పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించాక కూడా కోర్టు ఉత్తర్వులు, జీహెచ్ఎంసీ నోటీసులు పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. శనివారమే సదరు భవనం కూల్చివేత పనులు చేపట్టాల్సి ఉన్నా ట్రాఫిక్ సమస్యల కారణంగా ఆదివారం ఉదయానికి వాయిదా వేశారు. ఆదివారం జేసీబీల సాయంతో భవనాన్ని పూర్తిగా కూల్చివేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదారికి ఆనుకొని ఐదంతస్తుల నిర్మాణం చేపడుతున్నప్పటికీ జీహెచ్ఎంసీ, ఇతర శాఖల ఉన్నత అధికారులు బిల్డింగ్‌ని చూసి చూడకుండా వదిలేయడం అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లనే భవన నిర్మాణం జరిగిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మోడీ కాళ్లు కడిగినా..వీడని కులవివక్ష

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్నారు. నరేష్ కూడా ఇంటి కోసం దరఖాస్తు చేశారు. కానీ ఆ కల నేటికీ నెరవేరలేదు. 2019లో ఆయనకు నెలకు ఎనిమిది వేల రూపాయల వేతనం లభించింది. ఇప్పుడు సుమారు పది వేల రూపాయలు వస్తున్నాయి. ఈ స్వల్ప మొత్తంతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలని ఆయన ప్రశ్నించారు.

మళ్లీ మోడీని కలిస్తే...

కార్మికులకు పీఎం ఆవాస్ యోజన కింద ఎందుకు ఇళ్ల మంజూరు చేయలేదని సంబంధిత అధికారిని ప్రశ్నించగా వారి వివరాలను ఉన్నతాధికారులకు పంపామని, సరైన పత్రాలతో దరఖాస్తు చేస్తే ఇళ్లు తప్పనిసరిగా వస్తాయని బదులిచ్చారు.

పారిశుధ్య కార్మికులకు ఏమీ చేయలేదని అనడం సరికాదని, వారి గౌరవ వేతనాన్ని పెంచామని, ఉచితంగా ఆహారాన్ని అందిస్తున్నామని, శీతాకాలంలో ఉన్ని దుస్తులు ఇస్తున్నామని, వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఉన్నతాధికారులు అంటున్నారు. ఏదేమైనా కుంభమేళాలో మరోసారి మోడీని కలిసే అవకాశం లభిస్తుందని ప్యారేలాల్, నరేష్ కుమార్, జ్యోతి మెహతార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ అవకాశం దక్కితే తమ సమస్యలు చెప్పుకుంటామని అన్నారు. 'గౌరవం మాత్రమే కడుపు నింపదు. సమాజం కూడా మమ్మల్ని గుర్తించాలి' అని జ్యోతి కోరారు.

ఎందుకీ గోప్యత..?

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ భారీగా పెరుగుతుందని అంచనా వేశామని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. రాష్ట్రంలో 2024-25లో 15,623 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఉండగా, 2034-35 నాటికి 31,809 మెగావాట్లకు పెరుగుతుందనే అంచనా ఉందన్నారు. అందువల్ల సౌర విద్యుత్‌తో పాటు ఫ్లోటింగ్ సోలార్, విండ్ పవర్, గ్రీన్ హైడ్రోజన్, హైబ్రిడ్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు ఈ విధానాన్ని రూపొందించామని పేర్కొన్నారు. అయితే దీనిపై పూర్తి వివరణ మాత్రం ఇవ్వలేదు.

ఇవీ మినహాయింపులు

మరోవైపు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు పెట్టుబడులతో వచ్చే పారిశ్రామిక వేత్తలకు పన్ను మినహాయింపులతో పాటు సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలను ఈ పాలసీలో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రంలోని వాతావరణం ఏడాదిలో 300 రోజులు సౌర విద్యుదుత్పత్తికి అనుకూలిస్తుందనీ, దేశంలోనే బలమైన గాలులు వీచే ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అనీ, అందువల్ల పవన విద్యుదుత్పత్తికి మెండుగా అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

సర్కారు భూములకు నామమాత్రపు అద్దెలు

కొత్త విధానం ప్రకారం సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్లు, పవన విద్యుత్ కేంద్రాలను స్థాపించేందుకు ముందుకు వచ్చే డెవలపర్లను ప్రోత్సహిస్తామనీ, దానికోసం ప్రయివేటు, ప్రభుత్వ స్థలాల్లో కొత్త ప్లాంట్లకు అనుమతులిస్తామని వివరించారు. వీటికి ప్రభుత్వ స్థలాలను నామమాత్రపు అద్దెతో ప్రభుత్వమే లీజుకు ఇస్తుందని తెలిపారు. అలాగే ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్నవారు డిస్కంలకు లేదా ప్రయివేటు సంస్థలకు ఓపెన్ యాక్సెస్ ద్వారా కరెంటును అమ్ముకునే అవకాశాన్ని కల్పించామని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటును సైతం ఈ పాలసీ ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు జలాశయాలను నామినేషన్ విధానంలో కేటాయిస్తామన్నారు. అలాగే రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు 500 కిలోవాట్ నుంచి 2 మెగావాట్ల వరకు సౌర విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పేందుకు ప్రోత్సహించేలా పాలసీలో ఉంటుందనీ, ఆ కరెంటును డిస్కంలే కొనుగోలు చేస్తాయని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇందిరమ్మ గృహాలు, ప్రభుత్వ భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలపై రూఫ్‌టాప్ సౌరవిద్యుత్ ప్లాంట్లను ప్రోత్సహిస్తామని తెలిపారు.

సీలింగ్ లేదు..

సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల స్థాపనకు వినియోగించే భూముల్లో ఎలాంటి సీలింగ్ పరిమితి లేకుండా వ్యవసాయేతర భూములుగా పరిగణిస్తామనీ, దీనికి భూ వినియోగ మార్పిడి అనుమతులు అవసరం ఉండవని స్పష్టం చేశారు. టీజీ-ఐపాస్ ద్వారా అన్ని రకాల అనుమతులను వేగంగా జారీ చేస్తారనీ, ప్లాంట్ల స్థాపనకు కొనుగోలు చేసిన భూములకు వంద శాతం స్టాంప్ డ్యూటీని రీయింబర్స్ చేస్తామనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి అనుమతులు, ఎన్‌ఓసీలను మినహాయించామనీ, సోలార్ ప్లాంట్లకు నీటి ఛార్జీలను రీయింబర్స్ చేస్తామని ఈ పాలసీలో పేర్కొన్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. సోలార్, పవన విద్యుత్‌ను వినియోగించే సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎమ్ఎస్ఎమ్ఈ) 8 ఏండ్ల పాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ మాఫీ వర్తిస్తుందనీ, మూలధన పెట్టుబడిలోనూ రాష్ట్ర జీఎస్టీ వాటాను తిరిగి చెల్లిస్తామని తెలిపారు. దీనికోసం ట్రాన్స్‌కో, డిస్కంల ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. అయితే ఈ పాలసీలో పునరుత్పాదక ఇంధనోత్పత్తిలో ఎక్కడా జెన్‌కో ప్రస్తావన లేకపోవడం గమనార్హం. ఈ రాయితీలన్నీ జెన్‌కు కూడా వర్తిస్తాయా లేదా అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

ఛత్తీస్‌గఢ్‌లో పేలిన 'తూటా'

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. అబూజ్‌మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి చెందారు. చనిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి పోలీసులు ఏకే-47 వంటి ఆటోమెటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అబూజ్‌మడ్ ప్రాంతం మావోయిస్టులకు ఒక కంచుకోట. బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్‌లో ఈ ప్రాంతమున్నది. గతేడాది కూడా ఇక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. మావోయిస్టులున్నారన్న సమాచారం అందటంతో నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ నుంచి డీఆర్‌జీ బృందాలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జాయింట్ ఆపరేషన్‌ను జరిపాయని బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్‌రాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఇది కొన్ని గంటల పాటు సాగింది. కాల్పులు ఆగిన వెంటనే సెర్చ్ ఆపరేషన్‌ను భద్రతా బలగాలు జరిపాయి. చనిపోయిన నలుగురు మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ (పీజీఎల్‌ఏ) యూనిఫాం ధరించి ఉన్నారు. మృతదేహాల, అక్కడున్న ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ కానిస్టేబుల్ సన్ను కరం ప్రాణాలు వదిలారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదటిది కావటం గమనార్హం.

రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే..

(మొదటిపేజీ తరువాయి)

కించపరిచారని ఆక్షేపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాదులో హైడ్రా, మూసీ పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ. 1.38 లక్షల కోట్ల అప్పు చేశారనీ. తాము రూ.5,943 కోట్ల రెవిన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసాపై స్పష్టత ఇవ్వలేదనీ, ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

నేడు కేటీఆర్ విచారణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో చోటు చేసుకున్న అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ తమ అస్త్రాలు సిద్ధం చేసుకున్నది. ఈ కేసుకు సంబంధించి సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ మొదటి ప్రధాన నిందితుడిగా, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ రెండో నిందితుడిగా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి మూడో ముద్దాయిగా ఉన్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి ఫిర్యాదు చేసిన హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆయనను ఏడు గంటల పాటు ఏసీబీ అధికారులు విచారించి, వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈయనిచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి లండన్‌కు చెందిన ఎఫ్ఈఓ కంపెనీకి రూ.54.88 కోట్లను ఎవరి అనుమతితో బదిలీ చేశారు? అనే ప్రధాన ప్రశ్న మొదలుకొని ఫిర్యాదులో పేర్కొన్న పలు అంశాలకు సంబంధించి కేటీఆర్‌ను విచారించనున్నారని సమాచారం. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును రిజర్వ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఏసీబీ విచారించే కోణాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. మరోవైపు, ఏసీబీ విచారణకు అసలు కేటీఆర్ వస్తారా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు, 7న ఇదే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల ఎదుట కేటీఆర్ హాజరు కావాల్సి ఉన్నది.

భారతీయ రైల్వేల అభివృద్ధితో నూతన ప్రాంతీయ హబ్‌ల పెంపుదల వికసిత్ భారత్ కొరకు







ప్రారంభోత్సవం

ఉత్తర రైల్వేలోని నూతన జమ్మూ రైల్వే డివిజన్

&

సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ జంట నగరాలలోని చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్

మరియు

శంఖుస్థాపన మహోత్సవం

ఒడిశాలోని రాయగడ రైల్వే డివిజన్ భవనం

ప్రధాన మంత్రి

నరేంద్ర మోదీ ద్వారా

(వీడియో కాన్ఫరెన్స్ ద్వారా)

జనవరి 6, 2025న | సమయం ఉ॥ 11:00 గం॥లు

ముఖ్యాంశాలు

జమ్మూ రైల్వే డివిజన్

- భారతదేశం అంతటా ఉన్న ప్రధాన నగరాలు మరియు పట్టణాలను జమ్మూ & కాశ్మీర్ ప్రాంతానికి లింక్ చేస్తుంది. దాని ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేరుస్తుంది
- ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం మరియు ఆర్థిక అవకాశాలను ప్రోత్సహించడం ద్వారా గేమ్ ఛేంజర్‌గా పనిచేస్తుంది
- జమ్మూ & కాశ్మీర్ ప్రాంతాలను సజావుగా కలుపుతుంది. ఉధంపూర్-శ్రీనగర్ భారాముల్లా మరియు లేహ్ & లడఖ్ భారతదేశం అంతటా ప్రధాన గమ్యస్థానాలకు ఐక్యత మరియు అభివృద్ధిని బలోపేతం చేస్తాయి.

రాయగడ డివిజనల్ కార్యాలయ భవనం

- డివిజనల్ కంట్రోల్ ఆఫీస్, పర్యావరణ అనుకూలమైన సిబ్బంది నివాసాలు మరియు ఆధునిక సౌకర్యాలు, కోరాపుట్, రాయగడ మరియు కలహండ్‌లలో రైల్వే కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.
- రైల్వే నిర్వహణను క్రమబద్ధీకరిస్తుంది మరియు ఒడిశా అంతటా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుతుంది
- వికసిత్ భారత్ కోసం దక్షిణ ఒడిశాలోని గిరిజన బెల్ట్‌లో కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది, అభివృద్ధిని వేగవంతం చేస్తుంది మరియు ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తుంది.

తెలంగాణలో చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్

- జంట నగరాల్లోని చర్లపల్లిలో అగ్రశేణి సౌకర్యాలను అందించే ప్రపంచస్థాయి, పర్యావరణ అనుకూల టెర్మినల్
- సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడలో ఉన్న టెర్మినల్స్‌పై ఒత్తిడిని తగ్గిస్తుంది.
- కొత్త రైల్వే నిర్వహణను సులభతరం చేస్తుంది మరియు తెలంగాణ మరియు సమీప ప్రాంతాల ప్రజలకు కనెక్టివిటీని పెంచుతుంది.

ఈ క్రింది ముఖ్య అతిథుల సమక్షంలో

జిష్ణు దేవ్ వర్మ
గవర్నర్, తెలంగాణ

ఎ. రేవంత్ రెడ్డి
ముఖ్యమంత్రి, తెలంగాణ

అశ్విని వైష్ణవ్
కేంద్ర రైల్వేలు, సమాచార & ప్రసారాలు మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రివర్యులు

జి. కిషన్ రెడ్డి
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రివర్యులు

వి. సోమన్న
కేంద్ర రైల్వేలు మరియు జలశక్తి శాఖ సహాయమంత్రివర్యులు

బండి సంజయ్ కుమార్
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు

రవనీత్ సింగ్
కేంద్ర రైల్వేలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు

దుద్దిళ్ల శ్రీధర్ బాబు
సమాచార సాంకేతిక శాఖ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాలు మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, తెలంగాణ ప్రభుత్వం

విజయలక్ష్మి ఆర్. గద్వాల్
మేయర్ - గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్

ఈటల రాజేందర్
పార్లమెంట్ సభ్యులు

ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించండి DD NEWS

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పీఆర్టీయూటీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి

- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూటీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మద్దతు తెలిపింది. ఆదివారం కరీంనగర్ నియోజకవర్గంలోని 13 జిల్లాల జీహెచ్ఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ పీఆర్టీయూటీఎస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ సమావేశం రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి పి.దామోదర్ రెడ్డికి లేఖ రాసింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ గంగారెడ్డి, గిరిధర్ మాట్లాడుతూ మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డితో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ

- కిమ్స్‌కు రావొద్దన్న పోలీసులు



నవతెలంగాణ-బేగంపేట్

అల్లు అర్జున్ నివాసానికి ఆదివారం హైదరాబాద్ రాంగోపాల్‌పేట్ పోలీసులు వెళ్లి ఆయనకు నోటీసులు జారీ చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి రావొద్దని నోటీసుల్లో కోరారు. శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అనుమతి కావాలని అల్లు అర్జున్ దరఖాస్తు చేసుకోగా.. పోలీసులు నిరాకరించారు. ఒకవేళ పరామర్శించాల్సి వస్తే తమ సూచనలు పాటించాలని, అక్కడ ఏదైనా జరగరానిది జరిగితే మీదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బన్నీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హౌస్ అరెస్ట్

- హామీల అమలులో కాంగ్రెస్ మోసం చేస్తోందని ఆగ్రహం



ంనవతెలంగాణ - గంగాధర

రైతు భరోసా తగ్గింపుపై నిరసన, నారాయణపూర్ రిజర్వాయర్‌ను ఎల్లంపల్లి నీటితో నింపాలన్న డిమాండ్‌తో ఆందోళనకు పిలుపునిచ్చిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను ఆదివారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రైతులను దగా చేస్తోందని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలు, రైతులను మోసం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏం చేసిందని సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి రైతుకూ రైతుబంధు కింద రూ.15వేలు ఇవ్వకుండా రూ.12వేలు ఇస్తామనడం మోసం చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు గుప్పించారని, ఇప్పుడు అమలు చేయక మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులు, ప్రజలు తిరగబడి తరిమికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిస్తూ అరెస్టు చేస్తున్నారని, ప్రజలు చూస్తూ ఉపేక్షించారనే విషయం గ్రహించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సుంకెను బూరుగుపల్లిలో హౌస్ అరెస్ట్ చేయగా, గంగాధర మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులను అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

సాగు భూముల పైలట్ సర్వే

- 20కి పైగా జిల్లాల్లో మండలానికి ఓ గ్రామంలో సర్వే
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 44 గ్రామాల్లో 42వేల ఎకరాల్లో..

రైతు భరోసా పథకం కోసం ప్రభుత్వం కసరత్తు



నేటి నుంచి మూడు రోజులు కొనసాగనున్న సర్వే

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. శనివారం నిర్వహించిన మంత్రిమండలి సమావేశంలో జనవరి 26వ తేదీ నుంచి సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా అర్హుల నిర్ధారణకు శాటిలైట్ సర్వేను ప్రామాణికంగా తీసుకోవాలని తొలుత భావించింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో మండలానికో గ్రామం చొప్పున పంటల నమోదు ప్రక్రియ చేపట్టనుంది. ఆ వివరాలను యాప్‌లో నమోదు చేసి శాటిలైట్ సర్వేతో సరిపోల్చాలని భావిస్తోంది. దీని ప్రకారం ఈ నెల 8వ తేదీలోగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో మొత్తం 44 గ్రామాల్లోని 42,000 ఎకరాల్లో సర్వే చేస్తారు. సోమవారం నుంచి ఈ సర్వే ప్రారంభమవుతుంది. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో విస్తరణ అధికారులు పంటల నమోదు చేపడతారు. ఖమ్మం జిల్లాలో 41 గ్రామాల్లో 20,500 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 43 గ్రామాల్లో 21,500 ఎకరాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే నిర్వహిస్తారు.

పైలట్ ప్రాజెక్టుగా సర్వే

గతంలో పంటల నమోదు కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం.. 20 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద శాటిలైట్ సర్వే నిర్వహించింది. గతేడాది డిసెంబర్ 20 నుంచి 23 వరకు.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. మొత్తం 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో ఈ ప్రక్రియ పూర్తిచేసి, సాగు భూములను పక్కాగా లెక్కించారు.

శాస్త్రీయంగా పంటల నమోదు

రాష్ట్రంలో ఇప్పటివరకు పంటల నమోదు ప్రక్రియ పూర్తి అశాస్త్రీయంగా జరుగుతున్నది. వ్యవసాయాధికారులు మాన్యువల్‌గా ఏయే పంటలు ఎన్ని ఎకరాల్లో సాగయ్యాయో లెక్కిస్తున్నారు. రైతులు చెప్పిన వివరాలపైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల వివిధ రకాల పథకాల అమలు, పంట నష్ట పరిహారం అంచనాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా శాటిలైట్ సర్వేకు సర్కారు మొగ్గు చూపింది. ఈ శాటిలైట్ సర్వే ద్వారా క్లస్టర్ల వారీగా ప్రతి 300 మీటర్ల రేడియస్‌లో ఏయే పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగయ్యాయో కచ్చితంగా లెక్కించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో సర్వే నిర్వహించి ఈ శాటిలైట్ సర్వేతో సరిపోల్చుతారు.

సర్వే ఎలా..!

పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో సర్వే ఎలా ఉంటుందనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే నెంబరు, దాని పరిధిలోని మొత్తం విస్తీర్ణం, ప్రస్తుత రబీ సీజన్‌లో ఏయే పంటలు సాగు చేస్తున్నారు? అనే వివరాలను నమోదు చేస్తారు. సర్వేకి సంబంధించిన యాప్ అందుబాటులోకి వచ్చాక క్షేత్రస్థాయిలో పంటల వివరాలు, మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయనున్నట్టు ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు ప్రకటించారు. ఈ మూడు రోజులపాటు సర్వే జరిగే అవకాశం ఉంది.

రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా అంచనా..

సాగుభూముల గుర్తింపు కోసం శాటిలైట్ సర్వే దృష్ట్యా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని ఈ కంపెనీలు అంచనా వేశాయి. ఏఈవోల ద్వారా ఎప్పటికప్పుడూ రైతు వారీగా సాగు వివరాలను నమోదు చేసి, కచ్చితత్వం కోసం గ్రామాల్లో సర్వే నంబర్లవారీగా సాగు భూముల విస్తీర్ణం, అందులో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందన్న వివరాలను సేకరించాయి. రైతు భరోసాతో పాటు పంటల బీమా అమలు, పంటల స్థితి, ఎదుగుదల, చీడపీడలను గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడానికి కూడా ఇదే టెక్నాలజీ వినియోగిస్తారు. కాగా.. ఇప్పటికే తాము రూపొందించిన పంటల వివరాలను వివిధ కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగుకు అనువు గానీ ప్రాంతాలను గుర్తించాయి. పంటలకు వచ్చే చీడ పీడలను గుర్తించేందుకు ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.

ప్రియాంక గాంధీపై నోరు పారేసుకున్న బీజేపీ నేత

- ఇలాంటి నేతల పాలనలో మహిళలకు రక్షణేది అంటూ కాంగ్రెస్ నేతల ఖండన
- తన నోటి దూలను సమర్థించుకున్న రమేష్ బిధూరి



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై అనుచితమైన, అసభ్య వ్యాఖ్యలు చేసి సీనియర్ బీజేపీ నేత, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి రమేష్ బిధూరి మరో వివాదానికి తెర తీశారు. వచ్చే నెల్లో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కల్కాజి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ తాను గెలుపొందితే ప్రియాంక గాంధీ బుగ్గల్లా కల్కాజీ నియోజకవర్గంలోని రహదారులను సాఫీగా వుండేలా అభివృద్ధిపరుస్తానంటూ నోరు పారేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కాగా దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. రమేష్ బిధూరిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కల్కాజీ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లాంబా తీవ్రంగా ధ్వజమెత్తారు. తనకెప్పుడూ అలవాటైన అసభ్యకరమైన భాషలో మరోసారి మహిళలను అవమానించారంటూ బిధూరిని తీవ్రంగా విమర్శించారు.మహిళలను గౌరవించని, సభా మర్యాద పాటించని అటువంటి వ్యక్తిని కల్కాజీ ప్రజలు ఎన్నుకుంటారా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రమేష్ బిధూరి తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తమ వైఖరి ఏమిటో సీనియర్ బీజేపీ నేతలు చెప్పాలన్నారు. లాంబా నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బిధూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. శనివారం కల్కాజి నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిధూరి ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ ఢిల్లీ నుంచి రెండుసార్లు లోక్‌సభ ఎంపీగా, తుగ్లక్‌బాద్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎంఎల్‌గా గెలిచిన బిధూరి ఇటువంటి వ్యాఖ్యలతో వివాదాలు సృష్టించడం కొత్తేమీ కాదు. గతేడాది ప్రారంభంలో లోక్‌సభలో మాట్లాడుతూ బీఎస్‌పీ ఎంపీ దానిష్ అలీని లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకరమైన రీతిలో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలకు సర్వత్రా ఖండనలు వెల్లువెత్తాయి. ఆయన ప్రవర్తనపై లోక్‌సభా హక్కుల కమిటీకి కూడా నివేదించారు. కాంగ్రెస్ నేత సుప్రియా శ్రినెట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని, ఆలోచనా ధోరణిని బిజెపి కలిగి వుందన్నారు. మహిళల పట్ల ఆయన ధోరణి ఎలా వుంటుందో ఈ మాటలతో తెలుస్తోందన్నారు. సభలో తన సహచర ఎంపీ పట్లనే ఇంత అసభ్యకరమైన భాష ఉపయోగించే వ్యక్తి నుంచి ఇంకా ఏం ఆశించగలమని ప్రశ్నించారు. బీజేపీ నిజమైన వైఖరి ఇదేనని ఆమె విమర్శించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. ఆప్ ఎంపీ సంజయ్ సింంగ్ కూడా బిధూరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి బీజేపీ నాయకత్వంలో ఢిల్లీ మహిళలు సురక్షితంగా వుండగలరా అని ప్రశ్నించారు. 'ఆయన బీజేపీ అభ్యర్థి, ఆయన భాష ఎలా వుందో వినండి,, మహిళలకు ఆ పార్టీ ఇచ్చే గౌరవం ఇలానే వుంటుంది. ఇటువంటి నేతల చేతుల్లో ఢిల్లీ మహిళల గౌరవం భద్రంగా వుంటుందని విశ్వసించగలమా? అని సింగ్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

నిస్సిగ్గుగా సమర్థన

ఇంతలా విమర్శలు, ఖండనలు వెల్లువెత్తుతున్నా బిధూరి తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. హిపోక్రసీతో వ్యవహరిస్తున్నారంటూ ప్రతిపక్షంపై దాడి చేశారు. గతంలో నటి, రాజకీయవేత్త హేమమాలినిపై బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేస్తూ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'గతంలో జరిగిందే ఇప్పుడూ జరిగింది. హేమమాలిని మహిళ కాదా? ఇద్దరు వ్యక్తులు తప్పు చేస్తే ఇద్దరూ సరిదిద్దుకోవాల్సి వుంటుంది. కాంగ్రెస్ తన తప్పు సరిదిద్దుకుంటే, అదే మేం కూడా చేస్తాం.' అని బిధూరి చెప్పారు. ఆ తర్వాత ఈ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తన వ్యాఖ్యలను తప్పుడు భావనతో చూస్తూ రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి కొంతమంది చూస్తున్నారు. ఎవరినీ అవమానించాలన్నది తన వైఖరి కాదని, ఒకవేళ ఎవరైనా బాధపడితే అందుకు విచారిస్తున్నానని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- విధుల విషయంలో కఠినంగా ఉంటా : డీపీఓలకు మంత్రి సీతక్క దిశానిర్దేశం
- మంత్రిని సన్మానించిన డీపీఓలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్‌శాఖకు వన్నె తీసుకొచ్చేలా పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. వ్యక్తిగా తాను ఎంత సున్నితమో.. విధుల పట్ల అంతే కఠినంగా ఉంటానని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పట్ల సున్నితంగా వ్యవహరించినా.. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో గల గ్రామీణ తాగునీటి సరఫరా కేంద్ర కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారుల (డీపీఓ)తో ఆమె సమీక్ష నిర్వహించారు. మూడున్నర గంటల పాటు సాగిన సమావేశంలో అన్ని జిల్లాల డీపీఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో నిధుల వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగు నీటి సరఫరా, పనుల పురోగతి, పచ్చదనం, ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా దిశా నిర్దేశం చేశారు. పల్లెలను ప్రగతి పథంలో నిలిపేలా డీపీఓలు పనిచేయాలని కోరారు. గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన జీవనం, గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సురక్షిత తాగు నీరు సరఫరా అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా అవుతున్న తాగు నీటి విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు తెరిచేలోపు తాగు నీటి సరఫరా పూర్తవుతున్నందున.. తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు హెడ్ మాస్టర్, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి ఉదయమే ట్యాంకులు నింపుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మానవత్వాన్ని జోడించి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ఫైల్‌ను క్లియర్ చేయించిన విధంగానే డీపీఓల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా డీపీఓలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. తమ కింది స్థాయి ఉద్యోగులతో 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖను సొంత కుటుంబంగా భావించి అధికారులు పనిచేయాలని సూచించారు. ఫీల్డ్ విజిట్స్ పెంచాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం, పనుల జాతరను విజయవంతం చేసినందుకు.. సీఎం రేవంత రెడ్డి అభినందించిన విషయాన్ని గుర్తుచేశారు. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు లేకుండా యాక్షన్ ప్లాన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో సఫాయి కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లదే కీలక పాత్ర అనీ, వారికి ప్రతి నెల ఐదో తారీఖు లోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో మాదిరిగా గ్రామ పంచాయతీల ద్వారా కాకుండా నేరుగా పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచే ఏకకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని అవలంభిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం పెంపొందించాలనీ, గ్రామాల్లో రోడ్ల వెంట మురుగు నీరు పారితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా చేస్తామని అన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ పక్కాగా జరగాలనీ, తడిచెత్త పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని అవలంభించాలని కోరారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో వచ్చే అవకాశమున్నందున.. అధికారులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని డీపీఓల వరకు అంతా సమయ పాలన పాటించి.. పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు.

కుల, మతాలకతీతమైన సమాజం కోసం కృషి చేశారు

- సావిత్రిబాయి పూలే జయంతిలో వక్తలు
- వీరనారి ఐలమ్మ ట్రస్టు అధ్వర్యంలో వ్యాసరచన పోటీలు


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల, మతాలకతీతమైన సమాజం కోసం సావిత్రి భాయి పూలే కలగన్నారని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు టి జ్యోతి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో వీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'బాలికల విద్యా -సావిత్రిభాయి పూలే కృషి' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతి మాట్లాడుతూ దేశంలో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన మహిళ పూలేనని చెప్పారు. కుల మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిభాయి అని తెలిపారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని ఆమె నమ్మారన్నారు. పూణెలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు వతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక భాధ్యతగా విశ్వసించారన్నారు. ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలే అన్నారు. ట్రస్టు చైర్మన్ బుగ్గవీటి సరళ మాట్లాడుతూ పాచిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించారని తెలిపారు. సమాజంలోని బహిష్కరణకు గురైన వారికి అండగా ఉన్నారన్నారు. ఆమె దేశంలోనే మొదటి మహిళా టీచర్ అని చెప్పారు. ట్రస్టు కార్యదర్శి బి. హైమావతి మాట్లాడుతూ 200 ఏండ్ల క్రితం ఆడపిల్లలకు చదువు అవసరమని భావించి వారికి చదువు నేర్పిన గొప్ప సంస్కర్తని చెప్పారు. నిమ్నవర్గాల స్త్రీలకు విద్య అవసరం లేదనే సమాజంతోనే ఆమె పోరాడిందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి కె.ఎన్. ఆశాలత పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. . పోటీలో పాల్గొన్న వారందరికి ప్రచార బహుమతులు అందించారు.

ఈ-బస్సులతో ఆర్టీసీకి ముప్పు

- డ్రైవర్లు, మెకానిక్‌ల పరిస్థితి అగమ్యగోచరం..
- కొనసాగుతున్న సిబ్బంది సర్దుబాటు ప్రక్రియ
- ఆర్టీసీలో 2030 నాటికి పూర్తిగా- బస్సులు

కేంద్ర ప్రభుత్వ భారీ సబ్సిడీ ప్రయివేటు సంస్థలకు మాత్రమే..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యుత్ బస్సులను (ఈ-బస్సులు) ఆర్టీసీలో ప్రవేశపెట్టడం వల్ల ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారే ప్రమాదముందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే కాలుష్య నివారణ పేరుతో ఈ-డ్రైవ్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఈ-బస్సులను రంగంలోకి దింపింది. డీజిల్ బస్సుల వల్ల శబ్దకాలుష్యంతోపాటు వాయుకాలుష్యం అధికమవుతుందని, దీన్ని నివారించడంలో భాగంగానే ఈ-బస్సులను ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధాన పత్రంలో పేర్కొన్నాయి. ఇది చదవడానికి, చూడడానికి బాగానే ఉన్నా, ఈ-బస్సుల తయారీ, ఆపరేటింగ్ చేయడం వంటి వాటిని ప్రయివేటు కంపెనీలకు కేంద్రం అప్పగించడంతో పాటు వాటికే భారీ సబ్సిడీలను ఇస్తోంది.ఇది ప్రభుత్వ రంగంలోని ఆర్టీసీ వంటి సంస్థలకు కాకుండా, ప్రయివేటు సంస్థలకు ఇవ్వడమంటే ప్రయివేటీకరణను ప్రోత్సహించడమేనన్నది అర్థమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆర్టీసీ వంటి సంస్థలను ప్రయివేటుపరం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.

ఆర్టీసీలో ఒక్క బస్సుకు ఆరుగురు సిబ్బంది అవసరం. 1:6 నిష్పత్తిలో నియామకాలను చేపట్టేవారు. విద్యుత్ బస్సులు రంగ ప్రవేశం చేస్తే ఈ నియామకాలు పూర్తిగా నిలిపివేసే అవకాశముంది. విద్యుత్ బస్సుల రంగ ప్రవేశంతో 1:1 సిబ్బంది మాత్రమే ఉండే అవకాశముంది. ఈ-బస్సులకు 1 కిలోవాట్‌కు రూ.10 వేల సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. ఇదే సబ్సిడీని ప్రభుత్వరంగంలోని ఆర్టీసీ కార్పొరేషన్‌లకు ఇస్తే ఎంతో లాభదాయకంగా ఉండేదని కార్మికులు అంటున్నారు. 2030 నాటికి రాష్ట్రంలో 9,300 డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను నడపడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 190 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. హైదరాబాద్‌లోనే 115 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ ఏడాది హైదరాబాద్‌లో 1000 విద్యుత్ బస్సులు, 2026 నాటికి మొత్తం 2,800 విద్యుత్ బస్సులు తీసుకురావడానికి రంగం సిద్ధమైంది.


ఉద్యోగ భద్రతకు తిలోదకాలు

ఈ-బస్సుల తయారీ, ఆపరేటింగ్ విధానాన్ని కేంద్రం, ప్రయివేటు కంపెనీలకు అప్పగించడం వల్ల ఆర్టీసీలో కార్మికులకు ఉద్యోగభద్రత కరువు కానుంది. ఈ-బస్సులను సంబంధిత ప్రయివేటు కంపెనీకి చెందిన డ్రైవర్లు మాత్రమే నడుపుతారు. ఆ వాహనాలకు సంబంధించిన మెయింటెనెన్స్ మొత్తం ఆ కంపెనీ మెకానిక్‌లు, సిబ్బంది మాత్రమే పర్యవేక్షించనున్నారు. దాంతో ఆర్టీసీలో ఉన్న డ్రైవర్లు, మెకానిక్‌లను మిగులు సిబ్బందిగా చూపనున్నారు. ఇదే జరిగితే వారు ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదముంది.

వరంగల్‌లో నేడు విద్యుత్ బస్సుల ప్రారంభం

వరంగల్‌లో సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యుత్ బస్సులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే వరంగల్ రీజియన్‌కు 82 జేబీఎం కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి. ఈ కార్యక్రమం ఆదివారమే జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో సోమవారానికి వాయిదా పడింది. వరంగల్ 2 డిపోలో ఇప్పటికే 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తోపాటు 21 ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఈ-బస్సుల్లో సూపర్ లగ్జరీ 18, డీలక్స్ 14, సెమీ డీలక్స్ 21, ఎక్స్‌ప్రెస్‌లు 29 ఉన్నాయి. ఆర్టీసీ బస్సు 9-11 మీటర్ల పొడవుంటే, విద్యుత్ బస్సు పొడవు 12 మీటర్లుంటుంది. వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఈ-బస్సులను నడపడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. వరంగల్‌లో ఈ-బస్సులను జేబీఎం అనే ప్రయివేటు కంపెనీ పంపిణీ చేసింది. ఈ కంపెనీకి చెందిన 8 మంది టెక్నీషియన్ల బృందమే వరంగల్ రీజియన్‌లో ఈ-బస్సులకు ఎలాంటి మరమ్మతులైనా చేస్తారు. ఆర్టీసీ మెకానిక్‌లకు ఈ బస్సులతో సంబంధం లేదు. జేబీఎం కంపెనీ వరంగల్ రీజియన్‌ను శ్రీ బాలాజీ ప్రయివేటు కంపెనీకి సబ్‌లీజ్‌కు ఇచ్చింది. ఈ కంపెనీ ఈ-బస్సులను నడపడానికి నోటిఫికేషన్ ఇచ్చి మరీ డ్రైవర్లను నియమించింది.

విద్యుత్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లే ఆపరేట్ చేయాలి..



విద్యుత్ బస్సులను ప్రయివేటు కంపెనీ డ్రైవర్లు కాకుండా ఆర్టీసీ డ్రైవర్లే ఆపరేట్ చేయాలి. ప్రయివేటు కంపెనీలే ఈ విద్యుత్ బస్సులను నడపడం వల్ల డ్రైవర్లు, మెకానిక్‌ల ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడుతుంది. విద్యుత్ బస్సులను నడపడం వల్ల ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారే ప్రమాదముంది. అదే జరిగితే ఇటు కార్మికులు, అటు ప్రజలు తీవ్ర భారం భరించాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు ఆర్టీసీకి ఇస్తే కార్మికులకు, సంస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేది. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణను వేగవంతం చేయడంలో భాగంగానే ఆర్టీసీని నిర్వీర్యం చేయాలని చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో పెట్టుబడులను పెట్టకుండా తప్పుకోవడంలో భాగంగానే కేంద్రం ఇచ్చే సబ్సిడీలకు ఆశపడి ప్రయివేటు కంపెనీలకు చెందిన విద్యుత్ బస్సులను రాష్ట్రంలో నడుపుతుంది. దాంతో డ్రైవర్లు, మెకానిక్‌ల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లనుంది. ఇప్పటికే ఆర్టీసీలో సిబ్బంది సర్దుబాటు ప్రక్రియనూ ప్రారంభించారు.

- రాంచందర్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, అధ్యక్షులు, వరంగల్ రీజియన్

నమో భారత్ ఢిల్లీ సెక్షన్‌ను ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ : నమో భారత్ రైళ్లుగా పేర్కొనే రాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్)లో ఢిల్లీ సెక్షన్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. 13 కిలోమీటర్లు పొడవైన ఈ సెక్షన్ న్యూఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ వరకూ నిర్మించారు.నమో భారత్‌ను ప్రారంభించిన తరువాత సాహిబాబాద్‌లోని ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ నుంచి న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ వరకూ రైళ్లలో ప్రయాణీకులు, విద్యార్థులతో కలిసి మోడీ ప్రయాణించారు. కాగా, ఇప్పటికే సాహిబాబాద్ నుంచి మీరట్ వరకూ ఆర్ఆర్‌టీఎస్ రైళ్లు నడుస్తున్నాయి. తాజా సెక్షన్‌తో మీరట్ నుంచి న్యూఢిల్లీ వరకూ ఆర్ఆర్‌టిఎస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లుయింది. ఈ రైళ్లతో మీరట్ నుంచి న్యూఢిల్లీకి కేవలం 40 నిమిషాల్లోనే చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఆదివారం ఢిల్లీలో న్యూ అశోక్ నగర్‌తో పాటు, ఆనంద్ విహారీలోకి ఈ ఆర్ఆర్‌టిఎస్ స్టేషను ప్రారంభించారుఆదివారం కొత్తగా ప్రారంభించిన 13 కి.మీ మార్గంలో 6కి.మీ మేర భూగర్భంలో ఉందని అధికారులు పేర్కొన్నారు. నమో భారత్ రైళ్ల భూగర్భ విభాగంలో నడపడం ఇదే తొలిసారని తెలిపారు. కాగా, రూ. 30 వేల కోట్ల ఢిల్లీ-మీరట్ ఆర్ఆర్‌టిఎస్ కారిడార్ ప్రాజెక్టును 2019 మార్చిలో ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.